ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

బుధవారం | 29-01- 2025 సంపుటి: 15 , సంచిక: 300 నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/-
◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada



# రాష్ట్రాన్ని ప్రకృతివనంగా మారుస్తాం

- ప్రతి విద్యార్థి తల్లి పేరిట మొక్కలు నాటాలి
- వికారాబాద్ కేంద్రంగా ఎకో టూరిజం అభివృద్ధి
-'ఎక్స్ పీరియం' పార్క్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,
జనవరి 27 (ప్రజాకలం ప్రతినిధి):
తెలంగాణను ప్రకృతి వనంలా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని.. ప్రతి విద్యార్థి తమ తల్లిపేరు మీద ఒక మొక్కను నాటి దాని సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. అలాగే రాష్ట్రంలో ఎకో, హెల్త్, టెంపుల్ టూరిజం అభివృద్ధే లక్ష్యంగా త్వరలో టూరిజం పాలసీని తీసుకొస్తున్నామని తెలిపారు. శంకర్‌పల్లి మండలం ప్రొద్దటూరు గ్రామ పరిధిలో 25 వేల జాతుల మొక్కలు, వైవిధ్యమైన శిల్పాలతో దాదాపు 150 ఎకరాల్లో ఏర్పాటు చేసిన 'ఎక్స్‌పీరియం' పార్కును మంగళవారం పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, పార్క్ ఫౌండర్ రామదుగు రామ్‌దేవ్ రావు, సినీ నటుడు చిరంజీవితో కలిసి సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడు తూ.. రామ్‌దేవ్ ఏర్పాటుచేసిన ఎకో ఫ్రెండ్లీ పార్కు ఒక అద్భుతమని.. ఇది అతనికే కాదు రాష్ట్రానికి కూడా గుర్తింపు, గౌరవం తెచ్చి పెడుతుంని అభినందించారు. ఎక్స్‌పీరియం పార్కు అభివృద్ధికి ప్రభుత్వ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. తెలంగాణలో అన్ని సహజవనరులు ఉన్నా గత ప్రభుత్వం ఎకో, టెంపు ల్, హెల్త్ టూరిజం మీద ఫోకస్ పెట్టలేదన్నారు. ఇటీవల టూరిజం పాలసీపై శాసనసభలో చర్చించామని, త్వరలోనే మంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో కొత్త పాలసీని తీసుకొచ్చి ఎకో టూరిజాన్ని ప్రోత్సహిస్తామని సీఎం అన్నారు. సహజవనరులు మెండుగా ఉన్నాయి 'వికారాబాద్‌కా హవా... లాకోం రూపాయికా దవా' అని చేవెళ్ల ఎమ్మెల్యే యాఅంటుంటారని సీఎం అన్నారు. వికారాబాద్‌లో చుట్టుపక్క లను ప్రాంతాల కంటే 3 డిగ్రీల ఉష్ణోగ్రత తక్కువగా ఉంటుందని చెప్పారు . టీబీ వచ్చిన వాళ్లను తీసుకొచ్చి ఇక్క రెండు నెలలు వదిలేస్తే.. ఇక్కడి ప్రకృతి సహజవనరుల కారణంగా మెడిసిన్ లేకుండా జబ్బు నయం అవుతుందన్నారు.

తరువాయి 2వ పేజీలో...

స్థానిక సంస్థల ఎన్నికలు ముగియగానే

# రైతు భరోసా బంద్

-మళ్లీ అధికారంలోకి వచ్చేది మేమే
-వేధింపులకు గురిచేస్తున్న పోలీసులకు వడ్డీతో సహా చెల్లిస్తాం
-కేసీఆర్ 11 విడతల్లో రూ.73 వేల కోట్ల రైతుబందుగా అందజేశారు
-మంత్రి కోమటిరెడ్డికి దమ్ముంటే గడియారం సెంటర్‌లో మీటింగ్ పెట్టి మాట్లాడాలి
-ధాన్యం దిగుబడిలో నల్లగొండ జిల్లాను నెంబర్ వన్ స్థానంలో నిలిపింది కేసీఆరే
- నల్లగొండ రైతు మహాధర్నాలో బీఆర్ఎస్ ప్రెసిడెంట్ కేటీఆర్



నల్లగొండ,
జనవరి 27 (ప్రజాకలం ప్రతినిధి):
స్థానిక సంస్థల ఎన్నికలు ముగియగానే కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాను నిలిపివేస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మంగళవారం నల్లగొండ పట్టణంలోని గడియారం సెంటర్ లో బీఆర్ఎస్ నిర్వహించిన రైతు మహాధర్నాకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కేసీఆర్ హయాంలో 11 విడతలుగా రైతుబంధు పథకం కింద రైతుల అకౌంట్లలో రూ. 73 వేల కోట్లను వేసినట్లు గుర్తు చేశారు. ఆరోగ్యశ్రీ అంటే వైఎస్ఆర్ అని, రైతుబంధు అంటే కేసీఆర్ అని గుర్తొస్తారని చెప్పారు. రాష్ట్రంలో కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి పదేపదే చెబుతున్నారని, ఆ కుట్రలో భాగంగానే కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతుబంధు పథకాన్ని బందు చేయాలని యత్నిస్తున్నారని ఆరోపించారు.

తరువాయి 2వ పేజీలో...

హైదరాబాద్ అంటేనే...

# బిజినెస్ అనే బ్రాండ్

హైదరాబాద్,
జనవరి 27 (ప్రజాకలం ప్రతినిధి):
వ్యాపార వర్గాలు ఈ ప్రభుత్వంపై నమ్మకం ఉంచాయని, గతేడాది పర్యటనలో రూ. 40 వేల కోట్ల పెట్టుబడులపై ఒప్పందాలు జరిగాయని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చెప్పారు. ఇది స్థిరమైన ప్రభుత్వమని, వ్యాపారాలు విశ్వాసించారని, 2024 దావోస్ పర్యటన కంటే ఈసారి 4 రెట్లు అధికంగా ఒప్పాందాలు జరిగాయని మంత్రి పేర్కొన్నారు. హైదరాబాద్ అంటేనే... బిజినెస్ అనే బ్రాండ్ ఏర్పడిందని, అధునాతన సాంకేతిక నైపుణ్యాలకు హైదరాబాద్ ను కేంద్రంగా మారుస్తామని శ్రీధర్ బాబు తెలిపారు.

మూసి నదిని ప్రక్షాళన చేసి నగర ప్రజలకు స్వచ్ఛమైన గాలి అందిస్తామని, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు అందించేలా స్కిల్ యూనివర్శిటీ తయారుచేస్తామని మంత్రి అన్నారు. పెట్టుబడులకు ఇస్తున్న ప్రాధాన్యతను నైపుణ్య కల్పనకు కూడా ఇస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు.



దావోస్ పర్యటనలో తెలంగాణ రాష్ట్రానికి రూ. 1.73 లక్షల కోట్ల రూపాయిల పెట్టుబడులు సాధించడంలో ప్రముఖ పాత్ర వహించిన రాష్ట్ర ఐటీ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబును మంగళవారం శాలువాతో సత్కరిస్తున్న రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి

రూ.450 కోట్లతో స్కిల్ సెంటర్ ఏర్పాటుకు క్యాపిటలాండ్ ఒప్పందం జరిగిందని అన్నారు. దావోస్ ఒప్పందాల పెట్టుబడులతో రాష్ట్రంలో కొత్తగా 49,500 ఉద్యోగాలు ఉంటాయని మంత్రి వెల్లడించారు. స్విట్జర్లాండ్ కు చెందిన యూబీఎస్ , మల్టీవాక్ గ్రూప్ లతో భారీ ఒప్పందాలు, స్విట్జర్లాండ్ కు చెందిన రెండు సంస్థల పెట్టుబడులే రూ. 49 వేల కోట్లు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణకు ఇతర రాష్ట్రలతో పోటీ కాదని, అభివృద్ధి చెందిన దేశాలతో తెలంగాణ పోటీ పడాలనేది సీఎం ఆకాంక్ష అని కొనియడారు. తెలంగాణను వన్ ట్రిలియన్ డాలర్ ఆర్థికవ్యవస్థగా మారుస్తామని, వన్ ట్రిలియన్ డాలర్ కు ఎదిగినప్పుడే మేము విజయం సాధించినట్లు అని శ్రీధర్ బాబు అన్నారు.

# ఎవడొస్తే నాకేంటి?



- విధుల్లో నిద్రపోతా
- సుమారు 3 లక్షలకు పైగా జీతం
- నా రూటే వేరు కొల్చారం కరెంట్ ఏఈ కథ గిట్లుంది

మెదక్ జనవరి 28(ప్రజాకలం ప్రతినిధి)
ఎవడొస్తే నాకేంటి అన్నట్టు విధుల్లో కుంభకర్ణుడుల నిద్రపోతున్న కరెంట్ ఏఈ,సుమారు 3 లక్షలకు పైగా జీతం తీసుకుంటూ దర్జాగా నిద్రిస్తూ నా రూటే వేరు అన్నట్టు కరెంట్ ఏఈ కథ గిట్లుంది.కొల్చారం మండలంలో పనిచేస్తున్న అసిస్టెంట్ ఇంజనీర్ అవినీతికి అడ్డు అదుపులేకుండా పోయింది.స్థానికంగా పనిచేసే అధికారులు కూడా ఆయనకే వత్తాసు పలుకుతున్నారు. దీనికితోడు ఆ ఏఈ రెండేళ్ల తరబడి ఒకే చోట పనిచేయడం ఆయనకు కలిసిస్తోంది. ప్రతి పనికి రేటు కట్టి ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. ఏ పని అయినా ఈయన రేటు కుదిరించిన తరువాతే పని జరుగుతుంది అన్న ఆరోపణలున్నాయి. ఈయనతో ఓ అధికారి కుమ్మక్కై వినియోగదారుల నుంచి వసూళ్లకు పాల్పడుతు న్నట్టు సమాచారం. ఆ లైన్మన్ ఓ రైతు నుంచి ట్రాన్స్ ఫార్మర్ కోసం రూ.15 వేలు తీసుకున్నట్టు తెలిసింది. అయితే ఆ సొమ్ము సరిపోదని రూ.50 వేలు ఇవ్వాలని డిమాండ్ చేసినట్టు సమాచారం. అంత సొమ్ము ఇచ్చుకోలేని రైతు స్థానిక ప్రజాప్రతినిధి వద్దకు వెళ్తానని చెప్పడంతో రైతు దగ్గర నుంచి లైన్మెన్ జారుకున్నారు.ఇంత అవినీతికి పాల్పడుతున్న ఈ అధికారి ఏఈ అహ్మద్ అలీ 2 రోజుల క్రితం ఉన్న తాధికారుల నుంచి ఉత్తమ అవార్డు అందుకున్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తూ అక్రమాలకు పాల్పడుతు ఆఫీస్ లోనే దర్జాగా నిద్రిస్తున్న ఏఈ ఫై ఉన్నతాధికారులు జిల్లా కలెక్టర్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. యువత ఉన్నత చదువులు చదివి కూలి పనులు చేసుకుంటూ ఉంటే గవర్నమెంట్ ఉద్యోగం వచ్చి ఇలాంటి పనులు చేస్తూ ఉంటే ప్రభుత్వం ఎలా ఊరుకుంటుంది అని యువత మండిపడుతున్నారు. ప్రజల సొమ్ము తింటున్న ఇలాంటి అధికారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## నిద్రిస్తున్న అధికారిపై చర్యలు తీసుకోవాలి



కరెంటు ఏఈ విధుల్లో నిద్రిస్తున్నారన్న సమాచారం అందుకున్న జర్నలిస్ట్ రామకృష్ణ న్యూస్ కవరేజ్ కి వెళ్లగా ఆ రిపోర్టర్ పై బూతులు తిడుతూ చేయి వేశారు. సమాచారం తెలుసుకున్న స్థానిక రిపోర్టర్లు కొల్చారం ఏఈ ఫై చట్టపరమైన చర్య తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

## నర్సాపూర్ ఏడి వివరణ



ప్రజలకు సేవ చేయాల్సిన అధికారి విధుల్లో నిద్రించడం, న్యూస్ కవరేజ్ కీ వచ్చిన జర్నలిస్ట్ పై దుర్భాషలాడడం చాలా బాధాకరం, కొల్చారం ఏఈపై చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.



ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
ప్రకటనలకు ఆహ్వానం
క్లాసిఫైడ్స్
లీగల్ నోటీసులు
ప్రారంభోత్సవం
స్వదేశాగమనం
షష్టిపూర్తి మహోత్సవం
జన్మదిన శుభాకాంక్షలు
షష్టిపూర్తి మహోత్సవం
వివాహ మహోత్సవం
శ్రద్ధాంజలి
పదవీ విరమణ
ప్రజా కలం TV
అన్ని రకముల ప్రకటనలకు సంప్రదించండి
94403 52123, 9010972526
79939 41570, 80083 72900
95535 39999, 98490 07793

విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ,
పాఠకుల విశేష ప్రజాదరణ పొందుతూ
విజయవంతంగా రెండు తెలుగు రాష్ట్రాలలో నడపబడుతున్న
'ప్రజాకలం' తెలుగు దినపత్రికకు
జర్నలిజంపై ఆసక్తి, తెలుగు భాష పట్ల అవగాహన కలిగి
వ్రాయడం, చదవడంతో పాటు ప్రస్తుత సమాజం పట్ల బాధ్యత
కలిగిన విలేకరులు అన్ని జిల్లాల నుండి బ్యూరో ఇన్‌చార్జ్‌లు, స్టాఫ్
రిపోర్టర్లు మండలాల వారిగా కావలెను.
ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక
తెలంగాణలో జిల్లాల వారిగా ఇంఛార్జ్ కావలెను
సంప్రదించాల్సిన నంబరు:
+91 95535 39999
ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల వారిగా ఇంఛార్జ్ కావలెను

# జర్నలిస్టుల పేరుతో వసూళ్లకు పాల్పడితే సహించేది లేదు

## -కట్టడి చేయాలంటూ ప్రజాప్రతినిధులకు, పార్టీల నేతలకు విజ్ఞప్తి
## -వినతి పత్రాలు అందించిన కూకట్ పల్లి ప్రెస్ క్లబ్



**కూకట్ పల్లి, జనవరి 28, ప్రజా కలం ప్రతినిధి:**
జర్నలిస్టుల పేరుతో భవన నిర్మాణదారుల వద్ద నుంచి పెద్ద మొత్తంలో వసూళ్లకు పాల్పడుతున్న పార్టీ నాయకులను కట్టడి చేయాలని శాసనసభ్యులకు, రాజకీయ పార్టీల నేతలకు కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ విజ్ఞప్తి చేసింది.

ఈ మేరకు మంగళవారం ప్రభుత్వ పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికేపూడి గాంధీ, కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు మాధవరం కాంతారావు, కూకట్ పల్లి జనసేన పార్టీ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమకుమార్ లకు వేరువేరుగా వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ జర్నలిస్టులకు డబ్బులు ఇవ్వాలని భవన నిర్మాణ దారులను బెదిరిస్తూ కొందరు పెద్ద మొత్తంలో వసూళ్లకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వాళ్ల వల్ల సమాజంలో జర్నలిస్టుల పట్ల చులకన భావం ఏర్పడుతుందని అన్నారు. మున్సిపల్ అధికారులు, కాలనీల సంక్షేమ సంఘం నేతలు సైతం జర్నలిస్టుల పేరు చెప్పి ఇళ్ల నిర్మాణదారులను భయభ్రాంతులకు గురిచేసి డబ్బులు తీసుకుంటున్నారని ఆరోపించారు. ఇటు రాజకీయ నాయకులను, అటు అధికారులను కట్టడి చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

**ఎవరైనా వసూళ్లకు పాల్పడొద్దు :** గాంధీ సామాన్యులను ఇబ్బంది పెట్టే విధంగా జర్నలిస్టుల పేరుతో వసూళ్లకు ఎవరు పాల్పడిన సహించేది లేదని శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ అన్నారు. జర్నలిస్టు సంఘం మూకుమ్మడిగా అందరుకలిసి విజ్ఞప్తి చేయడం హర్షనీయమన్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి అక్రమాలకు పాల్పడుతున్న అధికారులపై,తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**మంచి పరిణామం: మాధవరం కృష్ణారావు**
కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ చేపట్టిన ఈ కార్యక్రమం శుభ పరిణామమని కూకట్ పల్లి నియోజకవర్గ శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు అన్నారు. సమాజంలో జర్నలిజం విలువలు దిగజార్చకుండా ఉండేందుకు కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. మున్సిపల్ అధికారులతో జర్నలిస్టులతో కలిపి ఉమ్మడి సమావేశం నిర్వహిస్తానని తెలిపారు. జర్నలిస్టులను బద్నాం చేస్తూ డబ్బులు వసూలు చేసే వారు ఎవరైనా సరే వదిలి పెట్టొద్దని చెప్పారు.

**అన్ని విధాలుగా సహకరిస్తా: బండి రమేష్**
కూకట్పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులందరికీ అన్ని విధాలుగా సహకరిస్తానని కాంగ్రెస్ పార్టీ కూకట్పల్లి ఇంచార్జ్ బండి రమేష్ తెలిపారు. సామాన్యులను జర్నలిస్టుల పేరుతో ఎవరు ఇబ్బందులు పెట్టినా కూడా సరి అయింది కాదన్నారు.

ఇప్పటినుంచైనా ఈ అంశంపై అందరం కలిసికట్టుగా ఎదుర్కొందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐజెయూ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు, యూనియన్ రాష్ట్ర నాయకులు తొట్ల పరమేష్, ఆర్కే దయాసాగర్, మామిడాల రవీందర్ రెడ్డి, నిమ్మల శ్రీనివాస్, ఐజెయూ కూకట్ పల్లి అధ్యక్షుడు ఎం ఏ కరీం, కార్యదర్శి రంజిత్, జర్నలిస్ట్ సంఘాల నాయకులు మాణిక్య రెడ్డి, గంగరాజు, నవీన్ రెడ్డి, లక్ష్మణ్, సదా మహేష్, హరిబాబు, నజీర్, నాగరాజు, బంటు ప్రవీణ్, శ్రీనివాస్ యాదవ్, చంద్ర, పవన్, తిరుపతి, భాస్కర్, నర్సింగరావు, వెంకట్రావు, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం ప్రజావాణి కార్యక్రమాన్ని ఆదిలాబాద్ జిల్లా ప్రజలు వినియోగించుకోవాలి

## - ప్రజా సమస్యల పరిష్కారానికి దగ్గర దారిగా సీఎం ప్రజావాణి
## -తొలగిపోనున్న ఆదిలాబాద్ ఆదివాసి గిరిజనుల కష్టాలు
## -కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి.




తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి జిల్లా ఇన్చార్జ్ మంత్రి సీతక్క ఆదిలాబాద్ జిల్లాలో రైతాంగం ధరణి సమస్యలు పరిష్కరించడానికి, ఆదివాసి గిరిజన పోడు హక్కుల కోసం, ఉపాధి హామీ పనిలో ఉత్పన్నమవుతున్న సమస్యల పరిష్కారం కోసం, రైతు ఆత్మహత్యలు, విద్యుత్ ఘాతం వల్ల చనిపోయిన వారికి పరిహారం అందకపోతే, తాగునీటి కష్టాలకు మరియు తొమ్మిది శాఖలకు సంబంధించిన ప్రత్యేక సమస్యలను గుర్తించి సీఎం ప్రజావాణి అనే పథకాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఆదిలాబాద్ జిల్లాను ఎంపిక చేశారని ఈ కార్యక్రమం ముఖ్యమంత్రి కార్యాలయం చేత ప్రతిరోజు నిఘా పర్యవేక్షణ ఉంటుందని, సమస్యలనువాటిని పరిష్కరించేందుకు పలువురు అధికారులకు అధికారాలు ఇస్తూ నిర్ణయం తీసుకున్నారు వీటివల్ల ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు ఆర్థిక భారం, దూర భారం, సమయం మిగులుతోందని ఈ కార్యక్రమాన్ని ఆదిలాబాద్ జిల్లా ప్రజలందరూ వినియోగించుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి . ఈ సందర్భంగా తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఆదిలాబాద్ జిల్లా పై ప్రత్యేక దృష్టి సారించి ఈ కార్యక్రమాన్ని పైలెట్ ప్రాజెక్టుగా వెనుకబడిన మన జిల్లాలో ప్రారంభించడం శుభసూచకమని దీని ద్వారా అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఈ కార్యక్రమం సెలవు రోజుల్లో తప్ప అన్ని పని దినాల్లో ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని జిల్లా ప్రజలందరూ వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి గారికి ఆదిలాబాద్ జిల్లా ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు గాజుల పోతున్న తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలు ముగియగానే


# రైతు భరోసా బంద్

మొదటి పేజీ తరువాయి...
కాంగ్రెస్‌ను నిలదీయండి

అధికారంలోకి వస్తే ఎకరానికి రూ.15000 ఇస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ఎకరానికి రూ. 12000 మాత్రమే ఇస్తానని మోసం చేస్తున్నాడని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్కొక్క ఎకరానికి రూ. 17,500 బాకీ ఉందని, ఆ డబ్బు చెల్లించాలని కాంగ్రెస్‌ను రైతులు నిలదీయాలని పిలుపునిచ్చారు. సాయుధ తెలంగాణ పోరాటంలో నల్లగొండ జిల్లా కీలక పాత్ర పోషించిందని, రైతు సమస్యల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసేందుకు మరోసారి నల్లగొండ జిల్లా వేదికగా మారాలని అన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టుతో నల్లగొండ జిల్లా సస్యశ్యామలం

నీళ్లు లేక తీవ్ర కరువుతో అల్లాడిన ఉమ్మడి నల్లగొండ జిల్లాను కాళేశ్వరం ప్రాజెక్టుతో సస్యశ్యామలమైన జిల్లాగా మార్చిన గొప్ప నేత కేసీఆర్ అని కొనియాడారు. ఈ ప్రాజెక్టు నీటితో టేయిలాండ్ ప్రాంతాలైన తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ నియోజకవర్గాల్లో వేలాది ఎకరాలకు సాగునీరు అందుతుందని చెప్పారు. రుణమాఫీ పేరుతో ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఆరోపించారు. రాష్ట్రంలో నూటికి నూరు శాతం రైతులకు రుణమాఫీ జరిగిందని నిరూపిస్తే



రాజకీయ సన్యాసం తీసుకుంటానని శాసనసభలో సవాలు విసిరినా రేవంత్ రెడ్డి తోకముడిచారని పేర్కొన్నారు.

రేవంత్ రెడ్డి సొంత ఊరు కొండారెడ్డి పల్లి, లేదా కొడంగల్ నియోజకవర్గాలకు వెళ్లి రైతులతో బహిరంగ విచారణ చేద్దామని నూటికి నూరు శాతం రుణమాఫీ జరిగిందంటే తాను రాజకీయ సన్యాసానికి సిద్ధంగా ఉన్నానని సవాల్ విసిరిన రేవంత్ రెడ్డి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. శాసనసభ ఎన్నికల ముందు కేసీఆర్ రైతులకు రైతుబంధు చెల్లించేందుకు రూ .7600 కోట్లు అకౌంట్ లో సిద్ధంగా ఉంచితే కేసీఆర్‌కు ఎక్కడ ఓట్లు పడతాయోనన్న దుర్బుద్ధి తో ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు చేసి రైతు బంద్ ను ఆపేసిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని దుయ్యబట్టారు.

రైతు రుణమాఫీకి మొదట రూ. 49,500 కోట్లు అవసరమని చెప్పిన ప్రభుత్వం దానిని రూ. 26 వేల కోట్లకు తగ్గించిందని, ఇందులో కేవలం రూ. 12 వేల కోట్ల రూపాయలను మాత్రమే చెల్లించిందని కేటీఆర్ చెప్పారు. రాష్ట్రంలో కేవలం 25 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ వర్తించిదని కేటీఆర్ తెలిపారు. జిల్లాలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అరాచకాలు పెరిగాయని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు సమస్యలపై పోరాటం చేస్తున్న కంచర్ల భూపాల్ రెడ్డి ని కోమటిరెడ్డి అరెస్టు చేయించడం పట్ల ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి కోమటిరెడ్డి కి దమ్ముంటే గడియారం సెంటర్ లో సమావేశం ఏర్పాటు చేసి ప్రజలకు చేసిన మేలు ఏంటో ప్రకటించాలని కేటీఆర్ సవాల్ విసిరారు.

అక్రమ కేసులు బనాయిస్తున్న పోలీసులు

కాంగ్రెస్ నాయకుల ఒత్తిళ్లతో బీఆర్ఎస్ నాయకులపై పోలీసులు అక్రమ కేసులను బనాయిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. పోలీసులు తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. ఆరు హామీలు అమలు చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రజల నుండి దరఖాస్తులను తీసుకుంటూ కాలయాపన చేస్తున్నాడని విమర్శించారు. రాష్ట్రంలో ఎవరూ ఆనందంగా లేకున్నా కేవలం జిరాక్స్ సెంటర్ల యజమానులు మాత్రం ఆనందంగా ఉన్నారని కేటీఆర్ చలోక్తి విసిరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, ఉమ్మడి జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ప్రతినిధులు పాల్గొన్నారు






# రాష్ట్రాన్ని ప్రకృతివనంగా మారుస్తాం

మొదటి పేజీ తరువాయి...
త్వరలోనే పెద్దపెద్ద పరిశ్రమల వాళ్లు వికారా ప్రాంతాన్ని ఎకోటూరిజంలో పూర్తి అభివృద్ధి చేయనున్నారని తెలిపారు. ఈ మేరకు దావోస్‌లో అగ్రిమెంట్ కూడా జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రైతులు కేవలం సాంప్రదాయ పంటలే కాకుండా కమర్షియల్ మొక్కలు కూడా పెంచేలా చర్యలు తీసుకుంటామన్నారు. మొ నాటడం వల్లే సాధారణ రైతు అయిన వనజీవి రామయ్యకు కేంద్రం ప్రద్మశ్రీ ఇచ్చిందని.. ఆయనను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

ప్రపంచానికే తలమానికం..

మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. రామ్‌దేవ్ ఒక కల కని 25 ఏళ్లుగా కష్టపడి దానిని నిజం చేసుకున్నారని అన్నారు. ఎక్స్‌పీరియం దేశానికే కాదు ప్రపంచానికి కూడా తలమానికమని ప్రశంసించారు. హైదరాబాద్ అంటే చారిత్ర కట్టడాలు, గొప్ప దేవాలయాలు గుర్తొస్తాయని ఇపపుడు వాటి సరసన ఎక్స్‌పీరియం కూడా చేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ... ఈ ప్రాంతం టూరిజం స్పాట్ కాబోతోందని, రాబోయే రోజుల్లో మరింత రద్దీ పెరిగే చాన్స్ ఉందని.. ప్రస్తుతం ఉన్న రెండు లేన్ల రోడ్డును నాలుగు లేన్లుగా మార్చాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. వీటితో పాటు స్థానికంగా ఉన్న రోడ్లను బాగుచేయాలని కోరారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, చిరంజీవి, నిర్వాహకులు.. పద్మశ్రీ వనజీవి రామయ్య దంపతులు, 70 ఎకరాల్లో అడవిని సృష్టించిన గ్రీన్‌హార్ట్ ఆఫీస్ ఇండియా దుశ్చర్ల సతస్యనాయారణను సన్మానించారు. అంతకుముందు ఆసియాలోనే అతిపెద్దదైన హంపీ థియేటర్ వద్ద నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించడంతో పాటు ఎక్స్‌పీరియం లోగో, కాఫీ టేబుల్ బుక్‌ను సీఎం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, స్థానిక ఎంపీ కొండా



విశ్వేశ్వర్‌రెడ్డి, ఏపీ ఎంపీ సీఎం రమేశ్, సినీ రచయిత, రాజ్యసభ సభ్యుడు విజయేంద్రప్రసాద్, ఎమ్మెల్యేలు యాద మల్ రెడ్డి రంగారెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, కలెక్టర్ నారాయణరెడ్డి, ఆర్డీవో చంద్రకళ, స్థానిక నేతలు, అధికారులు పాల్గొన్నారు.

అద్భుతమైన కళాఖండం: చిరంజీవి

మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ... ఎక్స్‌పీరియం అద్భుతమైన కళాఖండమని, ఇది దేశంలోనే గొప్ప పార్క్ అవుతుందని అన్నారు. అరుదైన సజీవ మొక్కలు, శిల్పా ఇంతకుముందు విదేశాల్లో చూసి ఎంతో టెమ్ట్ అయ్యేవాడినని..అలాంటి మొక్కలు, శిల్పాలు హైదరాబాద్‌లో దొరకడం సంతోషంగా ఉందన్నారు.

తమ ఇంటిముందు మొక్కలతో రామ్‌దేవ్ వేసిన ఫెన్సింగ్ గొప్ప కళాఖండమని, ఆయనలో వ్యాపారవేత్తతో పాటు మంచి కళాకారుడు ఉన్నారన్నారు. కళాహృదయం, ఎంతో తపన ఉంటే తప్ప 25 ఏండ్ల పాటు ప్రయోగాలు చేసి, వివిధ దేశాల నుంచి మొక్కలు, శిల్పాలు ఇక్కడికి తీసురారని ప్రశంసించారు. దీన్ని ఫిల్మ్ షూటింగ్‌కు ఇస్తారా అని తాను అడిగానని, ఫస్ట్ షూటింగ్ తనకే ఇస్తానని చెప్పారని సంతోషం వ్యక్తం చేశారు.



## గళం మీది కలం మాది

మీ ప్రాంతంలో ఏ సమస్యనైనా పరిష్కరించడానికి 'ప్రజాకలం' మీకు తోడుగా ఉంటుంది. మీ సమస్యల వివరాలను, ఫోటోలను మాకు వాట్సప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

జగిత్యాల: 94403 52123
పెద్దపల్లి :9849007793,9121348522
మెట్‌పల్లి : 95535 39999
రుద్రంగి : 86888 05981
బుగ్గారం : 99897 94948
గోదావరిఖని : 99899 35750
సిరిసిల్ల : 9014368563

◆ కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి ◆





# ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

బుధవారం, జనవరి 29, 2025




### అఖిల భారత యాదవ మహాసభ క్యాలెండర్
## ఆవిష్కరించిన రాజారం యాదవ్



మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 28 (ప్రజా కలం)మల్లాపూర్ మండల కేంద్రంలోని వెంకటేశ్వర టెంపుల్ ఆవరణలో మండల యాదవుల సమక్షంలో అఖిల భారత యాదవ మహా సభ 2025 క్యాలెండర్ ను యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజారం యాదవ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యాదవ మహాసభ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ లక్కం మల్లేష్ యాదవ్, మండల అధ్యక్షులు సంఘ గంగరాజం, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు రెబ్బస్ రాజేందర్, బైరి రవికుమార్ తొట్ల రవి, పోతార్ల ప్రవీణ్ తొట్ల మహేందర్ కంటే నరసయ్య, సంపతి హరీష్, బైరి రాజకుమార్ సౌకాని శ్రీను, సంఘ సందీప్ తదితరులు పాల్గొన్నారు

### మెట్ పల్లి బౌద్ధ సమ్మేళనానికి ఇంటింటా
## బుద్ద బోధనలు ప్రచారం షురూ



మెట్పల్లి ప్రతినిధి జనవరి 28 (ప్రజా కలం)బుద్ధ భగవాన్ సంపూర్ణ జ్ఞానోదయ పొందిన చోట (బౌద్ధగాయ) నుంచి వర్షవాసం ముగించుకొని జగిత్యాల, మెట్ పల్లి, ఆర్మూర్ ప్రాంతాల్లో బౌద్ధ భిక్షువులు బంతే సత్యబోధి (బోద్దగాయ, బీహార్), నాగ ధమ్మారక్షిత్ (నాగపూర్), బుద్ధ రతన్ (బీహార్ ) లు బుద్ధుడి బోధనలు ఊరూరా ప్రచారం ప్రారంభించారు. ఆయా ప్రాంతాల్లో సంచరిస్తూ చివరికి ఫిబ్రవరి 2న మెట్ పల్లి లో బహిరంగ బౌద్ధ సమ్మేళనం ఏర్పాటు కానుంది. జ్ఞానోదయ కార్యక్రమనికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గనాలని గ్రామాల్ని సంచారిస్తూ బౌద్ధం, ధమ్మా ప్రవచనాలు ప్రారంభించారు. ఆ సభలో పంచశీల జండా ఆవిష్కరణ, బౌద్ధ భిక్షువుల ప్రవచనాలు, ధమ్మా స్వీకరణ, పూజలు ఆచారాల వివరణ అలాగే ధమ్మా సాహిత్యం ఉపాసకులకు బహుకరించడం జరుగుతుందని ఆలిండియా బుద్ధ సోసైటీ ఉపాధ్యక్షులు బంతే సత్యబోధి ఈ ప్రచార పర్యటనలో తెలియజేశారు.

## ఎండపల్లి మొదటి ఎంపీడీవో గా బాధ్యతలు తీసుకోనున్న జక్కుల శ్రీనివాస్



ఎండపల్లి, జనవరి 28 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి కొత్త మండలం అయిన సందర్భంగా ఎండపల్లి మండలానికి మొదటి ఎంపీడీవో గా బాధ్యతలు తీసుకుకోనున్న జక్కుల శ్రీనివాస్ ప్రస్తుతం వెల్గటూర్ ఎంపీ ఓ గా విధులు నిర్వర్తిస్తున్న శ్రీనివాస్ జిల్లాలో 20 వ మండలంగా ఉండబోతున్న ఎండపల్లి ఎంపీడీవో గా శుక్రవారం రోజున బాధ్యతలు తీసుకోనున్న జక్కుల శ్రీనివాస్ కు పలువురు పార్టీల నేతలు అధికారులు ప్రజలతో కలుపుగోలుగా ఉండే ఎంపీవో జక్కుల శ్రీనివాస్ ఇప్పుడు ఎంపీడీవో బాధ్యతలు తీసుకొనె సందర్భంగా పలువురు శుభాభినందనలతో జక్కుల శ్రీనివాస్ కు శుభాకాంక్షలు తెలిపారు.

### సౌర విద్యుత్ యూనిట్ ఏర్పాటుకు
## స్థలాల పరిశీలన

**- జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.కాళిందిని**

మంథని,జనవరి 28:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) మహిళా సంఘాల ద్వారా సౌర విద్యుత్ యూనిట్ల ఏర్పాటుకు అనువైన స్థలాలను పరిశీలించడం జరిగిందని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.కాళిందిని తెలిపారు.మంగళవారం జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.కాళిందిని మంథని మండలంలోని ఎక్లాస్పూర్,సిరిపురం,గుంజపడుగు గ్రామాలలో సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయుటకు అనువైన ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.కాళిందిని మాట్లాడుతూ ప్రధాన మంత్రి కిసాన్ ఉర్జా సురక్ష ఏవం ఉత్తన్ మహాభియాన్ స్కీమ్ లో మహిళల ఆర్థిక స్థితి పెంపొందించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్ట్ కింద ప్రతి జిల్లాకు 2 మెగావాట్ల సోలార్ ప్లాంట్లను మహిళా సంఘాల ద్వారా డిఆర్డిఏ,టిజిరెడ్-కో టిజి ట్రాన్స్కో భాగస్వామ్యంతో ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.అందులో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంథని మండలంలోని ఎక్లాస్పూర్,సిరిపురం గుంజపడుగు గ్రామాలలో ప్రభుత్వ భూములు పరిశీలించమని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ,రెవెన్యూ,రెడ్ కో,ట్రాన్స్ కో డిఆర్డిఏ సిబ్బంది పాల్గొన్నారు



## కార్మికుల హక్కుల సాధనకు నిరంతర పోరాటం

**- రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ పిలుపు**

పెద్దపల్లి,జనవరి 28:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

కార్మికుల హక్కుల సాధనకోసం తెలంగాణ లేబర్ యూనియన్ నిరంతరం పోరాడుతుందని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్ ఎస్ రాయల్ గార్డెన్ లో మంగళవారం తెలంగాణ లేబర్ యూనియన్ జిల్లా 5వ సదస్సు నిర్వహించారు.ఈ సదస్సుకు ముఖ్య అతిదులుగా రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ హాజరై మాట్లాడుతూ జిల్లాలో కార్మిక చట్టాలు అమలు కాకపోడంపట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు.దీంతో జిల్లాలోని కార్మికులకు ఉపాధి కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు.ఉన్నచోట ఉపాధి లేక పొట్ట కూటికోసం కడుపు చేత పట్టుకుని పని కోసం వేల కిలోమీటర్లు వచ్చిన వలస కార్మికులను ఇటుక బట్టి,రైస్ మిల్లు,సిమెంట్ బ్రిక్స్ భవన నిర్మాణ రంగాలలోని యాజమాన్యాలు తక్కువ కూలీ రేట్లు చెల్లిస్తూ వారి శ్రమను దోపిడి చేస్తున్నారని మండిపడ్డారు.కార్మికుల హక్కులను కాలరాస్తున్న ఆయా రంగాల యాజమాన్యాలపైన కార్మిక అధికారులు,జిల్లా ఉన్నంత అధికారులు ఎలాంటి చర్యలు చేతట్టడం లేదని ఆరోపించారు.కార్మికులకు అండగా



ఉంటూ వారి హక్కుల కోసం తెలంగాణ లేబర్ యూనియన్ ఆధ్వర్యంలో నిరంతరం పోరాటం చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ లేబర్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కారుకూరి శ్రీనివాస్,మహిళా కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మొగురం మిరియా,కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కాశిపాక అజయ్,ప్రగతిశీల ప్రజాస్వామ్యం విద్యార్థి ఐక్యత ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు అంగిడి కుమార్,మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం అధ్యక్షుడు పెద్దల్ల చంద్రకాంత్ యాదవ్,సితారి సంఘం అధ్యక్షులు యాదగిరి కొమురయ్య ముదిరాజ్,బొంకూరి కల్పన,పెరిక కౌసల్య,ఖాపీయ బేగం, వివిధ రంగాల కార్మికులు,తదితరులు పాల్గొన్నారు

## ప్రజాభిప్రాయ సేకరణలో.. ప్రజామోదం..

### ప్రతిఒక్కరి అభిప్రాయాలను నమోదు చేసుకున్నాం..

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష - స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజాభిప్రాయ సేకరణ**

**ఎన్టీపీసీ 2వ ఫేస్ విద్యుత్ ప్లాంట్ నిర్మాణంపై ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



గోదావరిఖని, జనవరి 28: (ప్రజా కలం ప్రతినిధి)

ఎన్టీపీసీ విద్యుత్ ప్లాంట్ నిర్మాణంపై ప్రజలు అందించిన అభిప్రాయాలను స్వీకరించామని, ప్రతి ఒక్కరి అభిప్రాయాన్ని నమోదు చేసి సంబంధిత శాఖకు పంపుతామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఎన్టిపిసి జ్యోతినగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఎన్టీపిసి రెండవ ఫేస్ విద్యుత్ ప్లాంట్ నిర్మాణం పై నిర్వహించిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీతో కలిసి పాల్గొన్నారు. ప్రజాభిప్రాయ సేకరణకి విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్, అన్ని సంఘాల ప్రతినిధులకు, వివిధ వర్గాల ప్రజలకు ఎన్టిపిసి విద్యుత్ ప్లాంట్ నిర్మాణంపై అభిప్రాయాలు తెలిపే అవకాశం కల్గింది. సుమారు 49 మందికి పైగా తెలిపిన అభిప్రాయాలను జిల్లా కలెక్టర్ ఓపికగా నమోదు చేసుకున్నారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ప్రజాభిప్రాయ సేకరణ ప్రశాంత వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో భాగంగా ఎన్టీపీసీ ద్వారా నాలుగు వేల మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ తెలంగాణ ప్రాంతంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని, అందులో భాగంగా 1600 మెగా వాట్ల సంబంధించి విద్యుత్ ప్లాంట్ నిర్మాణం చేసుకొని సరఫరా చేయడం జరుగుతుందని, ప్రస్తుతం రెండవ దశలో మిగిలిన 2400 మెగావాట్ల (800 మెగావాట్ల 3. యూనిట్ల) ఏర్పాటుకు ప్రజాభిప్రాయ సేకరణ తీసుకున్నామని అన్నారు.

ఎన్టీపిసి రెండవ ఫేస్ విద్యుత్ ప్లాంట్ నిర్మాణం పూర్తి చేసుకున్న తర్వాత దేశంలోనే అతిపెద్ద విద్యుత్ ప్లాంట్ గా మన రామగుండం ఆవిర్భవిస్తుందని అన్నారు. ఎన్టీపిసి రెండవ ఫేస్ విద్యుత్ ప్లాంట్ నిర్మాణం వల్ల జరిగే పర్యావరణ మార్పులపై స్టడీ చేసి నివేదిక తయారు చేసారని అన్నారు. పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజల నుంచి వచ్చిన సందేహాలు, సూచనలు అన్ని పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ వీడియో రికార్డింగ్ జరుగుతుందని అన్నారు. ప్రజల అందించిన అభిప్రాయాల ఆధారంగా విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు ఉంటుందని అన్నారు. విద్యుత్ ప్లాంట్ నిర్మాణం వల్ల వచ్చే సామాజిక ఆర్థిక పర్యావరణ మార్పులు, ఎన్టీపిసి చేపట్టే చర్యలు, ప్రాజెక్టు వివరాలను అధికారులు ప్రజలకు పూర్తిస్థాయిలో వివరించారు. విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు వల్ల సమీప గ్రామాలలో ఎన్టీపీసీ సంస్థ సిఎస్ఆర్ నిధులతో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సైతం వచ్చిన సూచనలను పరిగణలోకి తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఎన్టీపిసి రెండవ ఫేస్ విద్యుత్ ప్లాంట్ నిర్మాణాన్ని సంబంధించి అన్ని వర్గాల ప్రజలు స్వాగతించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ రీజనల్ అధికారి బిక్షపతి, రెవెన్యూ డివిజన్ అధికారి గంగయ్య, సెంట్రల్ ఎన్ బి సి సభ్యులు బాబర్ సలీంపాషా, తెలంగాణ ప్రాజెక్టు హెడ్ చందన కుమార్ సమంత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యాసంస్థల ప్రతినిధులు పర్యావరణవేత్తలు, సామాజిక వర్కర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, సమీప గ్రామాలలోని ప్రజలు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం



మంథని,జనవరి28:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)మంథని ప్రధాన చౌరస్తాలో మంగళవారం మందకృష్ణ మాదిగకి ఆయన చేసిన సామాజిక సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ఇచ్చినందుకు గాను ఎమ్మార్పీఎస్ ఆధ్వ ర్యంలో వారి చిత్రపటానికి పాలాభిషేకం చేసి,స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది.అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మంథని చందు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పొట్ల రమేష్ మాదిగ,మాదిగ జెఏసి జిల్లా అధ్యక్షులు అక్కపాక సంపత్ కుమార్ మాదిగ, మాదిగ కళాకారుల జిల్లా అధ్యక్షులు ఏట రవి మాదిగ,మాదిగ కళాకారుల మంథని డివిజన్ అధ్యక్షులు ఆరెపల్లి నాగరాజు మాదిగ,మంథని సత్యం,బూ డిద శంకర్, బూడిద తిరుపతి,కాసిపేట సాంబయ్య, మంథని లక్ష్మణ్,తగరం శంకర్ లాల్ లు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ అనేక సామాజిక ఉద్యమాలు చేస్తూ మాదిగల ఆత్మగౌరవం కోసం 30 సంవత్సరాలుగా అలుపు ఎరుగని పోరాటాలు చేస్తూ సబ్బండ వర్గాల కోసం సామాజిక పోరాటాలు చేసి కడు పేదలకు ఆరోగ్యశ్రీ వికలాంగుల పెన్షన్లు రావడానికి కారణమైన ఎమ్మార్పీఎస్ ఉద్యమం చరిత్రను మందకృష్ణ పోరాటాలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డును ప్రకటించడం యావత్ మాదిగ జాతి గర్వించదగ్గ విషయంగా భావిస్తున్నాం.మాదిగ అని చెప్పుకోవడానికి కూడా ఇబ్బంది పడే కులాన్ని ఎమ్మార్పీఎస్ ఉద్యమం ద్వారా దేశానికే మాదిగలం అని చెప్పుకొని గర్వించేలా చేసిన మందకృష్ణ మాదిగకి శుభాకాంక్షలు తెలుపుతూ ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే లక్ష డప్పులు వేయ్యి గొంతుల కార్యక్రమానికి మంథని నియోజక వర్గంలోని మాదిగలు మరియు మాదిగ ఉపకులాలు విద్యార్థులు, ఎమ్మార్పీఎస్ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయగలరని కోరారు.ఈ కార్యక్రమంలో మంథని లింగయ్య,అక్కపాక సది,మంథని శీను, వేల్పుల గట్టయ్య, కాసిపేట ప్రభాకర్, కదారి సంపత్,వేల్పుల రాజు, పోయిల సుమన్,వేల్పుల పోషం,వేల్పుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

### భూతగాదా కేసులో నిందితుడికి
## ఐదు సంవత్సరాల జైలు

**- మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి వెల్లడి**

మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 28 (ప్రజా కలం)2017లో వర్ష కొండ గ్రామంలో జరిగిన భూతగాదా కేసులో నిందితుడు రేగుంట చిన్న లక్ష్మయ్య అలియాస్ లస్మయ్యకు మెట్ పల్లి అసిస్టెంట్ స్టేషన్స్ జడ్జ్ కోర్టు న్యాయమూర్తి డి. నాగేశ్వరరావు మంగళవారం ఐదు సంవత్సరాల జైలు శిక్ష, 2000 రూపాయల జరిమానా విధించారని మెట్ పల్లి సిఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. ఆయన కథనం ప్రకారం 2017లో వర్ష కొండ గ్రామానికి చెందిన రేగుంట చిన్న లక్ష్మయ్య అలియాస్ లస్మయ్య, అదే గ్రామానికి చెందిన సల్వాల రాజేందర్ అనే వ్యక్తిపై భూతగాదా నేపథ్యంలో గొడ్డలితో దాడి చేసి హత్యా ప్రయత్నం చేశాడు. బాధితుడి భార్య సల్వాల పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఇబ్రహీంపట్నం ఎస్.ఐ బి రాము నిందితుడిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఎస్.ఐ. బి రాము నిందితుడికి వ్యతిరేకంగా సాక్షాలను సేకరించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. కోర్టు కేసును విచారించి నిందితుడికి శిక్ష విధించింది.కాగా అప్పటి ఇబ్రహీంపట్నం ఎస్.ఐ. బి. రాము కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేశారు.కోర్టు కానిస్టేబుల్ ఎస్. కవిత సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టి వారు కోర్టుకు వాంగ్మూలం ఇచ్చేలా చేశారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మెట్ పల్లి డీఎస్పీ ఏ. రాములు, ఈ కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసి నిందితుడికి శిక్ష పడేట్లు చేసిన అప్పటి ఎస్సై బి. రాము, కోర్టు కానిస్టేబుల్ ఎస్. కవితను అభినందించారని మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి వెల్లడించారు.

### చలో మెట్ పల్లి బౌద్ధ మహా సభ
## విజయవంతం చేయండి



మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 28 ( ప్రజా కలం)ఫిబ్రవరి 2 ఆదివారం మెట్ పల్లి పట్టణంలో నిర్వహించే బౌద్ధ మహ సభకు తరలిరావాలని సభ నిర్వాహకులు కోరారు ఈ మేరకు మంగళవారం మెట్ పల్లిఅంబేద్కర్ పార్కులో కరపత్ర ఆవిష్కరించారు. బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా,నవయాన బుద్ధిస్ట్ సొసైటీ ఆధ్వర్యంలో బౌద్ధ సభ నిర్వహించడం జరుగుతుందని, ఈ బౌద్ధ సభ కార్యక్రమంలో బీహార్ నుండి వచ్చిన బౌద్ధగురువులు బంతే సత్య బోధి, బంతే నాగ్ ధమ్మ రక్షక్, బుద్ధా రతన్ బుద్ధుడి బోధనలపై బోధన చేస్తారని నిర్వాహకులు తెలిపారు.జిల్లా నుండి వస్తున్న బౌద్ధ వాదులు ప్రసంగిస్తారన్నారు.అలాగే తెలుగు అనువాద పుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమని విజయవంతం చేయాలని బౌద్ధ గురువులు, నవయాన బుద్ధిస్ట్ సొసైటీ అధ్యక్షులు నీరటి నరేందర్, దయ్య రఘు,గోరుమంతుల సురేందర్, వెల్లుల్ల సాగర్, పాలెం అశోక్,మోర్తాడ్ రాజు పాల్గొన్నారు.

## అలయ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి

**- ఆలయ నిర్వహకులు బొడ్డుపల్లి శ్రీనివాస్**

**- శ్రీ కట్ట మైసమ్మ ఆలయానికి సీసీ కెమెరా బహుకరణ**



పెద్దపల్లి,జనవరి 28:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ సమీపంలో గల శ్రీ కట్ట మైసమ్మ ఆలయానికి పట్టణ మార్వాడి సెవెన్ స్టార్ కమిటీ సభ్యులు మంగళవారం సీసీ కెమెరా బహుకరించినట్లు ఆలయ నిర్వహకులు బొడ్డుపల్లి శ్రీనివాస్ తెలిపారు.సీసీ కెమెరా ను బహుకరించిన దాతలకు ఆలయ మర్యాదలతో స్వాగతం,దర్శనం,కట్ట మైసమ్మ తల్లి విశిష్టత వర్ణన,ఆశీర్వచనం అనంతరం శ్రీ కట్ట మైసమ్మ తల్లి తీర్థ ప్రసాదములను ఆలయ కమిటీ సభ్యులు అందజేశారు.అనంతరం ఆలయ నిర్వాహకులు బొడ్డుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీ కట్ట మైసమ్మ ఆలయానికి సిసి కెమెరా అందజేసిన మార్వాడి సెవెన్ స్టార్ కమిటీ సభ్యులు వారి కుటుంబాలు మైసమ్మ తల్లి ఆశీస్సులతో ఎల్లపుడు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.ఆలయ అబివృద్ధికి పట్టణ వాసులతో పాటు ఇతర ప్రాంత భక్తులు సైతం ఆలయ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని,తోచిన ఆర్థిక సాయం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్వాడి సెవెన్ స్టార్ కమిటీ సభ్యులు,ఆలయ కమిటీ సభ్యులు గండురంగయ్య,భూత గడ్డ సంపత్,భీమోజ సురేందర్,గుడికందుల శ్రీనివాస్,ఎలా బోతారం మొగిలి,తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల నర్సరీలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



ఎండపల్లి, జనవరి 28 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామంలో నర్సరీ లను డంపింగ్ యార్డ్ ను తనిఖీ చేశారు అలాగే వెల్గటూర్ మండలం లో వెల్గటూర్, చెగ్యాం గ్రామాలలో నర్సరీ డంపింగ్ యార్డ్ లను తనిఖీ చేశారు కలెక్టర్ సత్య ప్రసాద్ వెంట ఆర్డీవో మధుసూదన్ డీపీఓ మదన్మోహన్ ఎంపీ ఓ జక్కుల శ్రీనివాస్ ఎండపల్లి తహసిల్దార్ కడార్ల రవికాంత్ ఎండపల్లి నాయబ్ తహసిల్దార్ ఎడ్ల అనిల్ కుమార్ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు కారోబార్ రామగిరి వెంకటేష్ ఫీల్డ్ అసిస్టెంట్ పొన్నం రాజయ్య గ్రామపంచాయ తీ సిబ్బంది మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచితాలపై మళ్లీ చర్చ...

ప్రభుత్వాలు, సంస్థలు ప్రజలకు ప్రాథమిక అవసరాలు, సహాయం లేదా ప్రోత్సాహాన్ని అందించేందుకు ఉచిత పథకాలను ప్రవేశపెడతాయి. ఈ పథకాలు సాధారణంగా ప్రజల సంక్షేమం, ఆరోగ్యం, విద్య, పౌర సేవలు, ఇతర అవసరాలను తీర్చేందుకు రూపొందించబడతాయి. ఉచిత పథకాలు సాధారణంగా సాయపడేవిగా అనిపించినప్పటికీ, వాటి ప్రయోజనాలు, దుష్ప్రభావాలను బట్టి వాటి ప్రయోజనాలు మేలు చేసే విధానం కూడా మారుతుంది. ఉచిత పథకాలు ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వా?వలు రూపొందిస్తున్నాయి. అమలు చేస్తున్నాయి. ఉచిత ఆరోగ్య సేవలు, ఉచిత విద్య, నిత్యావసరాల రేట్లలో తగ్గింపులు, గడచిన బడ్జెట్ ప్రకటనల్లో అన్నిటికి బాగా ఉపయోగపడే పథకాలు. వీటి ద్వారా చాలా మంది పేదరికంలో ఉన్న వారు లేదా ఆర్థికంగా బలహీనంగా ఉన్న వారు తమ జీవన విధానాలను మెరుగుపరచుకునే అవకాశాన్ని పొందుతారు. కొన్ని ఉచిత పథకాలు ప్రజలకు ప్రాథమిక సేవలను అందించేందుకు విస్తృతంగా ఉపయోగపడతాయి. ఉదాహరణకు, ఉచిత విద్య, ఆరోగ్య బీమాలు, ఉచిత సాంకేతిక శిక్షణ తదితర పథకాలు, ఆర్థికంగా అశక్తులైన వారి కోసం అవి పెద్ద ఉపకారం అవుతాయి. ఇవి అనేక పేద కుటుంబాలకు, అనాథలకు, నిరుపేదలకు, వృద్ధులకు మరియు దివ్యాంగులకు అవకాశం కల్పిస్తాయి. ఉచిత పథకాలు సమాజంలోని అన్ని వర్గాల మధ్య సమానత్వాన్ని పెంపొందిస్తాయి. ప్రాథమిక సేవలు అందించడం ద్వారా, ప్రతి ఒక్కరూ స్థాయి పరిస్థితులలో ఉంటారు. ఉదాహరణగా, ఉచిత విద్య ద్వారా అన్ని వయసుల పిల్లలు సమాన అవకాశాలను పొందవచ్చు. ఉచిత పథకాలు తీసుకుంటున్నప్పుడు కొంత మంది వారు నిజంగా అర్హులు కాని వారు కూడా పొందవచ్చు. ఈ విధంగా, రుణాలపై మరియు బడ్జెట్ పై అప్రతిష్టమైన ఒత్తిడి ఉంటుంది. కొన్ని సందర్భాలలో, కొన్ని పథకాలు ప్రజలపై అధిక భారం నింపవచ్చు, లేదా కొంతమంది దుర్వినియోగం చేసుకోవచ్చు. ఉచిత సేవలు, సదా పబ్లిక్ సేవలు, అవి నాణ్యత కలిగి ఉండకపోవచ్చు. వీటిలో కేవలం మూల్యము లేకపోవడం వల్ల, సేవల నాణ్యత తగ్గిపోవచ్చు. ఎప్పుడు డిమాండ్ అధికంగా ఉన్నప్పుడు, అందుబాటులోకి వచ్చే సేవలు కూడా బాగా నిర్వహించకపోవచ్చుప్రభుత్వం ప్రజలకు ఉచిత పథకాలను అందిస్తే, ఆ ఆర్థిక భారాన్ని ప్రభుత్వాలపై పడుతుంది. ఈ పథకాలు దీర్ఘకాలంలో ప్రభుత్వ ఖజానాను తీవ్రంగా ప్రభావితం చేయవచ్చు, మరియు పన్నులు పెంచే అవసరం రావచ్చు. అంటే, ఒకవేళ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న ఉచిత పథకాలు అనేక ఖర్చులను పెంచినప్పుడు, ఇది మొత్తం దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయవచ్చు. ఉచిత పథకాలు కొన్ని సందర్భాల్లో ప్రజలలో స్వీయ ప్రయోజనాన్ని తగ్గించవచ్చు. ఎవరైనా ఉచితంగా సేవలను పొందినప్పుడు, వారు ఆ సేవలకు బదులు మరొకటి ప్రయత్నించే ప్రయత్నం చేయకపోవచ్చు, ఇది వ్యక్తిగత ప్రగతి మరియు స్వయం సహాయాన్ని నెరవేర్చడం కోసం తగిన ప్రేరణ లేకుండా చేస్తుంది. ఉచిత పథకాలు ప్రజలకు ఉపయోగపడే మార్గాల్లో ఎంతో శక్తివంతంగా ఉండవచ్చు, కానీ అవి సరైన రీతిలో, సక్రమంగా, క్రమంగా అమలు చేయబడాలి. ఎప్పటికప్పుడు ఉచిత సేవలను అందించడం కాదు, అవి కచ్చితమైన అర్హతలకు మాత్రమే అందాలని, మరియు అవి నాణ్యతతో కూడిన సేవలు కావాలని నిర్ధారించుకోవాలి. ఉచిత పథకాలు, చాలా సందర్భాల్లో, ప్రజల జీవితాలను మెరుగుపరచడం కోసం ఎంతో కీలకమైనవి. అయితే, వీటి అమలులో కొన్ని సవాళ్లు, నాణ్యత సమస్యలు, ఆర్థిక భారాలు ఉండవచ్చు. అవి పేదరికం నుంచి?విముక్తి పొందడంలో సహాయపడగలవు, కానీ వాడుకదారులు అర్హత ఉండే వారికి మాత్రమే ఈ సేవలు అందిపుచ్చుకోవడం సమంజసం. మరో వైపు ఎంతకాలం ఉచిత పథకాలు ఇస్తూ పోతారు... ఉపాధి కల్పించలేరా?" అని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. కరోనా దగ్గర నుంచి వలస కార్మికులకు ఉచిత రేషన్ ఇస్తుండడాన్ని గుర్తు చేస్తూ వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించి, నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వాల్సి ఉందని తెలిపింది. జాతీయ ఆహార భద్రత చట్టం-2013 కింద 81 కోట్ల మందికి ఉచితంగాగానీ, రాయతీపైనగానీ రేషన్ పంపిణీ చేస్తున్నామని కేంద్ర ప్రభుత్వం చెప్పగా ఆశ్చర్యం వ్యక్తం చేసింది. "పన్ను చెల్లింపుదార్లనే విడిచిపెట్టారన్న మాట!" అని వ్యాఖ్యానించింది. కరోనా సమయంలో వలస కార్మికుల సమస్యలపై సుమోటోగా చేపట్టిన వ్యాజ్యంపై సోమవారం ధర్మాసనం విచారణ జరిపింది. ఓ స్వచ్ఛంద సంస్థ తరఫున న్యాయవాది ప్రశాంత్ భూషణ్ వాదనలు వినిపిస్తూ కరోనా సమయంలో 'ఈ-శ్రమ్' పోర్టల్‌లో పేర్లు నమోదు చేసుకున్న వలస కార్మికులకు కూడా ఉచితంగా రేషన్ ఇచ్చారని, దాన్ని కొనసాగించాలని కోరారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ ఎంతకాలం ఉచితాలు కొనసాగిస్తారు... ఉపాధి ఎందుకు కల్పించరని కేంద్రాన్ని ప్రశ్నించింది. ప్రభుత్వ ఆదాయంలో సగభాగం ఉచిత తాయిలాలకు మిగిలిన సగభాగం ఉద్యోగుల జీతాలకు పోతున్నది. అటువంటప్పుడు అభివృద్ధి జరిగే అవకాశం ఎక్కడ ఉంటుంది. అభివృద్ధికి సంక్షేమానికి తారతమ్యం లేకుండా పోతూ ఉంది. ప్రజలు గతంలో సమష్టి ప్రయోజనాల కోసం నాయకులను డిమాండ్ చేసే వారు. అది కాలక్రమేణా వ్యక్తిగత ప్రయోజనాల వైపు మరలిపోయింది. దీనిని గ్రహించిన నాయకులు అదే దిశగా ప్రయాణం చేసి ప్రజలను వ్యక్తిగతంగా సంతృప్తి పరచడంలో తలమునకలవుతున్నారు. అయితే ఇవన్నీ ఉపశమనాలు తప్ప శాశ్వత పరిష్కారం కాదని నాయకులకు తెలుసు. శాశ్వత పరిష్కారానికి దీర్ఘకాలిక లక్ష్యాలు ఉండాలి. అవి లేకపోతే ఎప్పటికీ పేదరికం అంతం కాదు. అయితే ఆర్థిక అసమానతలు అసాధారణంగా పెరుగుతున్న మన ఎగుడుదిగుడు సమాజంలో అట్టడుగు నుంచే బడుగు, బలహీన వర్గాలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. పైగా, మనది సంక్షేమ రాజ్యమని రాజ్యాంగంలో రాసుకున్నాం. అభివృద్ధిలో వారినీ భాగస్వాముల్ని చేసేలా సమ్మిళిత ప్రగతి అవసరం. అందుకై చేపట్టే సంక్షేమ కార్యక్రమాల పట్ల ఎవరికీ అభ్యంతరం ఉండదు. కానీ, ఆ ముసుగులో యోగ్యతలు, అర్హతలతో నిమిత్తం లేకుండా అమలు చేసే పథకాలు అమలు ఎప్పటికీ సమర్థనీయం కాదు. సమష్టి ప్రయోజనాలు కోసం చేపట్టే ఉచిత పథకాలు అన్నీ ఉత్పాదకమైన విగానే భావించాలి.

## డ్రోన్ సర్వేకు సహకరించాలి : మున్సిపల్ కమిషనర్ టీ మోహన్




మెట్ పల్లి: మెట్ పల్లి :పరిధిలోని మాస్టర్ ప్లాన్ అమృత్ 2.0 పథకంలో భాగంగా నూతన మాస్టర్ ప్లాన్ అమలు కొరకు 1 నుండి ఫిబ్రవరి 10 వరకు పట్టణంలో డ్రోన్ ద్వారా సర్వే చేయుటకు ప్రభుత్వం ఆదేశించిందని మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ తెలిపారు. డ్రోన్ సర్వే కు పట్టణ ప్రజలు సహకరించగలరని మున్సిపల్ కమిషనర్ మోహన్ కోరారు



### ఎన్టీపీసీ జిల్లా పరిషత్ హైస్కూల్ గ్రౌండ్ లో

## పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణలో ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్



గోదావరిఖని, జనవరి 28: (ప్రజా కలం ప్రతినిధి)

రామగుండం- ఎన్టీపీసీ ప్రభావిత ప్రాంతాలు కాశిపల్లి, మాతంగికాలనీ, ఎలుకలపల్లి, లక్ష్మీపురం, ఎలకలపల్లిగేట్, గుంటూరుపల్లి, కాశిపెల్లి, కుందనపల్లి, మల్యాలపల్లి, రాజాపురం, మేడిపల్లి, అన్నపూర్ణ కాలనీ, చల్లపల్లి, దుర్గపల్లి, గోలివాడ, మల్కాపురం, వీర్లపల్లి, రాణాపురం, కన్నాల, బాబులునాయక్ తండ, జంగాలపల్లి గ్రామాల ప్రజలు ఎన్టీపీసీతో అనేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఆయా గ్రామాల ప్రజల శ్రేయస్సు కోసం, వారి ఆరోగ్యం కోసం, అదేవిధంగా ఆయా గ్రామాల అభివృద్ధికి అవసరమైన సౌకర్యాల కల్పన గురించి ఎమ్మెల్యే మక్కన్ సింగ్ అధికారుల కు ఆయా గ్రామాల ప్రజలతో కలిసి అభిప్రాయాలను వెల్లడించారు. జిల్లాలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు రబ్బర్ స్టాంప్ గా వ్యవహరిస్తుందని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆరోపించారు. ప్రభావిత ప్రాంతాల అభివృద్ధిని ఎన్టిపిసి యజమాన్యం విస్మరిస్తుందని అన్నారు. స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు ప్రాధాన్యత... కల్పించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికుల నియామకాల విషయంలో అవినీతి జరుగుతుందని, కలెక్టర్ ద్వారా ఉద్యోగ నియామకాలు చేపట్టాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పేర్కొన్నారు. నీరు, నిధులు నియమాకాల విషయంలో ఎన్టీపిసి యజమాన్యం పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. ఎన్టిపిసి అధికారులు ప్రజల పట్ల మర్యాదగా వ్యవహరించాలని.. లేదంటే ఇబ్బందులకు గురిచేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రోడ్లు, చెరువులు, పట్టణ అభివృద్ధి పనులు, సిఎస్ఆర్ నిధులు ఖర్చు చేయాలని ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ తెలిపారు. ఎమ్మార్వో కార్యాలయం నుండి కమిషనర్ ఆఫ్ పోలీసు కార్యాలయం వరకు అసంపూర్తిగా ఉన్న సర్వీస్ రోడ్లను పూర్తి చేయాలన్నారు. ఎమ్మార్వో కార్యాలయం నుండి ఎన్టీపీసీ మెయిన్ గేట్ వరకు నిరుపయోగంగా ఉన్న 8 హైటెన్షన్ టవర్లను తొలగించాలన్నారు. పోలీస్ కమిషనర్ కార్యాలయం, సోలార్ ప్లాంట్ మధ్యలో ఉన్న ఖాళీ స్థలంలో ఒక్క అధునాతన స్టేడియం స్థానిక ప్రజల ఉపయోగార్థం నిర్మించాలని డిమాండ్ చేశారు. గోదావరిఖని, గోలివాడ సమ్మక్క జాతర జరిగే ప్రాంతాన్ని అభివృద్ధి చేసి దేవాదాయశాఖకు అప్పగించాలని పేర్కొన్నారు. ఎన్టీపీసీ పోలీసు స్టేషన్ నుండి ఎమ్మార్వో ఆఫీస్ మధ్యలో పెట్రోల్ బాంక్ నిర్మాణం కోసం 100%ఇ%100 మెగావాట్ల స్థలాన్ని కేటాయించాలని తెలిపారు. ఎన్టీపీసీ ప్రస్తుతం ఉన్న ప్లాంట్లలో, రాబోయే ప్లాంట్లలో స్కిల్డ్, సెమి-స్కిల్డ్, ఆన్-స్కిల్డ్ క్యాటగిరిలలో 100 శాతం స్థానిక నిరుద్యోగ యువతకు మాత్రమే ఉపాధి కల్పించాలన్నారు. కాలుష్యం భారిన పడుతున్న మాతంగి కాలనీ ఇళ్లను తరలించి వారికి పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులకు అన్ని వసతులతో కూడిన హాస్పిటల్ ను ఏర్పాటు చేసి వైద్య సౌకర్యాలు అందించాలి. కాంట్రాక్టు కార్మికులు, అవుట్ సోర్సింగ్ కార్మికుల కనీస వేతనాలు, అలవెన్స్‌లు పెంచాలని డిమాండ్ చేశారు. 360 కోట్ల రూపాయలు ప్రభావిత డివిజన్ లో గ్రామాలలో మౌలిక వసతుల అభివృద్ధి కొరకు కమ్యూనిటీ హాళ్లు, స్కూల్స్, రోడ్స్, డ్రైనేజీ, నిర్మాణం కోసం నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని కోరారు. సిఎస్ఆర్ నిధులు కేవలం రామగుండం నియోజకవర్గంలో మాత్రమే ఖర్చు చేయాలని సూచించారు. రామగుండం చెరువు పునరుద్ధరణ చేపట్టాలన్నారు. ఎన్టీపీసీ పోలీసు స్టేషన్ నుండి మార్కెట్ వరకు ఉన్న ఖాళీ స్థలంలో 100 షాప్ ల నిర్మాణం చేపట్టాలన్నారు. ప్రధాన డిమాండ్లను పరిశీలించి రామగుండం నియోజకవర్గంలో ఉన్న ఎన్టీపీసీ సంస్థ రామగుండం అభివృద్ధికి అండగా ఉండాలన్నారు. ఎన్టీపీసీ ప్రభావిత ప్రాంతాల ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రజా అభిప్రాయ సేకరణ జరుగుతున్న ప్రదేశం వద్దకు వెళ్లి తమ అభిప్రాయాలను తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, ఎన్టీపీసీ ప్రభావిత ప్రజలు, మేయర్ అనిల్ కుమార్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ కక్ష తోనే బీసీ యువకులపై అక్రమ కేసులు



మల్లాపూర్ జనవరి 28 ( ప్రజా కలం ప్రతినిధి)

జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన విలేకుల సమావేశంలో బీసీ జనసభ అధ్యక్షుడు రాజారాం యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీలను రాజకీయంగా అనగ దొక్కే కుట్ర తోనే బీసీలపై కాంగ్రెస్ నాయకుడు అక్రమ కేసులు పెట్టారని విమర్శించారు. బీసీల జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తి లేదని అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోక పోతే చలో మల్లాపూర్ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. రాజకీయ కక్షతోనే బీసీ యువకుల మీద అక్రమ కేసులు బనాయిస్తున్నారని , బీసీ యువకులను రాజకీయంగా అనగదొక్కే కుట్ర కాంగ్రెస్ పార్టీ చేస్తుందని విమర్శించారు మల్లాపూర్ మండల కేంద్రంలో జరిగిన గ్రామసభలు ప్రభుత్వ హామీలు అమలు పరచాలని ఇచ్చిన పథకాలు అమలు చేయడం లేదని అధికారులను ప్రశ్నించినందుకు బీసీ యువకుల పైన అక్రమంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు బీసీ కులానికి చెందిన బి ఆర్ఎస్ నాయకులపై అట్రాసిటీ కేసు పెట్టడాన్ని రాజారాం యాదవ్ తీవ్రంగా ఖండించారు. తక్షణమే బీసీ యువకుల పైన పెట్టిన అట్రాసిటీ కేసును ఉపసంహరించుకోకపోతే తీవ్ర పరిమాణాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టి జర్నలిస్టుల పోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణ, బీసీ జేఏసీ అధ్యక్షుడు ఉప్పల లింబాద్రి, విద్యార్థి నిరుద్యోగ సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు కొంపల్లి రాజు, గౌడ సంఘం నాయకులు రామా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సంబరాలు జరుపుకున్న ఎంఆర్పిఎస్ నాయకులు



మల్లాపూర్ జనవరి 28 ( ప్రజా కలం ప్రతినిధి)

కేంద్ర ప్రభుత్వం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ పురస్కారాన్ని ప్రకటించడంతో మల్లాపూర్ మండలం కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మాట్ల బుచ్చయ్య మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ అనేక సామాజిక ఉద్యమాలు నడిపి తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని, 1994లో ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని స్థాపించి ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ కొరకు పోరాటం చేశారని అన్నారు. 30 సంవత్సరాలుగా రాజకీయ జీవితంలో ఎన్నడూ పదవులను ఆశించకుండా ప్రజల వైపు నిలిచి అనేక సామాజిక ఉద్యమాలను నడిపారని అన్నారు. ఆయనకు పద్మశ్రీ అవార్డు ప్రకటించడం పట్ల మాదిగ సంఘాలు ఎమ్మార్పీఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మాట్ల బుచ్చయ్య మాదిగ, ఏఎంసి డైరెక్టర్ నూతిపల్లి రాజం,పెద్దిరెడ్డి లక్ష్మణ్, ఎర్ర రమేష్,మాట్ల సోమయ్య, నల్ల రాజేశ్వర్, మాట్ల శ్రీనివాస్, నల్ల లక్పతి, మాట్ల శేఖర్, ఆకుతోట రంజిత్, మాట్ల ఆంజనేయులు, కనక సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత యాదవ మహాసభ క్యాలెండర్ ఆవిష్కరించిన రాజారం యాదవ్



మల్లాపూర్ జనవరి 28 ( ప్రజా కలం ప్రతినిధి)

మల్లాపూర్ మండల కేంద్రంలోని వెంకటేశ్వర టెంపుల్ ఆవరణలో మండల యాదవుల సమక్షంలో అఖిల భారత యాదవ మహా సభ 2025 క్యాలెండర్ ను యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజారాం యాదవ్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదవ మహాసభ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ లక్కం మల్లేష్ యాదవ్, మండల అధ్యక్షులు సంఘ గంగరాజం, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు రెబ్బస్ రాజేందర్, బైరి రవికుమార్ తొట్ల రవి, పోతార్ల ప్రవీణ్ తొట్ల మహేందర్ కంటే నరసయ్య, సంపతి హరీష్, బైరి రాజకుమార్ సోకాని శ్రీను,సంఘ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## నేరెళ్ల హత్య కేసులో మరో వ్యక్తి రిమాండ్




ఎండపల్లి, ధర్మపురి జనవరి 28 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో గత నెల లో ఒక వ్యక్తిని చంపి కాల్చివేసిన సంఘటన కేసులో తేది 22.12.2024 రోజున నిందితులు నేరెళ్ల గోపాల్ అలియాస్ గోపాల్ రమేశ్ తండ్రి రమేష్ వయస్సు 30 సంవత్సరాలు కులం గౌడ్ గ్రామం కమలాపూర్ గ్రామం మరియు గండికోట శేఖర్ తండ్రి శ్రీనివాస్ వయస్సు 27 సంవత్సరాలు కులం వడ్డెర గ్రామం నేరెళ్ల వారిని కోర్ట్ లో ప్రవేశపెట్టి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపడం జరిగినది. అదే కేసు దర్యాప్తు లో భాగంగా నేరెళ్ళ గ్రామానికి చెందిన మెరుగు లస్మయ్య అలియాస్ లక్ష్మన్ తండ్రి నారాయణ కులం గౌడ గ్రామం నెరెళ్ళ అను అతడు కూడా కేసుకు సంబంధం ఉంది అని నిర్ధారణ కావడంతో అతడిని కూడా తేది 28.01.2025 మంగళవారం రోజున అదుపులోకి తీసుకొని అతడిని కూడా జ్యుడీషియల్ రిమాండ్ కు పంపడం జరిగిందని ధర్మపురి సిఐ ఏ రామ్ నరసింహారెడ్డి తెలిపారు.

## పాత పెన్షన్ విధానం తక్షణమే అమలుచేయాలి



గొల్లపెల్లి జనవరి 28 ప్రజాకలం ప్రతినిధి మండలంలోని వివిధ ఉద్యోగ ,ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. జిల్లా నాయకులు గొల్లపెల్లి మహేష్ గౌడ్ మాట్లాడుతూ ఇటీవల జనవరి 24న కేంద్ర ఆర్థిక శాఖ యూనిఫైడ్ పెన్షన్ విధానం యుపిఎస్ జారీచేసిన నోటిఫికేషన్ ను వ్యతిరేకిస్తూ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లోని వివిధ శాఖల ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లోను , కళాశాలల్లో తెలంగాణ రాష్ట్ర కంట్రీబ్యూటరీ పెన్షన్స్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో యు పి ఎస్ యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ ప్రతులు దగ్ధం చేసి నిరసన తెలిపారు. నో యుపిఎస్...నో సీపీఎస్....ఓన్లి ఒపీఎస్ అంటూ నినాదాలు చేశారు ఉద్యోగ ఉపాధ్యాయులకు కంట్రిబ్యూషన్ లేకుండా పెన్షన్ అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు అని సుప్రీంకోర్టు నకారా కేసును గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎస్ జిల్లా నాయకులు గొల్లపెల్లి మహేష్ గౌడ్,బొల్లం ఆంజనేయులు, బోయిని సురేష్,సత్యనారాయణ, సందీప్,శ్రీనివాస్,ఎస్ డి. అబిద్ తదితరులు పాల్గొన్నారు

## తాజుద్దీన్ బాబా మందిరంలో పుణ్యవచనం..



గోదావరిఖని, జనవరి 28: (ప్రజా కలం ప్రతినిధి) రామగుండం నగరపాలక సంస్థ 46వ డివిజన్ కాకతీయనగర్ లోని హజ్రత్ తాజుద్దీన్ బాబా మందిరంలో వైభవంగా (కూల్) పణ్యవచనం మంగళవారం నిర్వహించారు. హజ్రత్ తాజుద్దీన్ బాబా మందిరం (దర్బార్)లో బాబా జన్మదిన వేడుకలను దర్బార్ నిర్వాహకులు నారదాసు సతీష్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేడుకలను మూడు రోజులపాటు భక్తులతో కలిసి ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగానే దర్బార్ లో పుణ్యవచనం చేశారు. ఈ సందర్భంగా సతీష్ రావు మాట్లాడుతూ భజన బృందాలు ఆలపించిన పాటలు భక్తులను మైమరిపించాయని అన్నారు. వేడుకలను మూడు రోజుల పాటు భక్తులు, ఆయా పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, పలువురు మాజీ కార్పొరేటర్స్ దర్బార్ లో మొక్కులు చెల్లించుకున్నారన్నారు. భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి సహకరించిన ప్రతిఒక్కరికి నిర్వాహకులు సతీష్ రావు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉత్తమ అధికారి చిలుక శ్రీనివాస్ కు సన్మానం..

గోదావరిఖని, జనవరి 28: (ప్రజా కలం ప్రతినిధి) సింగరేణి ఆర్జీ-1 ఏరియా జీడీకే. 11వ గ్రూప్ ఏజెంట్ గా పనిచేస్తున్న చిలక శ్రీనివాస్ ను టీబీజీకేస్ సన్మానించారు.



ఈ మేరకు టీబీజీకేఎస్ 11వ గని పిట్ సెక్రటరీ వాసర్ల జోసెఫ్ ఆధ్వర్యంలో 11వ గని ఆవరణలో సన్మానం చేశారు. అనంతరం మాట్లాడుతూ కంపెనీ ఉత్పత్తి.. ఉత్పాదకలో ఆర్జీ-వన్ ఏరియాలో తనవంతు అహర్నిశలు కృషి చేస్తున్న వీరికి ఉత్తమ అధికారిగా ఎంపిక రావడం చాలా సంతోషమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరెన్నో మరింత ఉన్నత స్థానంలో ఉండి.. కంపెనీ పురాభివృద్ధికి పాటుపడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టీబీజీకేస్ జాయింట్ సెక్రటరీ చెల్పూరి సతీష్, కేంద్ర కమిటీ సభ్యులు మొదుంపల్లి రాజేశం, బ్రాంచ్ నాయకులు పల్లె సురేందర్, దాసమల్ల సందీప్, రేండ్ల రవి, చందుపట్ల రామకృష్ణ, పూసల నరేష్, సంతోష్, రవికిరణ్, కుమార్, మణిరాజ్, వెంకటేష్, శ్యామ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# త్రిష అంటేనే విజయం..!

**- పేరుకు తగ్గట్టే ఆటలో రాణింపు**
**- అండర్ -19 మహిళా క్రికెట్ వరల్డ్ కప్ పోటీల్లో రాణిస్తున్న గొంగడి త్రిషకు మంత్రి పొంగులేటి అభినందన**
**- ప్రపంచం గర్వించస్థాయికి ఎదగాలని ఆకాంక్ష**



ఖమ్మం జనవరి 28(ప్రజా కలం న్యూస్)

ఖమ్మం త్రిష అంటేనే అచ్చమైన తెలుగులో విజయమని అర్ధమని ఆ పేరుకు తగ్గట్టే అంతర్జాతీయ మహిళా క్రికెట్ పోటీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలానికి చెందిన గొంగడి త్రిష రాణిస్తోందని తెలంగాణ రెవెన్యూ,గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. మలేషియాలో జరుగుతున్న అండర్-19 మహిళా క్రికెట్ వరల్డ్ కప్ పోటీలకు ఎంపికై తొలి మ్యాచ్ లోనే అద్భుతమైన ప్రదర్శన చేసిందని పేర్కొన్నారు. ఇది తెలంగాణ రాష్ట్రానికే కాకుండా భారతదేశానికి కూడా గర్వకారణమని తెలిపారు. అటు బ్యాటింగ్ ఇటు బౌలింగ్ లోనూ రాణించి ఆల్ రౌండర్ ప్రతిభ కనబరిచిందని కొనియాడారు. ఇంకా అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి భవిష్యత్తులో అంతర్జాతీయ ప్రధాన మహిళా క్రికెట్ జట్టుకు ఎంపిక అవ్వాలని ఆకాంక్షిస్తున్నట్లు ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

# ఎంపీ వద్దిరాజు నిమ్స్ ఆస్పత్రికి ఎలక్ట్రిక్ బగ్గీ బహుకరణ




ఖమ్మం జనవరి 28(ప్రజా కలం న్యూస్)

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన దాతృత్వాన్ని మరోసారి చాటుకున్నారు.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ప్రముఖమైన,పెద్ద ఆస్పత్రి అయిన నిమ్స్ కు ప్రతినిత్యం రోగులు,వారి సహాయకులు, సందర్శకులు వేల సంఖ్యలో వస్తూ పోతూ ఉంటారు.వీరి సౌకర్యార్థం, సౌలభ్యం కోసం రవిచంద్ర తన ఎంపీ నిధుల నుంచి ఎలక్ట్రిక్ బగ్గీ అందజేశారు.దీనిని ఎంపీ వద్దిరాజు నిమ్స్ అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీ భాస్కర్ తో కలిసి మంగళవారం సాయంత్రం ప్రారంభించారు.ఎంపీ రవిచంద్ర కొబ్బరికాయ కొట్టి,ఆకు పచ్చజెండా ఊపి,రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి బగ్గీని నడిపారు.ఎంపీ వద్దిరాజు ఈ ఆస్పత్రికి గతంలో కూడా రెండు బగ్గీలను సమకూర్చారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్రను డాక్టర్ లక్ష్మీభాస్కర్, పీఆర్వోలు సత్యాగౌడ్, వరలక్ష్మీ,ఉషా తదితరులు శాలువాలతో సత్కరించి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ బగ్గీని ప్రారంభించిన సందర్భంగా ఎంపీ వద్దిరాజు, డాక్టర్ లక్ష్మీ భాస్కర్ లను యూత్ లీడర్ సూర్య విష్ణు శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీ వద్దిరాజు అనుచరులు బండి సంజీవ్,యాదా క్రాంతి,బండారి అనిల్, అభిమానులు వెంకట్ గౌడ్,పీ.శ్రీరామ్,జీ.అరుణ్,ఆస్పత్రి లేబర్ కాంట్రాక్ట్ సూపర్ వైజర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజం నిర్మించాలి

**- ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్**

పాలేరు జనవరి 28(ప్రజా కలం న్యూస్) ఎదులాపురంమంగళవారం మున్సిపాలిటీ,వరంగల్ క్రాస్ రోడ్ లో భూక్యా సురేష్ నాయక్ మాట్లాడుతూ



నాయకులు సమాజం పట్ల బాధ్యత రహితంగా నేటి యువత గంజాయి కి,మద్యానికి బానిసలు అవుతూ చెడు వ్యసనాలకు పాల్పడుతూ,మంచి భవిష్యత్తును నాశనం చేసుకుంటూ గంజాయి,మద్యం సేవిస్తూ బండ్లను అతివేగంగా నడుపుతూ ప్రాణాలు కోల్పోతున్నారు.యువత పై ఎన్నో ఆశలు పెట్టుకున్న కుటుంబాలకు తీరని శోకాన్ని మిగుల్చుతున్నారు.కావున యువత చదువు పట్ల,సమాజం పట్ల,మంచి భవిష్యత్తు పట్ల,క్రీడల పట్ల అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తూ చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా తల్లిదండ్రులు కూడా పిల్లల పై బాధ్యత వహిస్తూ క్రమశిక్షణ చర్యలు తీసుకునే విధంగా పోలీసు వ్యవస్థ కృషి చేయాలని కోరారు.తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీస్సుకున్నటువంటి డ్రగ్స్ మాఫీయాని కూకటి వెళ్ళు తో పికేయడం జరుగుతుందన్నారు.డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించే బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని అన్నారు.డ్రగ్స్ వినియోగం వ్యక్తిగత జీవితాన్ని,కుటుంబాన్ని,సమాజాన్ని నాశనం చేస్తుందన్నారు.డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కల్లు కంకనబద్ధులై నడుం బిగించాలని కోరారు.

## త్రిష అండర్ 19 క్రికెట్ మహిళా ప్రపంచ కప్ లో పాల్గొని, సెంచరీ కొట్టడం భద్రాచలం ప్రాంతానికే గర్వకారణం

**భద్రాద్రి నెహ్రూకప్ క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్స్ - త్రిష ప్రతిభకు అభినందన ర్యాలీ**

ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం జనవరి 28:

ఏజెన్సీ భద్రాచలం ప్రాంతానికి చెందిన గొంగడి.త్రిష అండర్ 19 క్రికెట్ మహిళా ప్రపంచ కప్ లో సెంచరీ కొట్టడం భద్రాచలం ప్రాంతానికే గర్వకారణం అనీ భద్రాద్రి నెహ్రూకప్ క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్స్ ఒక ప్రకటనలో తెలియజేసారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అండర్ 19 మహిళా ప్రపంచకప్ లో భద్రాచలం పట్టణానికి చెందిన గొంగడి త్రిష D/O రామిరెడ్డి మహిళా టి20 వరల్డ్ కప్ చరిత్రలో తొలి సెంచరీ చేసి వరల్డ్ రికార్డు నెలకొల్పింది,నెహ్రూ కప్ క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్స్ ఆధ్వర్యంలో భద్రాచలంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో పట్టణ ప్రజలు,పట్టణ రాజకీయ ప్రముఖులు, పెద్దలు,వివిధ వ్యాపార వర్గాల వారు, వివిధ రాజకీయ పార్టీల నేతలు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు, వివిధ ప్రభుత్వ ఉద్యోగులు, క్రికెటర్స్, క్రికెట్ అభిమానులు, ఇతర అన్ని వర్గాల ప్రజలు హాజరయ్యారు.

# గద్దర్ ను విమర్శించడం తెలంగాణ ఉద్యమాన్ని కించపర్చడమే

**- గద్దర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు బండి సంజయ్ భేషరతుగా క్షమాపణ చెప్పాలి**
**ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి**




ప్రజాకలం ప్రతినిధి అశ్వాపురం జనవరి 28:

అశ్వాపురం మండలం, నిన్న కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రజా యుద్ధ నౌక గద్దర్ ను అవమానించేలా అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఆ వ్యాఖ్యలను బండి సంజయ్ వెనక్కి తీసుకుని భేషరతుగా క్షమాపణ చెప్పాలని, అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) జిల్లా సహాయ కార్యదర్శి, ఈనపల్లి పవన్ సాయి, డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ అశ్వాపురం మండల ముఖ్య కార్యకర్తల సమావేశం లో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాహిత్య కళారూపం ద్వారా తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రియాశీలకంగా ప్రజలను చైతన్య పరుస్తూ పోరాడిన యుద్ధ నౌక గద్దర్ పై అర్థరహితంగా బండి సంజయ్ మాట్లాడటం సిగ్గు చేటు అన్నారు. బీజేపీ నేతలను హత్య చేయించిన గద్దర్ కు అవార్డ్ ఇవ్వాలా అంటూ నిరాధార ఆరోపణలు చేస్తూ మీడియా సాక్షిగా మాట్లాడిన సంజయ్ కేంద్ర మంత్రిగా ఉంటూ అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారన్నారు. బీజేపీ చరిత్ర దేశ ప్రజలకు స్పష్టంగా తెలుసని గాంధీని చంపిన గాడ్సేది బీజేపీ ఆర్ఎస్ఎస్ కాదా అని వారు ప్రశ్నించారు. వాస్తవానికి బీజేపీ ది హత్యారాజకీయాల చరిత్ర అని వారు ఎద్దేవా చేశారు.దేశంలో హిందూత్వం పేరుతో అణగారిన వర్గాల ప్రజలను గుజరాత్, ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రాలలో మారణహోమం చేసిన బీజేపీ ఈ దేశానికి ప్రమాదమని వారు ఉద్ఘాటించారు.దేశ స్వాతంత్ర్యం లో బీజేపీ పాత్రే లేదని, దేశంలో జరిగిన ఏ పోరాటంలో బీజేపీ పాత్ర లేకున్నా చరిత్రను వక్రీకరించడంలో బీజేపీ నీచ రాజకీయాలు చేస్తూ దేశంలో మత అజెండాను అవలంభిస్తున్నారని అన్నారు. అందుకే బండి సంజయ్ బహిరంగంగా వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని లేనిపక్షంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పినపాక నియోజకవర్గ కార్యదర్శి అక్కెనపల్లి నాగేంద్రబాబు, కళ్యాణ్, సురేష్, రమేష్, రాజు, రఘు, తదితరులు పాల్గొన్నారు...

# తాటికొండ రాజయ్య నోరు అదుపులో పెట్టుకో..

**- భద్రాచలం నియోజకవర్గం టిపిసిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్**

ప్రజాకలం ప్రతినిధి చర్ల జనవరి 28:

మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం , రాష్ట్ర మంత్రుల మీద నోటికొచ్చింది మాట్లాడటంపై భద్రాచలం నియోజకవర్గం టిపిసిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్ తీవ్రంగా ఖండించారు.



మీ ప్రభుత్వం వున్న 10 సంవత్సరాలలో ఎప్పుడైనా ఒక్క తెల్ల రేషన్ కార్డు అయినా ఇచ్చారా.. కనీసం గ్రామసభలు నిర్వహించారా.. ప్రజల్లో మీపై వస్తున్న వ్యతిరేకతకు తట్టుకోలేక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై మంత్రులపై మీరు ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ కి వినయ విధేయుడు అయిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్క, ఆయన సతీమణి పై మీరు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఆ వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలి లేనిచో మీకు తగిన బుద్ధి చెబుతాము. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పరచిన నాటినుండి రాష్ట్రంలో మేనిఫెస్టో లో ప్రవేశపెట్టిన పథకాలన్నీ ఒక్కొక్కటిగా ప్రవేశ పెడుతున్నది, ఈ విషయాన్ని జీర్ణించుకోలేని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ వారి స్వలాభాలకోసం గ్రామ సభల్లో ప్రజలను రెచ్చగొట్టేలా చేశారు.ఇప్పటికైనా మీరు మీ పద్ధతిని మార్చుకోక పోతే గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును మళ్ళీ ప్రజలు ఇస్తారని తెలిపారు. మా ప్రభుత్వాన్ని నిందించే అర్హత బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు లేదని పగలు బిఆర్ఎస్ రాత్రి కాంగ్రెస్ పార్టీ అని చెప్పుకొని తిరిగే బిఆర్ఎన్ నాయకులారా! మీకు మా ప్రభుత్వాన్ని నిందించే అర్హత లేదు అని మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని, ప్రభుత్వానికి, మంత్రులకు,భట్టి గారికి మరియు భట్టి గారి సతీమణి గారికి క్షమాపణలు చెప్పాలని టిపిసిసి సభ్యులు నల్లమలుపు. దుర్గా ప్రసాద్ డిమాండ్ చేశారు.

# భారతీయ జనతా పార్టీ ఎటపాక మండల అధ్యక్షుల ఎన్నిక

ప్రజాకలం ప్రతినిధి ఎటపాక జనవరి 28:



భారతీయ జనతా పార్టీ ఎటపాక మండల పార్టీ ముఖ్య సమావేశం క్రియాశీల కార్యకర్తల సమావేశం మంగళవారం నాడు సీనియర్ నాయకురాలు గంధం జయమ్మ అధ్యక్షతన చోడవరం గ్రామంలో పార్టీ ఎన్నికల పరిశీలకులు అయిన నోముల రామారావు పాయ వెంకయ్య సమక్షంలో జరిగింది. ఈ సందర్భంగా ఎటపాక మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షునిగా మోదుగు పెరమయ్య పేరును సహాయకులు బోల్ల ప్రసాద్,దుద్దుకూరి ఉమా శంకర్, ప్రతిపాదించగా పాల్గొన్న క్రియాశీలక నాయకులు ఏకగ్రీవంగా మోదుగు పెరమయ్యను ఎటపాక మండలం బీజేపీ పార్టీ నూతన అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా పార్టీ ముఖ్య నాయకులు ఏ ఆర్ ఓ నోముల రామారావు మండల ఇన్చార్జి పాయం వెంకయ్య ప్రసంగిస్తూ మండలంలో బిజెపి అపూర్వ ఆదరణ లభిస్తుందని ఎన్నికల్లో ఓటు రూపంలో కుటమికి భారీ ఓట్లు వచ్చాయి అని అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ పథకాలు ప్రజల వద్దకు తీసుకొని వెళ్లి పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని పోలవరం నిర్వాసితులకు కోసం కేంద్రం ఇచ్చిన నిధులు దుర్వినియోగం కాకుండా బిజెపి కార్యకర్తలు దృష్టి పెట్టాలని కోరారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు మోదుగు.పెరమయ్య మాట్లాడుతూ మరోసారి నన్ను మండల అధ్యక్షులు ఎన్నుకున్నందుకు మండల నాయకులకు జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలియజేస్తూ పార్టీ మరోసారి నాకు బాధ్యత ఇచ్చినందుకు పార్టీ బలోపేతం కోసం అందరిని కలుపుకుపోతూ పార్టీ ఒలోపేతానికి కృషి చేస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బోల్ల ప్రసాద్ దుద్దుకూరి ఉమాశంకర్ పేరాల రాజు కొట్టే రాంబాబు చిరు నోముల రాజేష్ మేడిపల్లి కృష్ణ సూదిపాక రామకృష్ణ సూదిపాక శ్రీను విద్యాసాగర్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా మహిళా మార్ట్ ఏర్పాటు ఉండాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ - మహిళా మార్ట్ ప్రత్యేకత చాటే విధంగా ఏర్పాట్లు చేయాలి**
**- సీక్వెల్ రోడ్డులోని మహిళా మార్ట్ ఏర్పాటు చేయు భవనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం జనవరి 28(ప్రజా కలం న్యూస్)

మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా మహిళా మార్ట్ ఏర్పాటు ఉండాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సీక్వెల్ రోడ్డులో మహిళా మార్ట్ ఏర్పాటు చేయు భవనాన్ని పరిశీలించి, చేయవలసిన ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజ మ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘాల సమన్వయంతో గ్రామీణ మహిళా ఉత్పత్తులు అమ్మేందుకు వీలుగా మహిళా మార్ట్ ను ఖమ్మంలో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లా బ్రాండింగ్ వచ్చేలా లోగో, స్టిక్కరింగ్ డిజైన్ తయారు చేయాలని, మహిళా మార్ట్ ప్రత్యేకత తెలిసే విధంగా భవనానికి పెయింటింగ్స్ వేయించాలని, అమ్మే ఉత్పత్తుల వివరాలు, తయారి విధానం, అమ్మే మహిళ స్టోరీని డాక్యుమెంట్ చేస్తూ ఫ్లెక్సీ రూపంలో ప్రొడక్ట్ ప్రక్కన ప్రదర్శించే విధంగా చూడాలన్నారు. ప్రైవేట్ షాపింగ్ మాల్స్ లో అనుసరిస్తున్న మోడల్ లను పరిశీలించి మహిళ మార్ట్ ప్రత్యేకతగా ఉండేలా మార్ట్ లోపల ఫర్నిచర్, ఇతర ఏర్పాట్లు ఉండాలని అన్నారు. ఖమ్మం జిల్లాలోని స్వశక్తి మహిళా సంఘాల ద్వారా తయారు చేయబడే వస్తువులకు మంచి మార్కెటింగ్ మన మహిళా మార్ట్ ద్వారా అందించి అధిక ఆదాయం సంపాదించాలని అన్నారు. ఫిబ్రవరి 3వ వారంలోగా మహిళా మార్ట్ గ్రౌండ్ అయ్యే విధంగా మన కార్యాచరణ ఉండాలని కలెక్టర్ తెలిపారు. మహిళా మార్ట్ గ్రౌండ్ అయిన తరువాత మహిళా సంఘాలు వ్యాపార దృక్పథంతో లాభాలు వచ్చే విధంగా నడపాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా లాభదాయకంగా నడిచే యూనిట్లపై ప్రచారం కల్పించాలని అన్నారు. మహిళా మార్ట్ మహిళా సంఘాల ద్వారా తయారు చేసే పదార్థాలకు బ్రాండింగ్ కలిగించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి వస్తువుపై మేడ్ ఇన్ ఖమ్మం స్టిక్కరింగ్ ఉండాలని, పదార్ధాల బ్రాండింగ్ పెంచేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, ఇంచార్జ్ ఎస్సీ కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు, డిపిఎం దర్గయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లక్షడప్పులు వేల గొంతులు సభను జయప్రదం చేయండి




పాలేరు జనవరి 28(ప్రజా కలం న్యూస్)

ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7 న హైదరాబాద్ లో నిర్వహించనున్న లక్ష డప్పులు వేల గొంతుల సభను జయప్రదం చేయాలని ఎంజేఎఫ్ (మాదిగ జర్నలిస్టుల ఫోరం)జాతీయ సలహాదారుడు జి.దేవేందర్ పిలుపునిచ్చారు.ఖమ్మం రూరల్ మండలంలోని అమ్మ ఫంక్షన్ హాల్ లో ఎంజేఎఫ్ పాలేరు డివిజన్ అధ్యక్షుడు మట్టే దేవేందర్ అధ్యక్షతన మంగళవారం సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరైన ఎంజేఎఫ్ రాష్ట్ర నాయకులు ఆవుల రామారావు,జిల్లా అధ్యక్షులు చేరుకుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ వ్యవస్థాపక అధ్యక్షులు,పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ప్రతి గ్రామం,వాడ నుండి ప్రతి ఒక్కరూ డప్పు చేత బట్టి సభకు కదలాలన్నారు.ముప్పై ఏళ్ల వర్గీకరణ కల నెరవేరే సమయంలో ప్రత మాదిగ బిడ్డ లక్ష డప్పులు-వేల గొంతుల సభకి భారీగా హాజరు కావాలని కోరారు.అనంతరం కార్యక్రమం కార్యాచరణ రూపొందించారు.ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర నాయకులు గుద్దేటి రమేశ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్డీ.కర్ణ,జిల్లా సభ్యులు ఎం.నాగరాజు,సహాయక కార్యదర్శి బార్గవ్,పాలేరు ప్రధాన కార్యదర్శి పోలెపొంగు నాగరాజు,వడ్లమూడి వెంకటేశ్వర్లు,ఇరుగు శ్రీను,సైదులు,వీరకుమార్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభోత్సవానికి సిద్ధంగా పెద్ద శంకరం పేట ప్రియాంక కాలనీ పోచమ్మ దేవాలయం

**- ఈనెల 30,31.వ తేదీలలో ప్రతిష్టాపన ఉత్సవ కార్యక్రమాలు**
**- సర్వాంగ సుందరంగా ఆలయం ముస్తాబు**





పెద్ద శంకరంపేట జనవరి 28(ప్రజా కలం న్యూస్)

పెద్ద శంకరంపేట కేంద్రంలోని ప్రియాంక కాలనీలో ఈనెల 31న జరుగునున్న పోచమ్మ దేవాలయం ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి ప్రియాంక కాలనీ కమిటీ విద్యుత్ దీప కాంతులతో నూతన ఆలయాన్ని సర్వాంగ సుందరంగా సిద్ధం చేశారు.. గత కొన్ని నెలలుగా ప్రియాంక కాలనీ కమిటీ ఆధ్వర్యంలో దాతల ద్వారా విరాళాలను సేకరించి వేగవంతంగా ఆలయ నిర్మాణానికి పూనుకున్నారు.. నిర్మాణం పూర్తవడంతో ఈ నెల 30 నుండి వేద పండితుల ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు జరగనున్నాయి.. ఈనెల 30 నుండి గణపతి పూజ.. ..పుణ్యాహచనము ..వరుణ పూజ.. అఖండ దీపారాధన నవగ్రహ పూజ.. చతు షష్టి వాస్తు.. క్షేత్రపాలక సర్వశోభద్ర మండల దేవత పూజలు అగ్ని ప్రతిష్టాపన లాంటి కార్యక్రమాలు నిర్వహించనున్నారని.. 31వ తేదీ శుక్రవారం నాడు యంత్ర ప్రతిష్టాపన అమ్మవారి విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన జరుగునని ఆలయ కమిటీ తెలిపింది.. 31 నాడు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరుగును అని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు.

# శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం కార్యక్రమాలు పైన విచారణ చేపట్టాలి

**ఎమ్మార్వో కి వినతి పత్రం**

పాలేరు జనవరి 28(ప్రజా కలం న్యూస్)

కూసుమంచి మండల కేంద్రంలోని గత సంవత్సరం నవంబర్ నెలలో జరిగిన కార్తీక పౌర్ణమి వేడుకలో ఆలయం నకు భక్తులు సమర్పించిన కానుకలు పైన విచారణ చేపట్టాలి అని సోమవారం రోజున స్థానిక కూసుమంచి మండల కేంద్రంలోని ప్రజావాణి కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీ కరుణ వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ముఖ్యంగా గత సంవత్సరం నవంబర్ నెలలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక పౌర్ణమి వేడుకలో దేవాదాయ శాఖ నియమ నిబంధనలు కు విరుద్ధంగా, భక్తుల నుండి డబ్బులు స్వీకరించటం జరిగినది. డబ్బులు స్వీకరణలో ఎటువంటి నిబంధనలు పాటించకుండా ఒక వ్యక్తిగత పుస్తకంలో వివరాలు నమోదు చేసి, ఒక సంచిలో వేయడం జరిగినది.

ఇట్టి కార్యక్రమం లో భక్తుల నుండి స్వీకరించిన కానుకలు పైన విచారణ చేపట్టాలి అని కోరటం జరిగింది. అంతేగాక కార్తీక పౌర్ణమి వేడుకలు రెండు రోజులు అనంతరం దేవస్థానం ఆదాయం లెక్కించారు. కాని ఆ సమాచారం ను స్థానిక ప్రజలకు, భక్తులకు మరియు మీడియా ప్రతినిధులకు ఇవ్వలేదు అని , దీనిపైన విచారణ చేపట్టాలి అని కోరటం జరిగింది. ఆదే విధంగా హుండీ లెక్కింపు కార్యక్రమం లో సీసీ పుటేజి మరియు విడియో రికార్డింగ్ ను బయట పెట్టాలి అని చెప్పటం జరిగింది. గతంలో స్క్రాప్ వినియోగం పై విచారణ చేపట్టాలి అని కోరటం జరిగింది. దీనిపై స్పందించిన మరో ఎమ్మార్వో కరుణ శ్రీ త్వరలో విచారణ చేపట్టి వివరాలు అందిస్తాము అని తెలిపారు.




## ఆత్మ కమిటీ చైర్మన్ గా కర్నాటి కోటి



మధిర జనవరి 28( ప్రజాకలం న్యూస్) మధిర నియోజకవర్గానికి సంబంధించి ఆత్మ కమిటీ చైర్మన్ గా బోనకల్ మండలం రాయన్నపేట గ్రామానికి చెందిన కర్నాటి రామకోటేశ్వరరావు అలియాస్ కోటిని నియమించారు. ఆయన ప్రస్తుతం కలకోట సొసైటీ అధ్యక్షులుగా పనిచేస్తున్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు ముఖ్య అనుచరుడిగా ఉన్న కర్నాటి కోటికి ఈ పదవి దక్కింది. మధిర మండలానికి చెందిన ఆత్మ కమిటీ మెంబర్లు నిడమానూరు వంశీకృష్ణ దారా బాలరాజు దుంప వెంకటేశ్వర రెడ్డి ఆదిమూలం శ్రీనివాస్ మైలవరపు శ్రీలక్ష్మి అల్లాడి గోపాలరావు వీరిని కమిటీ మెంబర్లుగా డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క నియమించినట్లు సమాచారం.

## పభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి సౌత్ గ్లాస్ యజమాని శైలేష్ కుమార్ అగర్వాల్ విరాళంగా11.00 లక్షల రూపాయల చెక్కును ఎంఎల్ఏ వీర్లపల్లి శంకర్ కి అందజేత

షాద్ నగర్ జనవరి 28( ప్రజాకలం న్యూస్) షాద్ నగర్ పట్టణ ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి



శంకర్.ఆయన పిలుపుతో పలువురు దాతలు స్పందిస్తు. ఈ నేపద్యంలో ఫరూఖ్ నగర్ మండల పరిదిలోని చింత గూడ గ్రామంలోని సౌత్ గ్లాస్ ప్రైవేట్ కంపెనీ యజమాని శైలేష్ కుమార్ అగర్వాల్ నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ కళాశాలకు గాను 11 లక్షల రూపాయలు విరాళం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఈ ప్రాంతంలో విద్య అభివృద్ధికై సహకరిస్తున్న దాతల సహకారం మరువలేనిది అని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ను అందించడం కోసం తన వంతు ప్రయత్నంగా జూనియర్ కళాశాల నిర్మాణానికి శ్రీకారం చుట్టానని పేర్కొన్నారు. నియోజకవర్గంలో విద్య,వైద్యానికి పెద్ద పీట వేస్తానని తెలిపారు. అనంతరం శైలేష్ కుమార్ అగర్వాల్ ను సన్మానించారు. కార్యక్రమంలో అగ్గనూర్ బస్వ,శ్రీకాంత్ రెడ్డి, ,శేఖర్ గౌడ్,గిరి గౌడ్ తుపాకుల శేఖర్, శ్రీహరి,సీత రాములు తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రిలో క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామికి ఆకు పూజ

యాదగిరిగుట్ట, జనవరి 28 ( ప్రజా కలం ప్రతినిధి )

యాదాద్రి: యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహస్వామి క్షేత్రంలో ఆలయ క్షేత్రపాలకుడైన శ్రీ ఆంజనేయస్వామికి విశేషంగా ఆకుపూజను అర్చకులు వినయ్



కుమారాచార్యులు నిర్వహించారు. మంగళవారం శ్రీ ఆంజనేయస్వామికి విశేషమైన రోజు కావడంతో ఉదయం శ్రీఅంజనేయస్వామి వారికి సింధూర క్షేపనం నిర్వహించి లక్ష తమలపాకులతో నాగవల్లి దళార్చన జరిపి శాస్రోక్తంగా ఆకుపూజను నిర్వహించారు. పాతగుట్ట పుష్కరిణి వద్ద గల ఆలయంలో ఆకుపూజను నిర్వహించగా భక్తులు పాల్గొని దర్శించుకున్నారు. శ్రీలక్ష్మీనరసింహుని దర్శనార్థం వచ్చిన భక్తులు యాదాద్రి క్షేత్రములో నిర్వహించిన నిత్యపూజలు సుప్రభాతం,అర్చన, అభిషేకం, సుదర్శన నారసింహ హెూమం, నిత్యకల్యాణం, పుష్పార్చన, జోడి సేవ తదితర పూజలలో భక్తులు పాల్గొని శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు.

## ఘనంగా మాస శివరాత్రి పూజలు

శామీర్ పేట / జనవరి 28 ( ప్రజా కలం ప్రతినిధి ) :

ఘనంగా మాస శివరాత్రి పూజలను నిర్వహించారు. సోమవారం రాత్రి



మండల కేంద్రం శామీర్ పేట శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో (శివాలయం) ఆలయ ప్రధాన అర్చకులు గడియారం మురళీధర్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి రుద్రాభిషేకం, అర్చన, హారతి, మంత్రపుష్పం నిర్వహించారు. శామీర్ పేటకు చెందిన భజన మండలి సభ్యులు భక్తి గీతాలు ఆలపించారు. భక్తుల సహకారంతో అన్నదానం చేపట్టగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.

## మతిస్థిమితం లేని వ్యక్తి అదృశ్యం కేసు నమోదు

ఎల్లారెడ్డి జనవరి 28 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని లింగారెడ్డిపేట గ్రామానికి చెందిన బేగరి పౌలవ్వ భర్త షేక్ అహ్మద్ (47) అనే



వ్యక్తి అదృశ్యమైనట్లు పోలీసులు తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించి ఎస్ఐ మహేష్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. షేక్ అహ్మద్ ఎల్లారెడ్డి లో మటన్ వ్యాపారం చేస్తూ జీవించేవాడు. కాగా అతనికి గత 5 సంవత్సరాలుగా మానసిక పరిస్థితి బాగాలేక పిచ్చిపిచ్చిగా ప్రవర్తిస్తున్నాడు. ఈ క్రమంలో ఈ నెల 24వ తేదీన ఉదయం 11 గంటలకు ఇంటి నుండి వెళ్లి తిరిగి రాలేదని కుటుంబ సభ్యులు తెలిపారు. అతని కోసం చుట్టుపక్కల ఎంత గాలించిన ఆచూకీ లభించకపోవడంతో అతని భార్య పౌలవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అతడి ఆచూకీ ఎవరికైనా తెలిస్తే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై కోరారు.

# కొరిపల్లి శ్రీనివాస్ కు డాక్టరేట్

### - వేద సంహిత మెమోరియల్ ట్రస్ట్" ద్వారా చేసిన సేవలకు న్యూ లైఫ్ థియోలాజికల్ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ ప్రధానం

ఖమ్మం జనవరి 28(ప్రజా కలం న్యూస్)

హైదరాబాద్లోని రవీంద్రభారతిలో సోమవారం సాయంత్రం డాక్టరేట్ ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. “వేద సంహిత మెమోరియల్ ట్రస్ట్” ద్వారా చేసిన సేవలకు గాను గుర్తింపునిచ్చి న్యూ లైఫ్ థియోలాజికల్ యూనివర్సిటీ ఫౌండర్ బిషప్ పాలంగి జోసెఫ్ వారి ద్వారా కొరిపల్లి శ్రీనివాస్ కు డాక్టరేట్ ను ప్రధానం చేసినారు. కొరిపల్లి శ్రీనివాస్ ఖమ్మం జిల్లా, కామేపల్లి మండలం, పాతలింగాల గ్రామానికి చెందిన కొరిపల్లి వెంకయ్య, వెంకటమ్మల 13వ సంతానంగా జన్మించారు. చదువుల నిమిత్తం ఖమ్మం వెళ్లి స్థిరపడి, జహీర్ పుర గుట్టలబజార్ ప్రాంతంలో నివాసం ఉంటున్నారు. కొరిపల్లి శ్రీనివాస్ కు ముగ్గురు సంతానం. ఇద్దరు ఆడపిల్లలు ఒక బాబు. రెండవ సంతానం కూతురు వేద సంహిత ఐదు సంవత్సరాల క్రితం మరణించినారు. ప్రేమగా పెంచుకున్న కూతురు చనిపోవడంతో ఆమె పేరు మీద సహాయం చేయాలని “వేద సంహిత మెమోరియల్ ట్రస్ట్” ఏర్పాటుచేసి ఆ ట్రస్టు ద్వారా చేసిన సేవలకు గాను గుర్తింపునిచ్చి “న్యూలైఫ్ థియలాజికల్ యూనివర్సిటీ” నుండి “యూనివర్సిటీ ఫౌండర్




బిషప్ పాలంగి జోసెఫ్” ద్వారా కొరిపల్లి శ్రీనివాస్ కు డాక్టరేట్ ను ప్రధానం చేసినారు. డాక్టరేట్ ప్రధానం చేసిన బిషప్ పాలంగి జోసెఫ్ వారికి శ్రీనివాస్ దన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కొరిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ. డాక్టరేట్ ప్రధానంతో మరింత సేవలు చేయుటకు బాధ్యతను పెంచిందన్నారు. కొరిపల్లి వెంకయ్య, వెంకటమ్మ, వేద సంహిత (కెవివివి) మెమోరియల్ ట్రస్టు ద్వారా వారి జ్ఞాపకార్థంగా సేవ చేయటం, తద్వారా మంచి గుర్తింపురావడం చాలా అదృష్టంగా భావిస్తున్నానన్నారు.

# 40 ఏళ్లకు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం....

తుర్కపల్లి, జనవరి 28(ప్రజా కలం ప్రతినిధి)

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1984- 85 సంవత్సర 10వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు మంగళవారం ఔషపూర్ గ్రామంలోని ట్రాలీ రిసార్ట్స్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు .ఈ సందర్భంగా తమకు చదువు చెప్పిన




ఉపాధ్యాయులు నరసింహారెడ్డి, లింగయ్య, రాజయ్య లను ఘనంగా సన్మానించారు. 40 సంవత్సరాల తర్వాత గుర్తుపెట్టుకుని ఉపాధ్యాయులను పిలిచి ఆత్మీయ సమ్మేళనం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ఉపాధ్యాయులు అన్నారు .పూర్వ విద్యార్థులు ఒకరినొకరు పరిచయ సభ ఏర్పాటు చేసుకొని తాము చదువుకున్న నాటి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు . ఈ కార్యక్రమంలో తొలిచుక్క కుమారస్వామి పలుగుల రవీందర్ ,తడక లక్ష్మణ్, కూరెల్ల లక్ష్మీనారాయణ, కుకుటపు అశోక్, సముద్రాల నరసయ్య, పలుగుల రామ్మోహన్ ,నమిలే కేదారి, తడక నాగరాజు, పోతరాజు శంకర్ ,తొలిచుక్క వెంకట నరసయ్య ,మెరుగు పద్మ, తాడెం యశోద ,కుకుటపు లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

# కామిడి వీరారెడ్డి 22వ వర్ధంతి



మూడు చింతలపల్లి / జనవరి 28 (ప్రజా కలం ప్రతినిధి ):

తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుడు కామిడి వీరారెడ్డి 22వ వర్ధంతి సందర్భంగా కామిడి కుటుంబ సభ్యుల ఆద్వర్యంలో ఎస్ఎల్ఎంఎస్ హాస్పటల్ వారు ఉచిత వైద్య శిభిరం, రక్తదాన శిబిరం నిర్వహించారు. అంతకు ముందు గ్రామంలోని వీరారెడ్డి విగ్రహానికి నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మూడు చింతలపల్లి మండలం కేశవరం గ్రామంలోని శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి కళాశాల 24వ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ వేడుకల్లో మల్కాజ్ గిరి ఎంపి ఈటల రాజేందర్ సతీమణి ఈటల జమున పాల్గొని వీరరెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అదేవిదంగా కామిడి వీరారెడ్డి పై సిద్ధగౌని సుదర్శన్ రాసిన బుక్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ..... గ్రామానికి వీరారెడ్డి చేసిన సేవలను నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి కళాశాల చైర్మన్ కామిడి మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ జాం రవి, వంగ లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీటీసీ నాగరాజ్, మాజీ వార్డు సభ్యులు ర్యకాల రాజేంద్ర ప్రసాద్ గౌడ్, నాయకులు మురళి గౌడ్, చెక్కల నర్సింలు, మురళి గౌడ్, వైద్యులు సర్ప రాజ్ ఖాన్, దివ్య రెడ్డి, వేణుగోపాల్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## స్టాంప్ పేపర్ లు లేక విద్యార్థుల అవస్థలు

### వైట్ పేపర్ పై ఫ్రకింగ్ చేసిన మీ సేవా, కళాశాలలో స్వీకరించాలి:కోలా రవీందర్ ముదిరాజ్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

స్టాంప్ పేపర్లు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థుల ఫీజు మాఫీ కొరకై 20 రూపాయల స్టాంప్ పేపర్ పై డిక్లరేషన్ ఇవ్వాలని ప్రభుత్వ ఉ



త్తర్వులు ఉంది. ఎస్ఆర్ఓ (రిజిస్ట్రేషన్) ఆఫీసులో స్టాక్ లేక ఇబ్బందులకు పడుతూ విద్యార్థులు కార్యాలయ చుట్టూ సమయం వృథా చేసుకుంటున్నారు. తిరుగని ఆఫీస్ లేదు డిస్ట్రిక్ట్ రిజిస్టర్ ఈ సమస్యపై త్వరగా స్టాకును అన్ని రిజిస్టర్ కార్యాలయాలకు అందించాలని కొన్ని మీసేవ కేంద్రాలు కాలేజీలు 100 రూపాయల స్టాంప్ పేపర్ పై డిక్లరేషన్ ఇస్తే చెల్లవని విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారు. ప్రజల ఇబ్బందిని గుర్తించి త్వరగా స్టాకును అందిస్తారని 20 రూపాయల స్టాంప్ పేపర్ దొరకనప్పుడు 50 రూపాయలపైన గాని 100 రూపాయల పైన గాని వైట్ పేపర్ పై ఫ్రాకింగ్ 20 రూపాయల స్టాంపింగ్ చేయించిన మీసేవ వారు కళాశాలలో స్వీకరించాలని సంబంధిత విద్యాశాఖకు కాలేజీలకు ప్రభుత్వం, కలెక్టర్ ఉత్తర్వులు ఇవ్వాలని విద్యార్థులు కోరుతున్నారు. విద్యార్థులను ఇబ్బందుల గురి చేయవద్దని సామాజిక కార్యకర్త కోలా రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో స్టాంప్ పేపర్స్ స్టాక్ పెట్టాలని కోరారు. విద్యార్థులు సమయం వృథా చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రధానోపాధ్యాయుడు షఫీయొద్దీన్ సేవలు మరువలేనివి

### - పదవీ విరమణ సభలో ఎల్లారెడ్డి ఎంఈఓ ఏవీఎం వెంకటేశం



ఎల్లారెడ్డి జనవరి 28 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని ఉర్దూ మీడియం పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తూ పదవీ విరమణ పొందిన మహమ్మద్ షఫీయొద్దీన్ సేవలు మరువలేనివని మండల విద్యాధికారి ఏవీఎం వెంకటేశం అన్నారు. మంగళవారం పట్టణంలోని బాలాగౌడ్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన పదవీ విరమణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.

ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ అనేది తప్పనిసరి అని అన్నారు. కానీ పని చేసినన్ని రోజులు విద్యార్థులకు మంచి విద్యాబోధన చేయాలన్నారు. పనిచేసిన ప్రతిచోట అందరి మన్ననలు పొందే ఇలా పని చేయాలని సూచించారు. షఫీయొద్దీన్ విద్యార్థులకు అమూల్యమైన విద్యాబోధన చేసిన మంచి ఉపాధ్యాయు డు అన్నారు. అనంతరం పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, పిఆర్టియు నాయకులు మాట్లాడుతూ పదవీ విరమణ పొందుతున్న షఫీయొద్దీన్ తన సర్వీస్ కాలంలో విద్యార్థులకు అందించిన సేవలను కొనియాడారు. అనంతరం అతడిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అంతకు ముందు పలువురు విద్యార్థులు, చిన్నారులు సాంస్కృతిక గీతాలకు నృత్యం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, ఏఎంసీ మాజీ చైర్మన్ వెంకటరామిరెడ్డి, మాజీ జెడ్పిటిసిలు గయాజుద్దీన్, సామెల్, మాజీ ఎంపీపీలు నక్క గంగాధర్, చెన్న లక్ష్మణ్, జిల్లా పిఆర్టియు ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, మండల పిఆర్టియు అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నాయిని వినయ్, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మహిళా ఉపాధ్యాయినిలు, తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి

### :తార చంద్రారెడ్డి.

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి అయోధ్యనగర్ లో మంచినీటి, డ్రైనేజీ సమస్య తో ఇబ్బంది పడుతున్నామని బస్తీ వాసులు జీడిమెట్ల కార్పొరేటర్ తారా చంద్రారెడ్డి దృష్టికి తెచ్చారు. స్థానికుల ఫిర్యాదుతో బస్తీల్లో పర్యటించి అక్కడ ఉన్న సమస్యల యొక్క వివరాలను బస్తీ వాసులను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత వాటర్ వర్క్స్ అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో బీజేపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చేరుకుపల్లి భరత్ సింహారెడ్డి, జాకి, అంజయ్య, వీరేశం, సింహాద్రి, పాపయ్య, వనజ, వెంకట్, క్రాంతి, అబిద్, శివా తదితరులు పాల్గోన్నారు.

# ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా సుజనా చౌదరి!

విజయవాడ : రాజకీయాల్లో ఏ నిర్ణయమైనా సరే అంత ఆషామాషీగా తీసుకోరు నాయకులు. నాన్నకు ప్రేమతో సినిమాలో చెప్పినట్టు బటర్‌ఫ్లై ఎఫెక్ట్ పాలిటిక్స్‌లో కచ్చితంగా ఉంటుంది. గల్లీ నుంచి ఢిల్లీ వరకు కీలక నేతలు తీసుకున్న నిర్ణయం వెనుకాల చాలా పెద్ద స్కెచ్ ఉంటుంది. అలాంటిదే విజయసాయి రెడ్డి రాజీనామా. ఇప్పుడు రాజీనామాతో తెలుగు రాష్ట్రాల్లో బీజేపీ తన పావులు కదపబోతోంది. వైసీపీకి విజయసాయి రెడ్డి రాజీనామా చేశారు. తనకు రాజకీయాలతో సంబంధంలేదని ఇక వ్యవసాయం చేసుకుంటానంటూ స్టేట్‌మెంట్ ఇచ్చేశారు. ఎంపీ పదవికి కూడా రాజీనామా చేయడం అది ఆమోదం పొందడం జరిగిపోయింది. ఈ రాజీనామా కేంద్రంగానే బీజేపీ ఎత్తులు పై ఎత్తులు వేస్తోందని సమాచారం. అటు ఆంధ్రప్రదేశ్‌లో ఇటు తెలంగాణలో కీలక నిర్ణయాలు తీసుకుటుందని అంటున్నారు. ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షురాలిగా ప్రస్తుతం పురందేశ్వరి ఉన్నారు. ఆమె స్థానంలో కొత్త అధ్యక్షుడిని నియమించాలని ఎప్పటి నుంచో కాషాయ నాయకత్వం యోచిస్తోంది. దీని కోసం అనేక సమీకరణాలను పరిశీలిస్తోంది. యువ నాయకత్వానికి ప్రాధాన్యత ఇవ్వాలా లేకుంటే సామాజిక లెక్కలు చూసుకొని అధ్యక్షుడిని ఖరారు చేయాలా అనే అంశంపై గత కొన్ని రోజులుగా చర్చలు సాగిస్తోంది. ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడి నియామకం విషయంలో చర్చలు సాగుతున్న టైంలోనే విజయసాయి రెడ్డి ఎపిసోడ్ తెరపైకి వచ్చింది. మొదటి నుంచి బీజేపీతో సన్నిహిత సంబంధాలు ఉన్న ఆయన సొంత పార్టీలో మూడు నాలుగేళ్లగా ఉక్కపోతకు గురవుతున్నారు. రాష్ట్రంలో అధికార మార్పిడీ జరిగిన తర్వాత వైసీపీలో ఆయనకు ఊపిరి ఆడని పరిస్థితి ఏర్పడింది. అందుకే బయటపడేందుకు చాలా ప్రయత్నాలు చేశారట. అలాంటి ప్రయత్నాల్లో పార్టీ మారడం కూడా ఒకటిగా చెబుతున్నారు. వైసీపీకి ముగ్గురు ఎంపీలు రాజీనామా చేసిన టైంలోనే విజయసాయి రెడ్డి కూడా రాజీనామా చేస్తున్నట్టు వార్తలు వచ్చాయి. ఆయన వీటిని ఖండించారు. కానీ అది నిజమేనని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. వైసీపీకి రాజీనామా చేసి బీజేపీలో చేరేందుకు చాలా విధాలుగా ప్రయత్నాలు చేశారట. అయితే విజయసాయిరెడ్డి లాంటి వ్యక్తి వైసీపీకి రాజీనామా చేసి బీజేపీలో చేరితే తీవ్రమైన విమర్శలు ఎదుర్కోవాల్సి ఉంటుందని మిత్ర పక్షాలైన టీడీపీ, జనసేన అభ్యంతరం వ్యక్తం చేశాయిట. టీడీపీ అయితే విజయసాయి రెడ్డి ప్రయత్నాలకు పూర్తిగా రెడ్ సిగ్నల్ ఇచ్చింది. ఒకవేళ బీజేపీలో ఆయన చేరితే మూడు పార్టీల నేతలు, కేడర్‌తోపాటు రాష్ట్ర ప్రజల నుంచి కూడా విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుందని బీజేపీ అధినాయకత్వానికి వివరించారు. ఇది రాజకీయకంగా కూడా చాలా పెను ప్రభావం చూపుతుందని తెలిపారట. జరగబోయే పరిణమాలు వివరించారట. అందుకే ఆయన్ని చేర్చుకోకపోవడమే మంచిదని నచ్చజెప్పారని టాక్. ఆంధ్రప్రదేశ్‌లో రెండు మిత్ర పక్షాలతోపాటు, రాష్ట్రంలోని బీజేపీ నేతలు కూడా అందుకే అంగీకరించలేదు. ఆయన రాకతో ప్రజల్లో పలుచన అవుతాని కాంగ్రెస్‌కు ఛాన్స్ ఇచ్చినట్టేని గట్టిగానే చెప్పారని తెలుస్తోంది. దీన్ని పరిగణలోకి తీసుకున్న బీజేపీ అధినాయకత్వం పరిస్థితిని విజయసాయి రెడ్డికి వివరించింది. రాజీనామా చేసి సైలెంట్‌గా ఉండాలని కోరింది. పార్టీలో చేరికకు



అంగీకరిస్తేనే తాను రాజీనామా చేస్తానంటూ చెప్పేశారు. ఎలాంటి లబ్ధి జరగనప్పుడు తాను ఆ సీటును కూటమికి ఎందుకు ఇవ్వాలనే ప్రశ్న ఆయన నుంచి వచ్చింది. విజయసాయి రెడ్డి రాజీనామాకు ఇలా పీఠముడి పడటంతో బీజేపీ అధినాయకత్వం ఆలోచనలో పడింది. కీలకమైన జమిలీ ఎన్నిల బిల్లు ఆమోదం పొందే నాటికి రాజ్యసభలో మెజార్టీ సాధించాలని భావిస్తున్న ఆ పార్టీ అడుగులు ముందుకు పడకుండా పోయాయి. ఈ టైంలోనే లీడ్ తీసుకునేందుకు ఎమ్మెల్యే సుజనా చౌదరి ముందుకు వచ్చారు. విజయసాయిరెడ్డిని ఒప్పించే బాధ్యతను తీసుకున్నారట. ఏ పార్టీలో చేరకుండా రాజీనామా చేసి సైలెంట్‌గా ఉండేలా విజయసాయిరెడ్డిని ఒప్పించడంలో సుజనా చౌదరి విజయవంతమయ్యారట. ఆయన ప్రోత్సలంతోనే విజయసాయిరెడ్డి రాజీనామా చేసి రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటించారు. ఇలా చేసేందుకు ఆయనకు కీలకమైన హామీలు లభించాయనే టాక్ నడుస్తోంది. ఎవరి ఒత్తిడి, ఎలాంటి లబ్ధి లేకుండానే తాను రాజీనామా చేసినట్టు విజయసాయి రెడ్డి చెప్పిప్పటికీ తెరవెనుక పెద్ద మంత్రాంగమే నడిచిందని అంటున్నారు. ఇప్పుడు విజయసాయిరెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన స్థానంలో బీజేపీ తమ పార్టీ అభ్యర్థిని నిలబెట్టనుంది. మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డికి ఈ సీటు కేటాయించనుంది. మరోవైపు విజయసాయి రెడ్డి కుమార్తె రాజకీయం అరంగేట్రానికి కూడా బీజేపీ ఓకే చెప్పినట్టు తెలుస్తోంది. తెలంగాణ బీజేపీలో ఆమె త్వరలోనే చేరనున్నారు. దీనికి విజయసాయి రెడ్డి కూడా ఓకే చెప్పినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న సుజనాచౌదరికి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించలేని పరిస్థితి ఉంది. అందుకే ఆయన్ని ఇప్పుడు ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా చేయబోతున్నారని తెలుస్తోంది. విజయసాయిరెడ్డితో మాట్లాడి పరిస్థితిని చక్కదిద్దినందుకు ఆయనకు అధ్యక్షపదవి బీజేపీ ఆఫర్ చేస్తోందని సమాచారం. ఈ వారంలోఈ ప్రకటన ఉంటుందని అంటున్నారు. ఈ పదవి కోసం చాలా మంది పోటీ ఉన్నప్పటికీ సుజనా చౌదరి అయితే మిత్రపక్షాలు కూడా ఓకే చెప్పారని సమాచారం. ఇదన్నమాట ఆంధ్రప్రదేశ్‌లో బటర్‌ఫ్లై ఎఫెక్ట్ రాజకీయాలు

# విజయసాయిరెడ్డి బాటలో అయోధ్య రామిరెడ్డి

గుంటూరు : విజయసాయిరెడ్డితో వైఎస్ఆర్‌సీపీ ఎంపీల రాజీనామాలు ఆగే సూచనలు కనిపించడం లేదు. వైసీపీ తెర వెనుక రాజకీయాల్లో కీలకంగా ఉండే మరో ఎంపీ అయోధ్య రామిరెడ్డి కూడా తన పదవికి రాజీనామా చేస్తున్నట్లుగా మిడియా ప్రతినిధులకు సమాచారం ఇచ్చారు. ఆయన వచ్చే వారం రాజ్యసభ చైర్మన్ కు రాజీనామా లేఖ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాంకీ గ్రూపునకు యజమాని అయిన అయోధ్య రామిరెడ్డి జగన్ కు అత్యంత సన్నిహితుడు. ఆయన కొన్ని కీలక జిల్లాల వైసీపీ బాధ్యతలు చూసుకుంటూ ఉంటారు. ఆయన కూడా రాజీనామా చేస్తున్నారు. ఆయన బీజేపీలో చేరుతారా లేకపోతే పదవికి మాత్రమే రాజీనామా చేసి వైసీపీలోనే ఉంటారా అన్నదానిపై క్లారిటీ రావాల్సి ఉంది. వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి లండన్ లో ఉన్న సమయంలో వీరు ఇలా రాజీనామాల నిర్ణయం తీసుకోవడం ఆసక్తికరంగా మారింది. పదవి కాలం ఇంకా ఐదేళ్ల వరకూ ఉన్నా వీరు హఠాత్తుగా ఎందుకు పదవులు వదులుకుంటున్నారన్నది చర్చనీయాంశంగా మారింది. ఎందుకంటే వీరు ఇప్పుడు చేసే రాజీనామాల వల్ల ఆ పదవులన్నీ కూటమికే దక్కుతాయి కానీ వైసీపీ ఖాతాలో పడే అవకాశం లేదు. ఇప్పటికే వైసీపీ నుంచి ముగ్గురు రాజీనామా చేశారు. ఆ ముగ్గురిలో ఇద్దరు బీజేపీలో చేరి మళ్లీ ఎంపీలయ్యారు. మరొకరు టీడీపీలో చేరినా రాజ్యసభ సీటు వద్దనుకున్నారు. దాంతో ఆ సీటును సానా సతీష్ కు ఇచ్చారు. విజయసాయిరెడ్డి రాజకీయాలకు దూరమని చెబుతున్నారు. వైఎస్ కుటుంబంతో, జగన్ తో ఆయనకు ఉన్న సాన్నిహిత్యం కారణంగా ఆయన వేరే పార్టీలో చేరకపోవచ్చు . అయితే ఆయన చేరినా బీజేపీ చేర్చుకునే అవకాశాలు ఉండవు. ఎదుకంటే జగన్ కేసులలో ఆయన సహ నిందితుడు. ఏ 2గా ఉన్నారు. ఆయనను బీజేపీ కూడా చేర్చుకునే అవకాశం ఉండదు. అందుకే ఆయన రాజకీయ సన్యాసం తీసుకున్నట్లుగా చెబుతున్నారు. అయితే అయోధ్య రామిరెడ్డి మాత్రం బీజేపీలో చేరుతారని అంటున్నారు. ఆయన మళ్లీ ఆ పార్టీ నుంచి ఎంపీగా ఎన్నికవుతారన్న ప్రచారం జరుగుతోంది. జగన్ మోహన్ రెడ్డికి ఈ రాజీనామాల అంశంపై స్పష్టత ఉందో లేదో వైసీపీ వర్గాలకు అంతు చిక్కడం లేదు. కుమార్తె గ్రాడ్యుయేషన్ డే కోసం వెళ్లిన ఆయన ఇంకా తిరిగి రాలేదు. ఎప్పుడు తిరిగి వస్తారో స్పష్టత లేదు. నెలాఖరులో వస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే విజయసాయిరెడ్డి రాజీనామా ఖచ్చితంగా జగన్ కు తెలిసే జరిగి ఉంటుందని అంటున్నారు. లేకపోతే ఆయనకు చెప్పకుండా రాజీనామా చేసేంత పెద్ద కారణం ఉండబోదని అనుకుంటున్నారు. ఏమైనా వైసీపీలో వ్యవహారాలు మాత్రం పూర్తి స్థాయిలో చర్చనీయాంశం అవుతున్నాయి.

# మెజార్టీ రాజ్యసభ సభ్యులు బీజేపీలోకేనా

విజయవాడ : 2019లో తెలుగుదేశం పార్టీ ఓడిపోయిన నాలుగైదు నెలల తరవాత చంద్రబాబు విదేశీ పర్యటనకు వెళ్లారు.ఆయన అలా వెళ్లడం ఆలస్యం ఇటు.. ఒక్క కనకమేడల రవీంద్ర తప్ప మిగతా రాజ్యసభ సభ్యులంతా బీజేపీలో విలీనమయ్యారు. వారు ఆషామాషీ వ్యక్తులు కాదు. చంద్రబాబుకు అత్యంత నమ్మకస్తులు అయిన సుజనా చౌదరి,సీఎం రమేష్, టీజీ వెంకటేష్ లాంటి వాళ్లు. వారిని చంద్రబాబే బీజేపీలోకి పంపించారని వైసీపీ నేతలు ఆరోపిస్తూ ఉంటారు. జగన్ కూడా పలుమార్లు అదే చెప్పారు. ఇప్పుడు సేమ్ అదే పరిస్థితి వైసీపీలో కనిపిస్తోంది. వైఎస్ జగన్ కుమార్తె గ్రాడ్యుయేషన్ కోసం లండన్ వెళ్లారు. విజయసాయిరెడ్డి హఠాత్తుగా రాజీనామా ప్రకటించారు. జగన్ తో మాట్లాడకుండా విజయసాయిరెడ్డి రాజీనామాలు చేసే అవకాశాలు లేవు. రాజ్యసభ సభ్యత్వంతో పాటు వైసీపీకి కూడా రాజీనామా చేశారు. అయితే తాను ఏ పార్టీలోనూ చేరనని వ్యవసాయం చేసుకుంటానని ప్రకటించారు. ఈ సందర్భంగా జగన్‌కు కృతజ్ఞతలు చెప్పారు అలాగే చంద్రబాబు, పవన్ కల్యాణ్, మోదీ, అమిత్ షాల పేర్లను కూడా ప్రస్తావించడం ఆసక్తికరంగా మారింది. విజయసాయిరెడ్డితో వైఎస్ఆర్‌సీపీ ఎంపీల రాజీనామాలు ఆగే సూచనలు కనిపించడం లేదు. వైసీపీ తెర వెనుక రాజకీయాల్లో కీలకంగా మరికొందరు ఎంపీలు కూడా రాజీనామాలు చేస్తారని అంటున్నారు. మరో ఎంపీ అయోధ్య రామిరెడ్డి కూడా పదవికి రాజీనామా చేస్తారని అంటున్నారు. కానీ ఆయన తాను దావోస్‌లో ఉన్నానని వచ్చిన తర్వాత మాట్లాడతానని చెబుతున్నారు. రాంకీ గ్రూపునకు యజమాని అయిన అయోధ్య రామిరెడ్డి జగన్ కు అత్యంత సన్నిహితుడు. ఆయన కొన్ని కీలక జిల్లాల వైసీపీ బాధ్యతలు చూసుకుంటూ ఉంటారు. వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి లండన్ లో ఉన్న సమయంలో విజయసాయిరెడ్డి రాజీనామా నిర్ణయం తీసుకోవడం వ్యూహాత్మకమేనని భావిస్తున్నారు. పదవి కాలం ఇంకా మూడేళ్ల వరకూ ఉన్నా హఠాత్తుగా ఎందుకు పదవులు వదులుకుంటున్నారన్నది చర్చనీయాంశంగా మారింది. ఎందుకంటే ఇప్పుడు చేసే రాజీనామాల వల్ల ఆ పదవులన్నీ కూటమికే దక్కుతాయి కానీ వైసీపీ ఖాతాలో పడే అవకాశం లేదు. ఇప్పటికే వైసీపీ నుంచి ముగ్గురు రాజీనామా చేశారు. ఆ ముగ్గురిలో ఇద్దరు బీజేపీలో చేరి మళ్లీ ఎంపీలయ్యారు. మరొకరు టీడీపీలో చేరినా రాజ్యసభ సీటు వద్దనుకున్నారు. దాంతో ఆ సీటును సానా సతీష్ కు ఇచ్చారు. ఇప్పుడు విజయసాయిరెడ్డి, రాజీనామా చేస్తే ఆ సీటు ఖచ్చితంగా కూటమి ఖాతాలోకి పోతుంది. అయినా ఆయన రాజీనామా చేస్తున్నారంటే.. అంతర్గతం తీసుకున్న నిర్ణయం మేరకు తీసుకున్నారని అనుకోవచ్చు. అదే నిజమైతే.. ఒకరిద్దరు తప్ప వైసీపీకి ?ందరు ఎంపీలు రాజీనామాలు చేసే అవకాశాలు ఉన్నాయి. విజయసాయిరెడ్డి రాజకీయాలకు దూరమని చెబుతున్నారు. వైఎస్ కుటుంబంతో, జగన్ తో ఆయనకు ఉన్న సాన్నిహిత్యం కారణంగా ఆయన వేరే పార్టీలో చేరకపోవచ్చు . అయితే ఆయన చేరినా బీజేపీ చేర్చుకునే అవకాశాలు ఉండవు. ఎదుకంటే జగన్ అక్రమాస్తుల కేసులలో ఆయన సహ నిందితుడు. ఏ 2గా ఉన్నారు. ఇంకెవరైనా రాజీనామాలు చేసినా వారు బీజేపీలో చేరే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. విజయసాయిరెడ్డి రాజీనామా ఖచ్చితంగా జగన్ కు తెలిసే జరిగి ఉంటుందని అంటున్నారు. లేకపోతే ఆయనకు చెప్పకుండా రాజీనామా చేసేంత పెద్ద కారణం ఉండబోదని అనుకుంటున్నారు. బీజేపీకి రాజ్యసభ సభ్యుల అవసరం ఉంది. వైసీపీకి బీజేపీ గుడ్ లుక్స్ లో ఉండటం చాలా అవసరం. లేకపోతే పార్టీని కాపాడుకోవడం కష్టమవుతుంది. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నారని అంటున్నారు. చంద్రబాబు పార్టీని కాపాడుకున్నట్లే తన పార్టీని కాపాడుకోవాలని అనుకుంటున్నారని భావిస్తున్నారు. ఏది నిజమన్నది భవిష్యత్ పరిణామాలు చెబుతాయి.

# చివరకు ఆ నలుగురేనా...

ఒంగోలు : వైసీపీ రాజ్యసభ సభ్యుల సంఖ్య క్రమంగా తగ్గుతూ వస్తుంది. అధికారం కోల్పోయిన 2024 లో 11 మంది వరకూ ఉన్న రాజ్యసభ సభ్యుల సంఖ్య ఇప్పుడు ఏడుకు చేరింది. నలుగురు సభ్యులు పార్టీకి, రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసి వెళ్లిపోయారు. ఇందులో తిరిగి ఇద్దరు తిరిగి రాజ్యసభకు ఎన్నికయ్యారు. మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావు, ఆర్. కృష్ణయ్య, విజయసాయిరెడ్డి పార్టీకి రాజీనామా చేయగా అందులో బీద రవిచంద్ర టీడీపీ నుంచి, ఆర్. కృష్ణయ్య బీజేపీ నుంచి తిరిగి రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఆంధ్రప్రదేశ్ లో వైసీపీకి కేవలం పదకొండు స్థానాలు మాత్రమే ఉండటం, కూటమి పార్టీలకు అత్యధిక స్థానాలు ఉండటంతో రాజ్యసభ పదవి ఖాళీ అయితే అది కూటమి పార్టీల ఖాతాల్లో పడుతుంది.అయితే అధికారికంగా మనకు చూపుతున్న లెక్కలు ప్రస్తుతం వైసీపీకి ఏడుగురు సభ్యులు ఉన్నారని మాత్రమే కానీ, అనధికారికంగా ఆరు మాత్రమే లెక్కలు వేసుకోవాలి. వైసీపీ రాజ్యసభ సభ్యులుగా ప్రస్తుతం వైవీ సుబ్బారెడ్డి, గొల్ల బాబూరావు, పిల్లి సుభాష్ చంద్రబోస్, మేడా రఘునాధరెడ్డి, ఎస్. నిరంజన్ రెడ్డి, ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పరిమళ్ నత్వానీలు ఉన్నారు. పరిమళ్ నత్వానీ పేరుకు వైసీపీ రాజ్యసభ సభ్యుడే అయినప్పటికీ ఆయన అదానీకి అత్యంత సన్నిహితుడు కావడంతో రాజ్యసభలో బీజేపీకి మద్దతుగా నిలుస్తారనడంలో ఎలాంటి సందేహం లేదు. అంటే అనధికారికంగా ఆరుగురు రాజ్యసభ సభ్యులు మాత్రమే వైసీపీ విప్ ప్రకారం రాజ్యసభలో వ్యవహరించే అవకాశముంది.అయితే వీరిలో పార్టీకి గట్టిగా ఉండేది నలుగురే కనిపిస్తున్నారు. అందులో వైవీ సుబ్బారెడ్డి, గొల్ల బాబూరావు, నిరంజన్ రెడ్డిలు మాత్రమే కొనసాగే అవకాశాలున్నాయని పార్టీ నేతలే లెక్కలు వేసుకుంటున్నారు. వైవీ సుబ్బారెడ్డి పార్టీ అధినేత వైఎస్ జగన్ కు బాబాయి కావడంతో ఆయన పార్టీని వీడే అవకాశాలు లేవన్న అంచనా ఉంది. అలాగే గొల్ల బాబూరావు కూడా తొలి నుంచి జగన్ కు ఆత్మీయుడు కావడంతో ఆయన కూడా వెళ్లే అవకాశాలు లేవు. ఆయన ఇటీవల తాను పార్టీని వీడేది లేదని చెప్పారు. పిల్లి సుభాష్ చంద్రబోస్ సయితం జగన్ కు అత్యంత సన్నిహితుడు. నమ్మకస్థుడు. ఆయన పార్టీ మారే అవకాశం లేదంటున్నారు. నిరంజన్ రెడ్డి న్యాయవాది కావడంతో ఆయన పార్టీని వీడే అవకాశాలు లేవు. జగన్ కేసులన్నీ ఆయనే చూస్తారు.ఆళ్ల అయోధ్య రామిరెడ్డి విషయంలో అనేక అనుమానాలున్నాయి. ఎందుకంటే ఆయన పారిశ్రామికవేత్త. కేంద్ర ప్రభుత్వంలో అధికారంలో ఉన్న పార్టీతో సహజంగా వైరం పెంచుకోరు. అది తన వ్యాపారాలకు మంచిది కాదన్నది ఆయనకు తెలుసు. అందుకే ఇటీవల విజయసాయిరెడ్డి రాజీనామా చేసిన వెంటనే అయోధ్యరామిరెడ్డి పేరు కూడా ప్రముఖంగా వినిపించింది.

కానీ ఆయన దావోస్ పర్యటనలో ఉండటంతో అది ప్రచారమని తేలినా తర్వాత పార్టీని వీడేది ఆయనే అయిఉండవచ్చున్న నమ్మకం కూడా పార్టీ నేతల్లో ఎక్కువగా కనిపిస్తుంది. ఇక మేడా రఘునాధరెడ్డి పదవీ కాలం 2030 వరకూ ఉంది. ఆయన కూడా పార్టీలో ఉండే అవకాశాలు లేవంటున్నారు. మొత్తం మీద ఏపీలో సూపర్ సిక్స్ హామీల అమలు ఏమో కానీ సూపర్ సిక్స్ మాత్రం రాజ్యసభ సభ్యుల విషయంలో వర్కవుట్ అవుతుందన్న కామెంట్స్ వినపడుతున్నాయి. వైవీ సుబ్బారెడ్డి, గొల్ల బాబూరావు, మేడా రఘునాధరెడ్డిల పదవీకాల మాత్రం 2030 వరకూ ఉంది. మిగిలినవారిలో వచ్చే ఏడాది కూడా వారి పదవీ కాలం పూర్తవుతుంది.

# ట్రబుల్ షూటర్స్ కావలెను..



విశాఖపట్టణం : వైసిపి అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉంది. ఆ పార్టీ ఇప్పుడప్పుడే గట్టెక్కే పరిస్థితుల్లో లేదు. గతంలో ఎన్నడూ లేని గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటోంది. 2014 ఎన్నికల్లో గౌరవప్రదమైన ప్రతిపక్ష స్థానాలు వచ్చాయి. దాదాపు అధికారానికి చేరువైంది. 2019లో అయితే ఏకపక్ష విజయం సొంతం చేసుకుంది. క్లీన్ స్వీప్ చేసింది. అపరిమిత విజయాన్ని పొందింది. 2024 లో మాత్రం అంతే అపరిమితమైన ఓటమిని మూటగట్టుకుంది. అయితే రాజకీయ పార్టీలకు గెలుపోటములు సహజం. అయితే నేతలు తారుమారు అవుతుండడం.. అస్సలు ఊహించని నేతలు పార్టీలు మారుతుండడం మాత్రం ఆందోళన కలిగిస్తోంది. ఫలానా నేత.. ఫలానా పార్టీకి మాత్రమే పరిమితం అన్నట్టు ఉండే తీరుకు ఇప్పుడు భిన్న పరిస్థితి ఏర్పడింది. సిద్ధాంతాలతో పని లేకుండా కేవలం అధికారం చుట్టూనే తిరిగే నేతల సంఖ్య ఎక్కువైపోయింది. అయితే ఈ విషయంలో మాత్రం తెలుగుదేశం పార్టీ బాధిత పార్టీ. కానీ ఇప్పుడు వైసీపీలో సైతం అదే పరిస్థితి ఏర్పడడం ఆందోళన కలిగిస్తోంది. విధేయత విషయంలో చంద్రబాబు కంటే.. జగన్ ను ఎక్కువ మంది నమ్ముతారు. కానీ జగన్ విధేయులైన నేతలే ఇప్పుడు ఆయనకు నట్టేట ముంచి వెళ్తున్నారు. దీంతో వైసీపీకి గడ్డు పరిస్థితులు ఎదురవుతున్నాయి.జగన్ కష్టాల్లో ఉంటే ఇట్టే ఎంట్రీ ఇచ్చేవారు విజయసాయిరెడ్డి. 2014లో ప్రతిపక్షానికి జగన్ పరిమితం అయినప్పుడు జాతీయస్థాయిలో అన్ని పనులు చక్కబెట్టారు. బిజెపి పెద్దలను ఒప్పించారు మెప్పించారు. వారిని పొగడ్తలతో ముంచెత్తడానికి ప్రత్యేక సోషల్ మీడియా టీంనే నడిపారు. జగన్ కోసం కేంద్ర పెద్దలకు సాష్టాంగ నమస్కారాలు కూడా చేశారు. టిడిపి ఎన్ డి ఏ నుంచి బయటకు వెళ్లడానికి.. ఆ ప్లేస్ లో వైసీపీ రావడానికి కృషిచేసిన ఒకే ఒక నేత మాత్రం విజయసాయిరెడ్డి. జగన్ రాజకీయాల్లోకి రాక మునుపు.. వచ్చిన తర్వాత.. పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు.. అధికారానికి వచ్చినప్పుడు.. తాజాగా ఘోర పరాజయం ఎదురైనప్పుడు.. ఇలా అన్ని సమయాల్లో జగన్ కు అండగా నిలబడ్డారు. ట్రబుల్ షూటర్ గా నిలిచారు. అటువంటి నేత పార్టీకి గుడ్ బై చెప్పడం నిజంగా లోటే.వాస్తవానికి జగన్ కు వైసీపీలో అత్యంత సన్నిహిత నేతలు చాలామంది ఉన్నారు. రాజకీయంగా విజయసాయిరెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, బొత్స సత్యనారాయణ, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ధర్మాన ప్రసాదరావు, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, మేకపాటి రాజమోహన్ రెడ్డి.. ఇలా చెప్పుకుంటూ పోతే చాలామంది ఉన్నారు. వ్యాపార భాగస్వామ్యులుగా నిరంజన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్ ఉన్నారు. ఇక రాజకీయ విధేయులుగా కొడాలి నాని, అంబటి రాంబాబు, పేర్ని నాని ఉన్నారు. కానీ ఎంతమంది ఉన్నా రాజకీయంగా మంత్రాంగం నడిపేవారు మాత్రం లేకుండా పోయారు. ఇప్పటివరకు ఆ పాత్రలో విజయసాయిరెడ్డి ఒదిగిపోయారు.ఇప్పుడు పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో ఉంది. కీలక రాజకీయ మంత్రంగం నడపాలి. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపితో సంధి నడపాలి. అదే సమయంలో పార్టీలో ఇబ్బందులు రాకుండా చూసుకోవాలి. పార్టీ నుంచి కీలక నేతలు బయటకు వెళ్లకుండా ఆపాలి. కానీ ఆ పని చేసేవారు ఇప్పుడు వైసీపీలో కనిపించడం లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆ పని చేయగల సమర్థత బొత్స సత్యనారాయణ కు ఉంది. కానీ ఆయన సైతం వేరే ఆలోచనతో ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అత్యంత విధేయత కలిగిన నేత అయినా.. ఆయన సైతం పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉన్నారు. ధర్మాన ప్రసాదరావు మౌనముని అవతారం ఎత్తారు. కొడాలి నాని కనిపించకుండా పోయారు. పేర్ని నాని అయితే నోరు మెదపడం లేదు.ప్రస్తుతం వైసీపీకిఅత్యవసరంగా ట్రబుల్ షూటర్ కావాలి. పార్టీలో వచ్చే సమస్యలను పరిష్కరించే వ్యక్తి కావాలి. అక్కడికక్కడే పరిష్కార మార్గం చూపే నేత కావాలి. అంతకుమించి వైసిపి తో పాటు జగన్ కు ప్రయోజనం చేకూర్చే నేత కావాలి. పార్టీ పూర్వ వైభవానికి మనస్ఫూర్తిగా పనిచేసే నాయకుడు కావాలి. అయితే అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న తరుణంలో.. కూటమి ప్రభుత్వం దూకుడు మీద ఉన్న తరుణంలో.. కేంద్ర ప్రభుత్వం నిఘా ఉన్న తరుణంలో.. అటువంటి ట్రబుల్ షూటర్ దొరుకుతారా? అంటే వైసిపి వైపు నుంచి సమాధానాలు దొరకడం లేదు. మరి జగన్ తో పాటు వైసిపికి అండగా నిలిచే ఆ ట్రబుల్ షూటర్ ఎవరో భవిష్యత్తు తేలుస్తుంది.

# తిరుమలలో రథసప్తమికి ఘనంగా ఏర్పాట్లు

తిరుమల : ఫిబ్రవరి 04న తిరుమలలో మినీ బ్రహ్మోత్సవం తరహాలో జరగనున్న రథసప్తమిని నిర్వహించడానికి టీటీడీ ఏర్పాట్లు చేస్తోంది. తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో అదనపు ఈవో సి. హెచ్. వెంకయ్య చౌదరిలతో కలిసి వివిధ విభాగాల అధికారులతో ఏర్పాట్లపై ఈవో శ్యామలరావు సమావేశం నిర్వహించారు.భక్తులు గ్యాలరీలోకి ప్రవేశం, నిష్క్రమణ ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఈవో సూచించారు. గ్యాలరీలలో ఉండే భక్తులకు సకాలంలో అన్నప్రసాదాలు, తాగునీరు అందించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. భద్రత, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి సూచించారు. అనంతరం అధికారులతో కలిసి నాలుగు మాడ వీధుల్లో ఏర్పాట్లను టిటిడి ఈవో పరిశీలించారు.

భక్తులకు కీలక సమాచారం :

రథసప్తమి రోజున ఉదయం నుండి సాయంత్రం వరకు ఏడు వాహనాలపై మలయప్ప స్వామి వారు ఊరేగుతూ భక్తులను ఆశీర్వదించనున్నారు.

ప్రతి సంవత్సరం శుక్ల పక్ష సప్తమి తిథిలో సూర్య జయంతి సందర్భంగా తిరుమలలో రథసప్తమిని ఘనంగా నిర్వహిస్తారు.

వాహనం వివరాలు:

ఉ. 5.30 – 8 గం.ల వరకు (సూర్యోదయం) – సూర్య ప్రభ వాహనం

ఉ. 9 – 10 గంటల వరకు – చిన్న శేష వాహనం

ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు – గరుడ వాహనం

మధ్యాహ్నం 1 నుండి 2 గంటల వరకు – హనుమంత వాహనం

మధ్యాహ్నం 2 నుండి 3 గంటల వరకు – చక్రస్నానం

సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు – కల్పవృక్ష వాహనం

సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు – సర్వభూపాల వాహనం

రాత్రి 8 నుంచి 9 గంటల వరకు – చంద్రప్రభ వాహనం

రథసప్తమి సందర్భంగా పలు సేవలు, ప్రివిలేజ్ దర్శనాలు రద్దు

అష్టదళ పాద పద్మారాధన, కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది. ఎన్.ఆర్.ఐలు, చంటి బిడ్డల తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్లు, వికలాంగుల ప్రివిలేజ్ దర్శనాలను రద్దు చేశారు. తిరుపతిలో ఫిబ్రవరి 3 – 5 వరకు స్లాటెడ్ సర్వదర్శనం టోకెన్లు జారీ చేయరు. ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా విఐపి బ్రేక్ దర్శనాలను రద్దు చేశారు. బ్రేక్ దర్శనాలకు సంబంధించి ఫిబ్రవరి 03న ఎలాంటి సిఫార్సు లేఖలు స్వీకరించరు. ప్రత్యేక ప్రవేశ దర్శనం (టిక్కెట్లు ఉన్న భక్తులు వేచి ఉండకుండా ఉండేందుకు నిర్ణీత సమయంలో మాత్రమే వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వద్ద రిపోర్ట్ చేయాలని టీటీడీ అధికారులు విజ్ఞప్తి చేశారు.

భక్తులకు అన్నప్రసాదం, తాగునీరు పంపిణీ, నిఘా మరియు భద్రత, శ్రీవారి సేవకులు, పుష్పాలంకరణ , విద్యుత్ అలంకరణలు, ఇంజనీరింగ్ పనులు తదితర అంశాలపై శాఖలవారీగా ఈవో అధికారులకు సూచనలు జారీ చేశారు.

# ఢిల్లీ ఎన్నికల్లో తెలుగు రాష్ట్రాల నేతలకు బాధ్యతలు

తిరుపతి : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగు నేతలు కూడా ప్రచారం చేస్తున్నారు. ఢిల్లీలో గెలుపును బీజేపీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఇందు కోసం వివిధ రాష్ట్రాల నుంచి కీలక నేతల్ని , చురుగ్గా పని చేసేవారిని ఢిల్లీకి పిలిపించి వారికి బాధ్యతలు అప్పగించారు. అమిత్ షా వారితో సమావేశమై దిశానిర్దేశం చేశారు. ఆదోని ఎమ్మెల్యే పార్థసారధితో పాటు ఏపీ బీజేపీ ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి కూడా హైకమాండ్ పిలిపించిన వారిలో ఉన్నారు. వారందరికీ అమిత్ షా దిశానిర్దేశం చేశారు.ఢిల్లీలో అన్ని రాష్ట్రాల ప్రజలు ఓటర్లుగా ఉంటారు. తెలుగు వారు కూడా చాలా నియోజకవర్గాల్లో ఫలితాలను ప్రబావితం చేసే స్థాయిలో ఉన్నారు. ఆయా నియోజకవర్గాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన నేతలు ప్రచారం చేస్తున్నారు. రాహతాస్ నగర్ నియోజకవర్గంలో విష్ణువర్ధన్ రెడ్డి తెలుగు ప్రజల్ని కలుసుకున్నారు.కర్ణాటక, మహారాష్ట్రతో పాటు ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగితే.. తెలుగు వారు ఎక్కువగా ఉంటే.. ఏపీ బీజేపీ నుంచి కీలక నేతలు వెళ్లి ప్రచారం చేస్తూ ఉంటారు. కొన్ని నియోజకవర్గాలకు ఇంచార్జులుగా ఉండి గెలుపు కోసం ప్రయత్నిస్తూ ఉంటారు. ఢిల్లీ ఎన్నికల్లోనూ ఈ సారి మహారాష్ట్ర తరహాలో తెలుగు రాష్ట్రాల అగ్రనేతల్ని పిలిచి ప్రచారం చేయించే అవకాశం ఉంది. మహారాష్ట్రలో పవన్ కల్యాణ్ ప్రచారం చేశారు. ఢిల్లీలోనూ ఆయన ప్రచారం ఉండే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

మహారాష్ట్ర ఎన్నికల్లో చంద్రబాబునాయుడు ప్రచారం చేయాల్సి ఉన్నా.. ఆయన సోదరుడి ఆకస్మిక మరణంతో క్యాన్సిల్ అయింది. ఈ సారి ఢిల్లీ ఎన్నికల్లో ప్రచారంపై క్లారిటీ రావాల్సి ఉంది. ఎన్నికల ప్రచారం ఫిబ్రవరి మూడో తేదీ వరకూ ఉంటుంది.

# ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**మున్సిపల్ కమిషనర్లతో సమావేశం నిర్వహించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

రాజేంద్రనగర్,జనవరి 28 (ప్రజా కలం)



ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.దుబాయ్ పర్యటన ముగించుకొని వచ్చిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మంగళవారం నాడు తన నివాసం వద్ద శంషాబాద్, మణికొండ నార్సింగ్ బండ్లగూడ మున్సిపల్ కమిషనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కమిషనర్లతో మాట్లాడుతూ ప్రజా ప్రతినిధుల పాలన ముగిసి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతున్నందున స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకొని ప్రత్యేక అధికారితో సమన్వయంతో పనిచేయాలని, జటిలమైన ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పై అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని వారికి సూచించారు. ప్రభుత్వానికి ఎలాంటి చెడ్డ పేరు లేకుండా అందరికీ అందుబాటులో ఉండి సమన్వయంతో ఉండి పని చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర,నార్సింగ్ కృష్ణమోహన్ రెడ్డి, మణికొండ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్, శంషాబాద్ కమిషనర్ సుమన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నేటి యువత అన్ని రంగాలలో రాణించాలి

**నేటి యువత మత్తు పదార్థాలు కాకుండా అందరికీ ఆదర్శంగా నిలవాలి**

**ముఖ్యఅతిథిగా ఎబివిపి స్టేట్ జాయింట్ సెక్రటరీ నరేష్**

**స్థానిక సీఐ వెంకటేశ్వర్లు స్థానిక ఎంఈఓ కసన్ నాయక్**

**అక్కన్న మాదన్న గడికోటలో క్రీడోత్సవాలు నిర్వహించిన**

**మహేశ్వరం అఖిల భారత విద్యార్థి పరిషత్**

మహేశ్వరం, జనవరి 28, (ప్రజా కలం)



నేటి యువత అన్ని రంగాలలో రాణించాలని ముఖ్యఅతిథి ఎబివిపి స్టేట్ జాయింట్ సెక్రటరీ నరేష్ ,స్థానిక సీఐ వెంకటేశ్వర్లు ,స్థానిక ఎంఈఓ కసన్ నాయక్ అన్నారు.అఖిల్ భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ మహేశ్వరం శాఖ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న చలో భారత్ లో భాగంగా మహేశ్వరం మండల కేంద్రంలోని అక్కన్న మాదన్న గడికోటలో క్రీడోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎబివిపి స్టేట్ జాయింట్ సెక్రటరీ నరేష్ జీ,స్థానిక సీఐ వెంకటేశ్వర్లు, స్థానిక ఎంఈఓ కసన్ నాయక్,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవగాహన ప్రతి విద్యార్థి పాల్గొనాలని యువత దేశానికి పట్టుకోలు అనేవారు ఆచరిదారులో నడుస్తే దేశానికి ముప్పు జరుగుతుందని సాధారణ విద్యార్థులు మత్తుకు బానిసలు అవుతున్నారని డ్రగ్ మాఫియా నుండి విముక్తి పొందాలని విద్యార్థి జీవితాన్ని జాగ్రత్తగా వినియోగించుకోవాలని అన్నారు. వేదిక మీద అలంకరించిన పెద్దలు స్థానిక ఎంపీపీ కుడే వెంకటేష్, పెద్దలు యాదేశ్, స్థానిక మాజీ ఎంపీటీసీ శ్రావణ, స్థానిక హెడ్మాస్టర్ శంకర్ నాయక్, అదేవిధంగా ఎబివిపి మహేశ్వరం నగర అధ్యక్షులు శ్రీనివాస్, ఏబీవీపీ మహేశ్వరం నగర కార్యదర్శి రాజేష్, మహేశ్వరం నగర కార్యకర్తలు రాఘవేంద్ర,వంశి,ప్రణీత్, సయీద్,రోహిత్ అభిలాష్, దుర్గ, సాయి కార్తీక్,శ్రీకాంత్, తదితరులు విద్యార్థులు మహేశ్వరం మండల కేంద్రంలోని ఉన్న 14 పాఠశాలలో పాల్గొన్నారు.

# మేడిగడ్డ తాండ లో సీసీ రోడ్డు ప్రారంభించిన మాజీ ఎంపీపీ అనిత కాంగ్రెస్ పార్టీ నాయకుడు విజయ్ రాథోడ్

కల్వకుర్తి, జనవరి 28,(ప్రజా కలం)



అమనగల్లు మండలం మేడిగడ్డ తాండ గ్రామపంచాయతీ లోని 5వ.వార్డులో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశాల మేరకు ఎస్.డీ.ఎఫ్ నిధుల తో 5 లక్షల రూపాయలు మంజూరు కావడం తో వాటర్ ట్యాంక్ నుంచి నారాయణ ఇంటి వరకు కాంగ్రెస్ పార్టీ నాయకుడు విజయ్ రాథోడ్ స్థానిక మాజీ ఎంపీపీ అనిత విజయ్.గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి వినోద ఏఈ అభిషేక్,పంచాయతీ కార్యదర్శి వెంకటయ్యలతో కలిసి సీసీ రోడ్డు కు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కసిరెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చినట్టు వంటి హామీలను తూచా తప్పకుండా ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటు వెళ్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి గారికి మేడిగడ్డ తాండ గ్రామ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మల్లేష్,మాజీ ఎంపీటీసీ పరమేశ్వర్, డిల్లర్ కృష్ణ,రాంజ్య నాయక్, నాయకులు మల్లేష్,మల్లకిషన్. హరిలాల్,రఘు, కళ్యాణ్,సిద్ధు, నరేష్, రవీందర్,శ్యామ్ సింగ్,లాలు,మురళి, మాల్యా తదితరులు పాల్గొన్నారు.

# చౌదర్ గూడలో 111జీవో కు విరుద్ధంగా అక్రమ ప్రహరీ గోడ నిర్మాణం

**111జీవో నిబంధనలకు తూట్లు**

**పట్టించుకోని గ్రామపంచాయతీ కార్యదర్శి**

**పంచాయతీ అధికారులతో దర్జాగా అక్రమ నిర్మాణం**

**అక్రమ నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకోవాలి**

**స్థానిక చౌదర్ గూడ గ్రామ ప్రజలు**

రాజేంద్రనగర్, జనవరి 28, (ప్రజా కలం)





గ్రామ కార్యదర్శి స్పెషల్ అధికారాలు ఉన్నాయన్న ధీమాతో 111జీవోలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్న చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరొత్తినట్లు ఉండటం పలు అనుమానాలకు తావిస్తోందని చౌదర్ గూడా గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు.పూర్తి వివరాల్లోకి వెళితే శంషాబాద్ మండలం చౌదర్ గూడ గ్రామ రెవెన్యూలో111జీవో పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపట్టవద్దని 111జీవోలో ఉన్నప్పటికీ కొందరు బడా వ్యాపారులు 111జీవోను తుంగలో తొక్కి యదేచ్చగా దర్జాగా అక్రమ భారీ ప్రహరీ గోడ నిర్మాణం నిర్మిస్తున్నారు.అయితే అక్రమ నిర్మాణాలను అడ్డుకోవలసిన పంచాయతీ కార్యదర్శి నిబంధనలు ఉల్లంఘించి అక్రమార్కులకు వత్తాసు పలకడం ఏమిటని చౌదర్ గూడ గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించడం వలన గ్రామంలో అక్రమ నిర్మాణాలు జోరందుకున్నాయని గ్రామంలో పూకార్లు షికార్లు హెూరేతుతున్నాయని అన్నారు. దీంతో అక్రమ నిర్మాణాలకు అడ్డాగా చౌదర్ గూడ గ్రామం శంషాబాద్ మండలంలోని మొదటి స్థానంలో ఉందని గ్రామ ప్రజల ఆరోపించారు.ఇప్పటికైనా జిల్లా,మండల స్థాయి ఉన్నత అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.పంచాయితీ కార్యదర్శికి భారీ ఎత్తున ముడుపులు చెల్లించుకున్నారని ఆరోపణలు కొక్కోలుగా వినిపిస్తున్నాయి.? అంతేకాకుండా గ్రామపంచాయతీ కార్యదర్శి గ్రామంలో పనులు మానేసి అక్రమార్కులకు వంత పాడడం సిగ్గుచేటు అని చౌదరిగుడా గ్రామ ప్రజలు హెచ్చరిస్తున్నారు. 111నిబంధనలకు వ్యతిరేకంగా అక్రమ భారీ ప్రహరీ గోడ నిర్మాణం జరుగుతుంటే గ్రామ పంచాయతీ కార్యదర్శి ముడుపులు తీసుకొని పట్టించుకోవడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.అక్రమ నిర్మాణాలపై స్థానికులు ఫిర్యాదు చేసిన పట్టించుకోని గ్రామ కార్యదర్శిపై పలు అనుమానాలకు తావిస్తోందని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా వెంటనే రంగారెడ్డి జిల్లా డిపిఓ,రంగారెడ్డి జిల్లా కలెక్టర్ స్పందించి అక్రమ నిర్మాణాలపై అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న గ్రామ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు హెచ్చరిస్తున్నారు.



# బిఆర్ఎస్ పార్టీ ఉనికి కోసమే గ్రామ సభలో ఆందోళన

- ప్రజలు బిఆర్ఎస్ పార్టీని నాయకులను నమ్మేస్థితిలో లేరు
- బిఆర్ఎస్ పార్టీ ప్రజలను సంక్షేమ పథకాల పేరుతో మోసం చేయలేదా
- కాంగ్రెస్ పార్టీ తోనే ప్రజా సంక్షేమం సాధ్యం
- మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కందుల సమతా ప్రకాష్

మహేశ్వరం, జనవరి 28,(ప్రజా కలం)



బిఆర్ఎస్ పార్టీ ఉనికి కోసమే గ్రామ సభలో ఆందోళన చేస్తున్నారని మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కందుల సమతా ప్రకాష్ అన్నారు. ఈ సందర్భంగా సమత ప్రకాష్ మాట్లాడుతూ నిన్న సరస్వతి గూడాలో జరిగిన గ్రామ సభలో బిఆర్ఎస్ నాయకులు గందరగోళం సృష్టించడానికి ప్రయత్నం చేశారు. గత పది సంవత్సరాల పాలనలో వారి మేనిఫెస్టోను ఒకసారి గుర్తుకు తెచ్చుకుంటే దళిత బంధు ఇచ్చారా బీసీ బంద్ ఇచ్చారా డబల్ బెడ్ రూమ్ ఇచ్చారా ఎవరికీ ఇవ్వలేదు రైతుబంధు పేరిట చెట్లకు పుట్టలకు చెరువులకు రోడ్లకు 100 ఎకరాల భూస్వాములకు దోచిపెట్టరు అరకొర పథకాలు అమలు చేసినప్పటికీ వారి నాయకులు తప్ప ప్రజలకు ఎక్కడ అందలేదు అలాగే ప్రభుత్వం ఉన్నన్ని రోజులు సంపాదన మీద దృష్టి పెట్టి దోచుకున్న బిఆర్ఎస్ నాయకులకు ప్రజలు గుర్తుకు రావడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే సంక్షేమ పథకాలకు పుట్టినిల్లు ఆనాటి నుండి నేటి వరకు ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ఉన్నాయని గత పది ఏళ్ల కాలంలో మీరు ఏమి ఇచ్చారని ప్రశ్నించారు. ఒక్కసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని కోరుతున్నాం సంక్షేమ పథకాలు పెట్టి 200 యూనిట్ల ఉచిత కరెంటు, 500 కు గ్యాస్ సిలిండర్ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇల్లు,పథకం కింద ఖాళీ స్థలం, 5 లక్షలు ఆర్థిక సహాయం స్థలం, లేని వారికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు, ఇచ్చే విధంగా ప్రభుత్వం సాగుతుంది అదేవిధంగారైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 12 వేల రూపాయలు సంవత్సరానికి అందించడం జరుగుతుంది. కేవలం మీ ఉనికిని కోల్పోతున్నాం భయంతో ప్రజలను రెచ్చగొడుతున్నారు. ప్రజలను వర్ని రెచ్చగొట్టడం ఏ ప్రభుత్వం చేయని విధంగా బీసీ కుల గణన చేయడం ఒక కాంగ్రెస్ పార్టీకి దక్కింది. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ 50 శాతం పెంచేలాచర్యలు కాంగ్రెస్ పార్టీ తీసుకోవడంజరుగుతుంది. ప్రజల చేత ఎన్నుకోబడ్డా ప్రజా ప్రతినిధులు ఎవరైతే ఉన్నారో వారు సంక్షేమ పథకాలను ప్రజలకు అందే విధంగా చూడాలి తప్ప ప్రజలను గందరగోళం పడేసే విధంగా ప్రవర్తించకూడదని సమత ప్రకాష్ అన్నారు. ప్రజలకు ప్రజా సంక్షేమం అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అన్నారు.

# వీధి కుక్కలతో జాగ్రత్త

## కాంగ్రెస్ నాయకులు: జంగం రమేష్ గౌడ్

గజ్వేల్:28 జనవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

వీధి కుక్కల నియంత్రణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం



గజ్వేల్– ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో వీధి కుక్కలను తీసుకెళ్లారు వార్డు ఇంచార్జ్ జంగం రమేష్ గౌడ్ మాట్లాడుతూ పెంపుడు కుక్కల పట్ల ఇంటి యజమానులు జాగ్రత్తగా ఉండాలని అలాగే వీధి కుక్కలు సమూహం వద్ద చిన్న పిల్లలు వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో అన్ని వార్డులలో కుక్కల నియంత్రణ కోసం మున్సిపల్ శాఖ ప్రత్యేక కార్యక్రమాన్ని చెప్పడం జరిగిందని వార్డులో కుక్కలు సమూహం ఉన్నట్లయితే మున్సిపల్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు జంగం బలరాం గౌడ్ నరేష్ యాదగిరి మల్లారెడ్డి బండ్ల స్వామి నారాయణరెడ్డి మున్సిపల్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు

# వన్ నేషన్ వన్ స్టూడెంట్ ఐడి గా అపార్

## డిజి లాకర్ తరహాలో ఏ బి సి అకాడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్ ఎడ్యులాకర్



మెదక్ జనవరి 28, ప్రజా కలం ప్రతినిధి పెద్ద శంకరంపేట ఆధార్ తరహాలో అపార్ కార్డ్ ఒక కార్డుతో విద్యార్థి విద్యా ప్రయాణంతో కూడిన సమగ్ర వివరాలు పెద్ద శంకరంపేట మండల విద్యాధికారి వెంకటేశం ఆధార్ తరహాలో విద్యార్థుల కోసం ప్రత్యేక గుర్తింపు కార్డు ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం గత జులై 20 23 సంవత్సరాల నుండి అమలులోకి తెచ్చింది దేశవ్యాప్తంగా ప్రభుత్వ మరియు గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలో, కళాశాలలో అంటే కేజీ నుండి పీజీ వరకు చదువుతున్న ప్రతి విద్యార్థికి ఆపార్ (ఆటోమేటెడ్ పర్మినెంట్ అకాడమిక్ రిజిస్ట్రీ) గుర్తింపు కార్డును ఇస్తారు. దీనికోసం విద్యార్థుల తల్లిదండ్రుల నుండి పోషకుల కంటెంట్ ఫామ్ (ఒప్పంద పత్రాలు) విద్యార్థులు చదివే విద్యాసంస్థలో ఇవ్వాల్సి ఉంటుంది. అయితే తల్లిదండ్రులు వారి పిల్లల ఆధార్, తల్లిదండ్రుల ఆధార్ లు ఖచ్చితమైన సమాచారంతో వివరాలతో కూడిన కన్సెంట్(అంగీకార పత్రం)ఫామ్ ఇవ్వాలి. అప్పుడు విద్యాసంస్థలు విద్యార్థులు వారిగా ఆ వివరాలను ఆన్లైన్లో యుడైస్ లో జనరల్ మరియు ఎడ్యుకేషనల్ ప్రొఫైల్ లో నమోదు చేస్తారు.

అప్పుడు ప్రభుత్వం ఒక్కొక్క విద్యార్థికి ఒక్కొక్క ప్రత్యేక గుర్తింపు అపార్ నంబరును కేటాయిస్తారు. దీనితో భవిష్యత్తులో సులువుగా వారి వివరాలను వారి విద్య ప్రయాణాన్ని, వారి సమగ్ర వివరాలు తెలుసుకోవచ్చు. కేంద్ర ప్రభుత్వం ఈ బాధ్యతను నేషనల్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ ఫోరం కు అప్పగించింది. ఈ 17 అంకెలున్న నంబర్తో దేశంలో కేజీ నుండి పీజీ వరకు చదివే సమగ్ర వివరాలు పొందుపరుస్తారు. పాఠశాలలో చేరినప్పటి నుండి చదువు పూర్తయ్యే వరకు పూర్తి వివరాలను ఇందులో పొందుపరుస్తారు.

ఈ కొత్త కార్డును ఆధార్ కార్డు నెంబర్తో పాటు ఏబిసి అకాడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్ అనే ఎడ్యు లాకర్ను ,డిజి లాకర్ లాగా అనుసంధానిస్తారు. అపార్ వలన విద్యార్థుల వివరాలను సులభంగా నమోదు చేయటం, ఒక విద్యా సంస్థ నుండి ఇంకో విద్యా సంస్థ కు మారినప్పుడు విద్యార్థుల వివరాలు నమోదుకు ఇబ్బంది ఉండదు.

నకిలీ విద్యార్థులకు అవకాశం ఉండదు. విద్యార్థులకు కూడా సర్టిఫికెట్ల డిజిటలైజేషన్ వలన సులభంగా వారి వెంట తీసుకెళ్లొచ్చు అని, ఏదేని పరిస్థితులలో సర్టిఫికెట్లు పోగొట్టుకున్న ఆన్లైన్ లో అపార్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చు అని పెద్ద శంకరంపేట్ ఎంఈఓ వెంకటేశం అన్నారు. పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు తొందరగా స్పందించి, వారి పిల్లల వివరాలు వారి పిల్లలు చదివే పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఖచ్చితత్వం తో కూడిన కన్సెంట్ ఫారం అందించాలని కోరారు. ఏమైనా సందేహాలు ఉన్నా, ఏదైనా సహాయ సహకారాలు అవసరమున్న మండల వనరుల కేంద్రం లో సి ఆర్ పి మరియు యం ఐ ఎన్ లు అందుబాటు లో ఉంటారని ఏం.ఇ.ఓ తెలిపారు.

## స్థానికత ఆధారంగా ఉపాధ్యాయుల

# రీ అలకేషన్ చేపట్టాలి

## జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్

గజ్వేల్:28 జనవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ గజ్వేల్ మండల శాఖ ఆధ్వర్యంలో సమస్యల సేకరణ కార్యక్రమం చేపట్టారు. గజ్వేల్ మున్సిపల్ లోని ముట్రాజు పల్లి, ఆర్ అండ్ ఆర్ కాలనీ, సంగాపూర్, బాయ్స్ హబ్, గర్ల్స్ హబ్ లోని ఉన్నత పాఠశాలలు, బంగ్లా వెంకటాపూర్, మక్త మసాన్ పల్లి, రంగం పేట్, కోమటి



బండ, ధర్మారెడ్డి పల్లి, గిరిపల్లి, జాలిగామ తదితర పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్ మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధనకోసం ఉద్యమాలు చేసి, సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో 317 జి వో ద్వారా ఉపాధ్యాయులను స్థానికత కోల్పోయేలా ఇతర జిల్లాలకు కేటాయించడం అన్యాయమని,నూతన తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత కొంత మంది ఉపాధ్యాయులను సొంత జిల్లాలకు తీసుకవచ్చినప్పటికి, ఇంకా కొంత మంది సొంత జిల్లాలకు దూరంగా వున్నారని, స్థానికత ఆధారంగా వెంటనే వారిని సొంత జిల్లాలకు రీ అలకేషన్ చేయాలనీ డిమాండ్ చేసారు.మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 కింద నెల మొదటి తారీఖున వేతనాలు చెల్లించాలని,సర్వీస్ రూల్స్ రూపొందించి అమలు చేయాలనీ, కాంట్రిబ్యూటరీ పెన్షన్ ను రద్దు చేసి, పాత పెన్షన్ ను పునరుద్దరించాలని, పిఆర్ సి ని వెంటనే అమలు చేయాలని, పెండింగులో ఉన్న మెడికల్, జిపిఎఫ్ లోన్స్, పార్ట్ ఫైనల్స్, ఇతర బకాయిలు వెంటనే విడుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జల్లెల శ్రీనివాస్, జిల్లా కౌన్సిలర్ దమ్మని మల్లయ్య,మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తాళ్ల నాగరాజు, గోక విద్యా సాగర్,సీనియర్ నాయకులు పెంటయ్య,పర్వతం నర్సయ్య,శ్రీనివాస్, సురేష్ తదితరులు పాల్గొన్నారు

# ఏయూ లో"ఐ. సి. ఐ. ఫ్. ఎమ్.ఇ డి.ఇ 2025 " ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ముగింపు.



**హైదరాబాద్, జనవరి 28 (ప్రజాకలం ప్రతినిధి):** ఘట్కేసర్ మండలం వెంకటాపూర్ గ్రామంలో గల అనురాగ్ యూనివర్సిటీ లో మెకానికల్ విభాగం లో రెండు రోజుల ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్"ఐ. సి. ఐ. ఫ్. ఎమ్.ఇ డి.ఇ 2025" ముగిసింది. మొదటి రోజు ముఖ్య అతిథి గా డా. నితిన్ ముట్టిల్, లీడర్,వాటర్ రీసెర్చ్ గ్రూప్ , మెల్బోర్న్ యూనివర్సిటీ, ఆస్ట్రేలియా హాజరయ్యి, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ యొక్క ప్రాముఖ్యత మరియు దాని దుష్ప్రభావం పై ముఖ్య ప్రసంగాన్ని ఇచ్చారు. ఇట్టి కాన్ఫరెన్స్ సావనీర్ ను ముఖ్య అతిథి నితిన్ ముట్టిల్,రిజిస్ట్రార్ డా. పి. భాస్కర రెడ్డి,డీన్ స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ డా. వి. విజయ్ కుమార్ , డీన్ కంప్యూటర్ సైన్స్ డా. జి. విష్ణు మూర్తి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ ఆఫ్ స్ట్రాటజీ పల్లా అనురాగ్ ,కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డా. సికిందర్ బాబా మరియు మెకానికల్ విభాగ అధిపతి డా.కె. శ్రీనివాస చలపతి ల సమక్షం లో అధికారికంగా విడుదల చేశారు. మొదటి రోజు నితిన్ ముట్టిల్ మరియు ప్రొఫెసర్ ఎల్. శివ రామక్రిష్ణ, ఉస్మానియా యూనివర్సిటీ లు వివిధ పరిశోధకుల పరిశోదనా ప్రదర్శనలకు నిర్ణేతలు గా పాల్గొన్నారు. రెండవ రోజు ముఖ్య అతిథిగా డా. వి. వాసు, ప్రొఫెసర్ ,నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ,వరంగల్ హాజరయ్యి, ఇండస్ట్రీ 5.0 యొక్క ప్రాముఖ్యత పై ముఖ్య ప్రసంగాన్ని ఇచ్చారు.

దేశం లోని వివిధ రాష్ట్రాల్లో ని కళాశాల అధ్యాపకులు,పరిశోధకులు 50 మంది హాజరయ్యి తమ పరిశోధనలను ప్రొఫెసర్ వాసు, ప్రొఫెసర్ ఫణీంద్ర కిరణ్ చాగంటి, బిట్స్ హైదరాబాద్ ల ముందు ప్రదర్శించారు. ఇట్టి కాన్ఫరెన్స్ ముగింపు కార్యక్రమానికి లో ముఖ్య అతిథి ప్రొఫెసర్ వి. వాసు, వైస్ ఛాన్సలర్ డా. అర్చన మంత్రి , డా. వి. విజయ్ కుమార్, డా. సికిందర్ బాబా మరియు డా. కె. శ్రీనివాస చలపతి, డా. టి. క్రిష్ణయ్య , డా. యన్. మదన్ మోహన్ రెడ్డి, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. అనురాగ్ యూనివర్శిటీ తేజస్ 2025 ప్రాజెక్ట్ ఎక్స్పో లో మెకానికల్ విభాగానికి చెందిన విద్యార్థులు శేఖర్,నిఖిల్ , హృశికేష్, సాయి లాతవ్య, రక్షిత్ రాజ్ మరియు వినయ్ కుమార్ ల కు రెండవ బహుమతి లభించింది. మొత్తం 220 ప్రాజెక్టుల ప్రదర్శన లో రెండవ ఉత్తమ ప్రాజెక్ట్ గా ఎంపిక అయ్యింది. ఈ కార్యక్రమం లో డీన్ స్కూల్ అఫ్ ఇంజినీరింగ్ డా. వి . విజయ్ కుమార్ కుమార్ ,మెకానికల్ విభాగ అధిపతి డా. కె. శ్రీనివాస చలపతి, తేజస్ ప్రాజెక్ట్ ఎక్స్పో కన్వీనర్ డా. యన్. మదన్ మోహన్ రెడ్డి , తేజస్ కోఆర్డినేటర్ డా. బి. పి. మద్దిలేటి,ప్రాజెక్ట్ గైడ్ సి. స్రవంతి, ఇతర అధ్యాపకులు మరియు విధ్యార్థులు పాల్గొన్నారు.

# అత్యాచారం కేసులో కోర్టు తీర్పు

## 20 ఏళ్ల జైలు శిక్ష విధించిన కోర్టు



**కంటోన్మెంట్: జనవరి 28 ప్రజాకలం ప్రతినిధి**

బాలిక పై అత్యాచారయత్నం చేసిన కేసులో 20 ఏళ్ల జైలు శిక్షని విధిస్తు కోర్టు తీర్పునిచ్చింది. రెండేళ్ల పాటు విచారణ చేపట్టిన ఫోక్సో కోర్టు జడ్జీ తీర్పునిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. నిందితుడు దీపక్ ను మహంకాళీ పోలీసులు జేలుకు తరలించారు. 2023లో కేసు నమోదు చేయగా వేగంగా విచారణ చేపట్టిన తుది తీర్పు రావడంతో బాధిత కుటుంబలో కోర్టు పై నమ్మకం పెరిగింది. దీనితో భవిష్యత్తులో మరొకరు ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడేందుకు వెన్నులో వనుకు పుట్టేందుకు అవకాశం ఉంది.

# జర్నలిస్ట్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

జమ్మికుంట : ప్రమాదవశాత్తు గాయపడి క్షతగాత్రునిగా మిగిలిన పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం చిన్న రాత్పల్లి గ్రామానికి చెందిన బందేల రాజశేఖర్ ఈనెల 4వ తారీఖు నా విధులు నిర్వర్తించుటకు పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోకి వెళుతుండగా తన ద్విచక్ర వాహనం నుండి క్రిందపడి తీవ్ర గాయాలు అవడంతో శస్త్ర చికిత్స ద్వారావైద్యులు ఆయన కుడి కాలు తొలగించారు .విషయం తెలుసుకున్న హుజురాబాద్ నియోజకవర్గం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్ష , కార్యదర్శులు సౌడమల్ల యోహాన్ ,ఏబూసి సంపత్, ఆధ్వర్యంలో రాజశేఖర్, కుటుంబానికి ఆదివారం రోజున ఆర్థిక సహాయాన్ని అందించి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు .ఆ తర్వాత ఎస్ ఆర్ కే డైరీ చైర్మన్ బండారి మారుతి కూడా తమ సంస్థ ద్వారా గాయపడిన జర్నలిస్టు కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు .ఫోన్ ద్వారా క్షతగాత్రుడిని పరామర్శించిన మారుతి మాట్లాడుతూ భవిష్యత్తులో ఏ జర్నలిస్టుకు ఏ ఆపద ఎదురైన అందుబాటులో ఉండి ఆదుకుంటానని హామీని ఇచ్చారు .

# జిల్లాలో ఆ నేతల చూపు బీజేపీ వైపు

- బిఆర్ఎస్ అది నాయకత్వంపై సన్నగిల్లుతున్న ఆశలు
- త్వరలో ఉమ్మడి కార్యచరణ అంటూ జోరుగా ప్రచారం
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎవరున్నా వారికి లాభామే

పెద్దపల్లి : ఓడలు బళ్ళు... బళ్ళు ఓడల వుతాయానే నానుడి వట్టిగా పుట్టలేదని పిస్తున్నది బిఆరెఎస్ నాయకులను చూస్తుంటే... ఉద్యమం కోసం పుట్టిన తెలంగాణ రాష్ట్ర సమితి కాస్త తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక, పార్టీగా మారింది. ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ప్రజల మధ్యలో పదేళ్లు పాలన చేసింది. అయితే ఉద్యమ సమయంలో దేనికోసం పోరాటం చేశారో నాయకులు పదవులు వచ్చిన తర్వాత పూర్తిగా మరిచిపోయా రు. దీంతో ప్రజలు కాంగ్రెస్ ప్రభు త్వానికి అవకాశం ఇచ్చారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ప్రదర్శించిన విజ్ఞతకు రాజకీయ మేధావులు విస్తు పోయారు. ప్రజలు తలుచుకుంటే దేనికైనా సిద్దమే అనే సంకేతాన్ని ప్రస్తుత ప్రభుత్వానికి తెలియ జెప్పారు. ఇక అసలు విషయం లోకి వస్తే మళ్ళీ వచ్చే ఎన్నికల నాటికి రాజు ఎవరో బంటు ఎవరో తెలియని పరిస్థితి బీ ఆర్ ఎస్ పార్టీలో నెలకొంది. మొదట్లో పార్టీ నుండి పలువురు గెలిచిన ఎమ్మెల్యే అభి వృద్ధి పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వంలోకి వెళ్లినా, ఓడిపోయిన ఎమ్మెల్యేల పరిస్థితి ఎటూ పాలు పోవడం లేదు. ప్రస్తుతం కాంగ్రెస్ కు గట్టి పోటీగా ఉన్న బీజేపీ పార్టీ తమకు ప్రత్యామ్నాయంగా చేసుకోవాలనే ఆలోచనలో మాజీలు ఉన్నట్లు ప్రచారం జోరుగా సాగుతున్నది. అయితే ఇప్పటికే బిజిపిలో అంతర్గత పోరు కాస్త బయటకు పొక్కడంతో ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితిలో ఉన్నట్లు సమాచారం. ఎలాగు కేంద్రం లో బీజేపీ అధికారంలో ఉండగా బిఆరెఎస్ మాజీ ఎమ్మెల్యేలు ఆ పార్టీలోని కీలక నేతలతో మంతనాలు కొనసాగుతున్నా యానే సంకేతాలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతు న్నాయి. ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో అయితే ముమ్మందు ఏమైనా పదవులు దక్కే అవకాశాలు ఉంటాయని, ఆ తర్వాత పట్టించుకునే నాథుడు ఉండరని వారి కింది స్థాయి నాయకులు కూడా సూచిస్తుండటం గమనార్హం. ఇప్పటికి బిఆరెఎస్ నుండి గెలిచిన ఎమ్మెల్యేలు మరి కొంతమంది కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సమాలోచనలు సాగుతున్నాయని జాతీయ మీడియాలో కథనాలు వస్తూనే వున్నాయి. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు అంశంలో బిఆరెఎస్ నేతలకు చుక్కెదురయ్యిందనే చెప్పాలి.

దింతో మిగతా వారికి కూడా బలం చేకూరినట్లయ్యింది. గెలిచిన ఎమ్మెల్యేలకు నియోజకవర్గంలో అభివృద్ధి జరగాలంటే సీఎంను కలవక తప్పని పరిస్థితి. పట్టుమంటే కప్పకు కోపం విడవమంటే పాముకు కోపంలా మారింది వీరి పరిస్థితి. ఇక తప్పని పరిస్థితుల్లో పార్టీ మారడమే శరణ్యం అనుకుంటున్నారు మరి కొంతమంది ఎమ్మెల్యేలు. ఇప్పటికే బిఆరెఎస్ అధినేతలపై పలు అవినీతి ఆరోపణలతో విచారణలు సాగుతున్నాయి. దీంతో పాలు పోని కింది స్థాయి నాయకులు, మాజీలు తమ తట్టాబుట్టా సదురుకునే ప్రయత్నంలో నిమగ్నమయ్యారనే ప్రచారం జోరందుకున్నది... వీరి ప్రయత్నాలు ఏమేరకు సఫలం అవుతాయో వేచి చూడాలి.

# బీసీ మంత్రంపైనే బీజేపీ ఆశలు

హైదరాబాద్ : సౌత్పై పట్టుకోసం బీజేపీ ప్రయత్నిస్తోంది. ముఖ్యంగా తెలంగాణపై స్పెషల్ ఫోకస్ పెట్టింది. ఈ సమయంలోనే తెలంగాణ బీజేపీ కొత్త అధ్యక్షుడి ఎంపిక తెరపైకి వచ్చింది. చాలామంది నేతలు అధ్యక్ష పదవిని ఆశిస్తున్నారు. కాషాయ పార్టీ అధిష్టానం మాత్రం ఈటెల రాజేందర్ వైపే మొగ్గు చూపుతున్నట్టు తెలుస్తోంది. రాజకీయ వ్యూహాలు రచించడం, వాటిని పకడ్బందీగా అమలు చేయడంలో ప్రస్తుత బీజేపీ పెద్దలు ఎక్స్పర్ట్స్. బీజేపీ ఓ ప్లాన్ చేస్తుంది.. దానికి కౌంటర్ ఇవ్వాలనే ఆలోచన కూడా రాజకీయ ప్రత్యర్థులకు రాకుండా జాగ్రత్తపడతారు. గతంలో అలా ఎన్నో వ్యూహాలు రచించి అమలు చేశారు. రాజకీయ లబ్ధి పొందారు. వేరే రాష్ట్రాల సంగతి ఎలా ఉన్నా.. ఇప్పుడు బీజేపీ పెద్దల దృష్టి తెలంగాణపై పడింది. రాష్ట్రంలో పట్టుకోసం కమలదళం ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలోనే కొత్త అధ్యక్షుడి ఎంపిక అంశం తెరపైకి వచ్చింది. ప్రస్తుతం తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా కిషన్ రెడ్డి ఉన్నారు. అటు కేంద్రంలోనూ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఈ రెండు బాధ్యతలతో కిషన్ రెడ్డికి పని భారం పెరుగుతోంది. దీంతో తెలంగాణ బీజేపీ కొత్త సారథిని నియమించాల్సి వస్తోంది. అయితే.. అధ్యక్ష పదవి కోసం చాలామంది నేతలు గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఆర్ఎస్ఎస్ నేపథ్యం ఉన్నవారు, ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలు ప్రెసిడెంట్ పోస్టు కోసం పోటీ పడుతున్నారు. కానీ.. బీజేపీ పెద్దలు మాత్రం మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ వైపే మొగ్గు చూపుతున్నట్టు పొలిటికల్ సర్కిల్లో చర్చ జరుగుతోంది. ఈటెల రాజేందర్ తెలంగాణ రాజకీయాల్లో పరిచయం అక్కర్లేని నేత. తెలంగాణ ఉద్యమంలో ఈటెల పాత్ర మరువలేనిది. తొలి తెలంగాణ ప్రభుత్వంలో ఈటెల మంత్రిగా పనిచేశారు.



రెండోసారి కూడా కేసీఆర్ మంత్రివర్గంలో కీలక శాఖలు నిర్వహించారు. అన్ని పార్టీల నేతలతో ఈటెలకు మంచి సంబంధాలు ఉన్నాయి. ముఖ్యంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలతోనూ సత్సంబంధాలు ఉన్నాయి. వివాదాలకు దూరంగా ఉంటారనే పేరుంది. ఏ విషయంపై అయినా జాగ్రత్తగా మాట్లాడతారు. అందుకే బీజేపీ ఈటెల వైపు మొగ్గుచూపుతోందని తెలుస్తోంది. బీజేపీ తెలంగాణలో బీసీ మంత్రాన్ని నమ్ముకున్నట్టు తెలుస్తోంది. అందుకే ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన ఈటెలకు బాధ్యతలు అప్పగిస్తే.. రాజకీయంగా లబ్ధి జరగవచ్చని కమలం పార్టీ పెద్దలు భావిస్తున్నట్టు సమాచారం. అంతేకాకుండా ఈటెల సతీమణిది రెడ్డి సామాజికవర్గం. ఇది కూడా తమకు కలిసొస్తుందని బీజేపీ నమ్ముతున్నట్టు తెలుస్తోంది. అటు ఇతర బీసీ కులాల్లోనూ ఈటెలకు మంచి ఫాలోయింగ్ ఉంది. దీన్ని తమకు అనుకూలంగా మార్చుకోవా లని కాషాయదళం భావిస్తున్నట్టు బీజేపీలో చర్చలు జరుగుతున్నాయి.

ఇటీవల కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కొత్త అధ్యక్షుడి ఎంపికపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బీజేపీ అధ్యక్షుడు కావాలంటే ఆర్ఎస్ఎస్ నేపథ్యం అవసరం లేదని స్పష్టం చేశారు. ఆయన చేసిన ఈ కామెంట్స్ చర్చనీయాంశంగా మారాయి. ఈటెలను దృష్టిలో పెట్టుకొనే ఈ వ్యాఖ్యలు చేసినట్టు చర్చ జరిగింది.

# గద్దర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి.

## - తెలంగాణ మాల మహానాడు మండల నాయకులు దాతర్ పల్లి భాస్కర్.



సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి జనవరి 28. ప్రజాయుద్ధ నౌక గద్దర్ పై కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ మాల మహానాడు మండల నాయకులు దాతర్ పల్లి భాస్కర్ అన్నారు. మంగళవారం రాయపోల్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పద్మ అవార్డులు ప్రకటనలో గద్దర్ పేరు ప్రస్తావన వస్తే బరాబర్ గద్దర్ కు ఎట్లా అవార్డు ఇస్తాం. బిజెపి కార్యకర్తలను చంపిండు, చంపిన వారిపై పాటలు పాడిండు. నక్సలైట్ భావజాలం ఉన్న గద్దర్ కు ఎందుకు ఇవ్వాలంటూ తీవ్రంగా విమర్శించాడు. అంటే బిజెపి భావాజలం ఉండి బిజెపి నాయకులకు గులాంగిరి చేసిన వారికే అవార్డులు ఇస్తారా...? బండి సంజయ్ కి గద్దర్ నక్సలైట్ బాబా జాలం ఇప్పుడు కనిపించిందా...? మీకు గతంలో రాజ్యాంగాన్ని పరిరక్షించాలని మిమ్మల్ని స్వయంగా గద్దర్ కలిసినప్పుడు భావజాలం కనిపించలేదా...? గద్దర్ మృతి చెందినప్పుడు స్వయంగా హోంమంత్రి అమిత్ షా, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశంలో గద్దర్ చేసిన పోరాటాలు, పాటలు కీర్తిస్తూ లేఖ రాసినప్పుడు నక్సలైట్ భావాజాలం కనిపించ లేదా...? అలాగే సమతా మూర్తి రామాం జనేయ విగ్రహావిష్కరణలో ప్రధానమంత్రితో కలిసి గద్దర్ కూడా పాల్గొన్నారు. అప్పుడు గద్దర్ నక్సలైట్ బావజలం కనిపించలేదా...? ప్రస్తుతం మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ కూడా నక్సలైట్ బావజలం ఉన్న అనే వ్యక్తే కదా ఆయనకు ఎలా ఎంపీ టికెట్ ఇచ్చారు...? ఇప్పుడు రాష్ట్ర అధ్యక్ష పదవిలో పోటీలో ఎందుకు అవకాశం కల్పిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి పద్మ అవార్డు ఇచ్చిన మందకృష్ణ మాదిగ కూడా నక్సలైట్ భావజాలం ఉన్న వ్యక్తి కదా ఆయనకెలా ఇచ్చారని ప్రశ్నించారు. గద్దర్ తన జీవితాంతం అవార్డుల కోసం రివార్డుల కోసం ఎప్పుడు పాకలాడలేదని, ఎవరి మెప్పుకోసం బానిసలాగా పనిచేయలేదన్నారు. గద్దర్ కు ప్రజలు ఇచ్చిన గద్దర్ అనే పేరే పెద్ద అవార్డు. దానికి మించిన అవార్డు ఉందాన్నారు. ఎంతో ఉన్నత చదువులు చదివి కూడా ఉద్యోగాన్ని సైతం త్యాగం చేసి ప్రజల కోసం కాలికి గజ్జకట్టి భుజాన గొంగడి వేసుకోని ప్రజలను చైతన్యవరచాడు. చంద్రబాబు నాయుడు గద్దర్ పై కాల్పులు జరిపినప్పుడు బిజెపి నాయకుడు దత్తాత్రేయ ఎందుకు కౌగిలించుకున్నాడు. పార్లమెంటుకు అంబేద్కర్ పేరు పెట్టాలని, పార్లమెంట్ ముందు అంబేద్కర్ విగ్రహం పెట్టాలని ఎల్ .కె.అద్వానీని కలిసినప్పుడు గద్దర్ నక్సలైట్ బాబాజాలం గుర్తుకు రాలేదా...? గుజరాత్ నాయకుల చెప్పులు మోస్తూ, టీలు అందించే మీకు గద్దర్ ను విమర్శించే నైతిక అర్హత లేదన్నారు. గద్దర్ జీవితాంతం కుల మతాలకతీతంగా సబ్బండ వర్గాల ప్రజల కోసం దళిత బహుజనుల ఆత్మగౌరవ పోరాటం కోసం బుద్ధుడు, పూలే, అంబేద్కర్ ఆశయాల సాధన కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటం చేశాడు. వెన్నులో తూటాలను దాచుకొని ప్రజల కోసమే పాటలు పాడుతూ ప్రజలను చైతన్యం చేసిన మహోన్నతను వ్యక్తిని విమర్శిస్తే ఊరుకునే ప్రసక్తి లేదన్నారు. గద్దర్ ను అవమానపరిచినందుకు బండి సంజయ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనియెడల తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాల మహానాడు దౌల్తాబాద్ అధ్యక్షులు బొల్లం రాజేష్, నాయకులు సొక్కం స్వామి, రాంపల్లి విష్ణు, శ్రీరాముల సుధాకర్, శ్రావణ్ కుమార్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ల కోసమే ఈ యుపిఎస్

గజ్వేల్:28 జనవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

ఇటీవల జనవరి 24న ఆర్థిక శాఖ కేంద్ర ఆర్థిక శాఖ యూనిఫైడ్ పెన్షన్ విధానం పై జారీచేసిన నోటిఫికేషన్ ను వ్యతిరేకిస్తూ జిల్లా వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర కంట్రీబ్యూటరీ పెన్షన్స్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో యుపిఎస్ ప్రతులను దగ్ధం చేస్తూ తీవ్ర నిరసనలు జరిగాయి. మంగళవారం గజ్వేల్ బాలుర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మల్లికార్జున్, డివిజన్ అధ్యక్షులు రాజు మాట్లాడుతూ సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని




గత దశాబ్ద కాలంగా తీవ్ర పోరాటం చేస్తుంటే ఇప్పుడు కేంద్ర ఆర్థిక శాఖ కార్పొరేట్ శక్తులకు తలొగ్గి ఈ యుపిఎస్ విధానం తీసుకురావడం ప్రజాస్వామికమని ఇది కేవలం షేర్ మార్కెట్లోకి నిరంతరాయంగా పెట్టుబడులు పెట్టే విధంగా ఉందే తప్ప, ఈ విధానంలో ఉద్యోగ ఉపాధ్యాయ కుటుంబ సామాజిక భద్రత కోణం లేదని తీవ్రంగా విమర్శించారు. ఈ విధానం వల్ల ఉద్యోగి తన సర్వీస్ కాలంలో జమ చేసిన ప్రతినెల బేసిక్ ప్లస్ డి ఏ లో 10 శాతం చొప్పున జమ చేసిన సొమ్మును ఎన్పీఎస్ ట్రస్ట్ కు బదిలీ చేసిన తర్వాతనే ఉద్యోగికి సర్వీస్ పెన్షన్ నిర్ణయించడం అనేది అత్యంత దారుణమైన చర్య అని దీన్ని సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులందరూ కూడా ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు కంట్రిబ్యూషన్ లేకుండా పెన్షన్ అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు అని సుప్రీంకోర్టు నకారా కేసును గుర్తు చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ గౌడ్, ఈ కార్యక్రమంలో లెక్చరర్ లు ప్రకాష్,రాజీ రెడ్డి, అబ్దుల్, మల్లేశం, నరేష్ రెడ్డి, మాధురి, జ్యోతి, లవ కుమార్, ఉపేందర్, కార్తీక్, ప్రసాద్, పాషా పాల్గొన్నారు

# పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

### రూ.2 కోట్ల నిధులు అందించిన

### మాజీ రాజ్యసభ సభ్యుడు సంతోష్ కుమార్

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి)జనవరి 28:

వేల్పూర్ మండల కేంద్రంలో మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ నిధులతో మంజూరైన పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.25 లక్షలతో రిన్నోవేషన్ పనులకు, రూ.20 లక్షలతో ముదిరాజ్ సంఘ భవన నిర్మాణ పనులకు,



మండల కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో రూ. 35 లక్షలతో వుడెన్ ఫ్లోరింగ్, ఇతర పనులకు నిర్వహించిన శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ నా స్వంత గ్రామం వేల్పూర్ లో పలు అభివృద్ధి పనులకు మాజీ రాజ్యసభ సభ్యులు జోగిన పల్లి సంతోష్ కుమార్ తన నిధుల నుండి సుమారు రెండు కోట్ల రూపాయలు మంజూరు ఇచ్చారన్నారు.ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీ అధికారంలో లేదని, అభివృద్ధి పనులకు నిధులు తీసుకు రావడం కష్టమవుతున్న తరుణంలో అప్పటి రాజ్యసభ సభ్యులు, స్నేహితులు సంతోష్ కుమార్ ను అడగగానే వేల్పూర్ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు 2 కోట్ల పై చిలుకు నిధులు మంజూరు ఇచ్చినారన్నారు. గ్రామంలో రూ.30 లక్షలు ఇండోర్ స్టేడియం కు, రూ.1కోటి 20 లక్షలు ప్రాథమిక పాఠశాల భవనంకు, రూ.25 లక్షలు ఉన్నత పాఠశాల భవనం కోసం, రూ.20 లక్షలు ముదిరాజ్ సంఘ భవనం, రూ.5 లక్షలు చర్చి గ్రేవీ యార్డ్ కాంపౌండ్ నిర్మాణం, రూ.2 లక్షలు ముస్లీమ్ అంజుమాన్ కమిటీ టాయిలెట్స్ నిర్మాణం కోసం మాజీ రాజ్యసభ సభ్యులు జోగిన పల్లి సంతోష్ కుమార్ నిధులు అందించినట్లు ఈ సందర్భంగా ప్రశాంత్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిఇ మహేందర్, నాయకులు మూగల రాములు, అధికారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల ఆకస్మిక తనిఖీ





నిజామాబాద్,
జనవరి 28:(ప్రజా కలం ప్రతినిధి)

నందిపేట మండలంలోని నూత్ పల్లి, తొండాకూర్ గ్రామాలలో గల ప్రభుత్వ పాఠశాలలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హను మంతు మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. నూత్ పల్లిలోని మహాత్మా జ్యోతిబా పూలే బాలుర గురుకులాన్ని సందర్శించి విద్యార్థుల కోసం వండిన భోజనాన్ని పరిశీలించారు. అన్నం సరిగా లేకపోవడానికి గమనించిన కలెక్టర్, గురుకులానికి కేటాయించిన బియ్యం నాణ్యతను తనిఖీ చేశారు. బియ్యం నాసిరకంగా ఉండడం, బస్తాలకు ట్యాగ్‌లు లెకుండా చిరిగిపోయి కనిపించడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులకు ఫోన్ చేసి నాసిరకం బియ్యం స్థానంలో నాణ్యమైన సన్నబియ్యం కేటాయించాలని ఆదేశించారు. స్టోర్ రూమ్‌లో నిలువ ఉంచిన ఆహార పదార్థాలు, కూరగాయలు, ఇతర సరుకులను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని ఆరా తీశారు. తరగతి



గదులను సందర్శించి విద్యాబోధన తీరును గమనించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు అడిగి వారి సామర్థ్యాన్ని అంచనా వేశారు. వార్షిక పరీక్షలు సమీపించినందున సిలబస్ పూర్తి చేసి పునఃశ్చరణ తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారుఆయా సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని అన్నారు. అనంతరం తొండాకూర్‌లోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ సందర్శించి విద్యార్థినీ విద్యార్థులకు వడ్డిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. నాణ్యతతో కూడిన పౌష్టిక ఆహారం అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఆహార పదార్థాలు కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. గత సంవత్సరం పదవ తరగతిలో వచ్చిన ఫలితాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈసారి నూటికి నూరు శాతం విద్యార్థులందరూ అత్యుత్తమ గ్రేడ్లతో ఉత్తీర్ణత సాధించేలా నాణ్యమైన బోధన అందించాలని అన్నారు. పాఠశాలలో అసంపూర్తిగా మిగిలి ఉన్న పనులను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా పూర్తి చేసుకోవాలని సూచించారు. అనంతరం కలెక్టర్ నందిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను పరిశీలించారు. స్థానికంగా నిర్వహిస్తున్న రక్త పరీక్షలు, రోగులకు అందిస్తున్న చికిత్సల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అన్ని రకాల మందులను అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఆసుపత్రిలోని రిజిస్టర్లను తనిఖీ చేసిన కలెక్టర్, స్థానికంగా అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను, సిబ్బందిని ఆదేశించారు. కలెక్టర్ వెంట నందిపేట్ తహసీల్దార్ ఆనంద్, ఎంపీఓ లక్ష్మీప్రసాద్ తదితరులు ఉన్నారు.

# సి.ఈ.ఐ.ఆర్.పోర్టల్ ద్వారా మూడు సెల్ ఫోన్లు సేకరణ

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి)జనవరి 28:

సి.ఈ.ఐ.ఆర్.పోర్టల్ ద్వారా మూడు సెల్ ఫోన్లు సేకరణ నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్ పల్లి మండలం స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న సెల్ ఫోన్ లను సి.ఈ.ఐ.ఆర్ పోర్టల్ ద్వారా సేకరించి మంగళవారం రోజునా తిరిగి సెల్ ఫోన్ బాధితులకు భీంగల్ సి.ఐ. పొన్నం సత్యనారాయణ. ఎస్.ఐ. అనిల్ రెడ్డి చేతులు మీదుగా బాధితులకు సెల్ ఫోన్లు అప్పగించారు. కమ్మర్ పల్లి మండలానికి చెందిన ముగ్గురు సెల్ ఫోన్ బాధితులు. భూమన్న. శ్రీరామ్.సురేష్ సెల్ ఫోన్లు పోగొట్టుకోగా సి.ఈ.ఐ.ఆర్. పోర్టల్ ద్వారా దర్యాప్తు చేసి సెల్ ఫోన్ లను సేకరించి మంగళవారం రోజునా తిరిగి వారికి సెల్ ఫోన్ లను భీంగల్ సీఐ పొన్నం సత్యనారాయణ, కమ్మార్ పల్లి ఎస్.ఐ. జి. అనిల్ రెడ్డి. స్థానిక కమ్మర్ పల్లి పోలీస్ స్టేషన్ లో అప్పగించారు.




# 100 నంబర్ మిస్ యుజ్ చేసిన వ్యక్తికి జైలు శిక్ష

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి)జనవరి 28:

ఈ నెల 27న మద్యం సేవించి డయల్ 100 నంబర్ మిస్ యూస్ చేసి పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన వేల్పూర్ మండల పచ్చల నడుకుడా గ్రామానికి చెందిన. పులి సచిన్ సోమవారం రాత్రి నుంచి అర్ధరాత్రి ఒంటిగంట వరకు మద్యం తాగిన మైకంలో డయల్ 100 కు 7 సార్లు ఫోన్ చేసి పోలీసుల విధులకు ఆటంకం కలిగించి నందుకు పులి సచిన్ ను ఆర్మూర్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ జి గంగారెడ్డి ముందు హాజరుపరచినట్లు ఎస్సై బి సంజీవ్ తెలిపారు. ఆర్మూర్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ జి గంగారెడ్డి సచిన్ కు నాలుగు రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్సై బి సంజీవ్ సూచించారు.



# పేకాట రాయలు అరెస్ట్

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జనవరి 28:

పేకాట స్థావరం పై దాడి నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండల కేంద్రంలోని మోర్తాడ్ బస్టాండ్ లోని యానాం దగ్గర ఎరుకల గల్లీ లో పేకాట ఆడుతున్న 12 మందిని స్థానిక పోలీస్ స్టేషన్ మోర్తాడ్ ఎస్సై వి.విక్రమ్ బృందం సోమవారం రోజున అరెస్టు చేశారు. మోర్తాడ్ యానం ఎరుకల గల్లీలో పేకాట ఆడుతున్న 12 మంది పేకాట రాయులు పేకాట ఆడుతుండగా నమ్మదగిన సమాచారం మేరకు మోర్తాడ్ ఎస్.ఐ. బి. విక్రమ్ ఆధ్వర్యంలో పేకాట ఆడుతున్న పేకాట రాయులను పట్టుకొని వారి వద్ద నుండి Rs 2.35. 470/- రెండు లక్షల 35 వేల నాల్గు వందల 70 రూపాయలు. 7 మొబైల్స్ ఫోన్లను పేకముక్కలను, స్వాదినం చేసుకొని వారిపై కేసు నమోదు చేయనైనది అని మోర్తాడ్ ఎస్.ఐ బి.విక్రమ్ తెలినారు. మోర్తాడ్ యానం ఎరుకల గల్లీలో పేకాట ఆడుతున్న 12 మంది పేకాట రాయులు పేకాట ఆడుతుండగా నమ్మదగిన సమాచారం మేరకు మోర్తాడ్ ఎస్.ఐ. బి. విక్రమ్ ఆధ్వర్యంలో పేకాట ఆడుతున్న పేకాట రాయులను పట్టుకొని వారిపై కేసు నమోదు చేశారు. మోర్తాడ్ మండల కేంద్ర పరిధిలోని ఆయా గ్రామాల ప్రాంతంలో పేకాట నిర్వాహకుల పై చర్యలు తీసుకోవడంలో మోర్తాడ్ పోలీసులు చూసిచూడనట్లుగా వ్యవహరించడం వల్లనే యదేచ్ఛగా మోర్తాడ్ మండల ప్రాంతంలో పేకాట స్థావరాలను పేకాట నిర్వాహకులు కొనసాగిస్తున్నారని పలువురు మోర్తాడ్ మండల ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు.







ప్రజా కలం ప్రత్యేకం..

### మౌని అమావాస్య పై ప్రజా కలం దినపత్రిక ప్రత్యేక కథనం....

# నేడే మౌని అమావాస్య...

## - నదుల్లో పుణ్య స్నానం ఆచరించనున్న భక్తులు





**హైదరాబాద్, , ఎల్లారెడ్డి జనవరి 28 ప్రజా కలం ప్రతినిధి :**

పుష్య మాసంలో వచ్చే అమావాస్యను మౌని అమావాస్యగా జరుపుకుంటారు. ఇది జనవరి లేదా ఫిబ్రవరి నెలల్లో వస్తుంది. మౌని అమావాస్యను చాలా పవిత్రమైన పర్వదినంగా భావిస్తారు మరియు నదుల్లో పవిత్రస్నానాలు ఆచరిస్తారు. స్నానం యొక్క పవిత్రత రెండు లేదా ఎక్కువ నదులు కలిసేచోట చేస్తే పెరుగుతుంది. మరో ముఖ్య విషయం మౌని అమావాస్య సాధారణంగా ఆంగ్ల సంవత్సరపు మొదటి అమావాస్యగా మరియు మహాశివరాత్రి ముందు ఆఖరి అమావాస్యగా వస్తుంది.

**మౌని అమావాస్య ప్రాముఖ్యత**

మౌని అమావాస్యను మౌనంగా ఉండే అమావాస్య అని కూడా అంటారు. ఈరోజు , సాధువులు మౌనంగా ఉంటారు. దీన్ని జ్ఞానంను నిద్రలేపే చర్యగా భావించి , దానికోసం మాటలు అవసరం లేదని భావిస్తారు. ఏమీ చెప్పవలసిన అవసరం కానీ , చెప్పగలిగేందుకు కూడా ఏమీ ఉండదని నమ్ముతారు. గంగానది నీరు మౌని అమావాస్య నాడు అమృతంగా మారుతుందని నమ్ముతారు. దీనివల్ల ఆరోజు స్నానం చేయటానికి గంగానది ముఖ్యమైన నదిగా మారింది. గంగానదిలో స్నానం చేయటానికి కూడా మౌని అమావాస్య కూడా మేటి రోజు. కొంతమంది భక్తులు మాఘమాసం మొత్తం గంగానదిలో స్నానం చేయాలని వ్రతం చేపడతారు. వారు పుష్య పూర్ణిమ నాడు మొదలుపెట్టి , మాఘ పూర్ణిమ నాడు వ్రతాన్ని పూర్తి చేస్తారు. ఈ రోజు ఎంత ముఖ్యమైనదంటే 5 కోట్ల కన్నా ఎక్కువ మంది భక్తులు అలహాబాద్ సంగమ్ ఘాట్ల దగ్గర చేరి పవిత్రస్నానం ఆచరిస్తారు.మౌని అమావాస్య రోజును మాఘి అమావాస్య అని కూడా అంటారు. ఇది ఉత్తరభారతం వారు పాటించే క్యాలెండర్ లో మాఘమాసం లో వస్తుంది

**మౌని అమావాస్య ఆధ్యాత్మిక విశిష్టత**

మౌని అమావాస్య పదాల్లో ఉన్న ఆధ్యాత్మిక తత్వం చాలా గొప్పది. మౌని అమావాస్య పదాలను మౌని , అమ మరియు వాస్యగా విడగొట్టవచ్చు. మౌనికి అనువాదం - మాట్లాడకుండా మౌనంగా ఉండటం , అమ - చీకటి మరియు వస్య - కామం. అమావాస్యకి మరో అర్థం కలిసి వెతకడం. దీని అర్థం పగటిపూట మౌనంగా ఉండి చీకటిని , కామాన్ని తొలగించుకోవాలని.

చంద్ర దేవుడు లేదా చందమామ మన మనస్సులను నియంత్రించే గ్రహమని నమ్ముతారు. మౌని అమావాస్య నాడు చంద్రుడు ఉండడు. ఈ రోజు మాట్లాడే మాటలు లేదా నిర్ణయాలు మంచి ఫలితాలను ఇవ్వవు.

భగవాన్ శ్రీకృష్ణుడు భగవద్గీతలో చెప్పినట్లు - 'మన మనస్సే మనకి గొప్ప స్నేహితుడు , అందుకని దానికి సరిగ్గా శిక్షణనిస్తే నియంత్రణలో ఉంటుంది. దానికి మీమీద నియంత్రణనిస్తే అదే గొప్ప శత్రువుగా మారవచ్చు.'

శరీరాన్ని , మనస్సును , ఆత్మను శుద్ధిచేసుకునే పవిత్రనదుల్లో స్నానం మరియు మౌనంగా ఉండే సంప్రదాయానికి కూడా కారణం ఇదే కావచ్చు.

**మౌని అమావాస్యను ఎలా జరుపుకోవాలి?**

సాంప్రదాయంగా , భక్తులు మౌని అమావాస్య రోజు ఉపవాసం ఉంటారు. మౌనవ్రతం చేస్తారు మరియు ఒక్క మాట కూడా మాట్లాడకుండా జాగ్రత్తపడతారు. గంగానదిలో స్నానం కూడా తప్పనిసరిగా భావిస్తారు. మీరు సాంప్రదాయకంగా మౌని అమావాస్యను జరుపుకోలేకపోతే , మీరు అదే ఫలితం కోసం ఈ కింది ఆచారాలను పాటించవచ్చు.

మీరు గంగానదిలో స్నానం చేయలేకపోతే మీ ఇంట్లో గంగానది నీళ్ళు కొంచెం ఉన్నట్లయితే , అందులో కొన్ని చుక్కలను స్నానం చేసే నీళ్ళకి జతచేయండి. మీరు స్నానం చేసే ముందు ఈ మంత్రాన్ని చదవవచ్చు.

'గంగేచ యమునేచైవ గోదావరి సరస్వతి ,
నర్మదా సింధు కావేరి జలేస్మిన్ సన్నిధుం కురు'

పై మంత్రం భారత ఉపఖంఢంలోని అన్ని పవిత్రనదుల ఆశీర్వాదాన్ని మరియు తమ అంశలను మీ స్నానం చేసే నీటిలో చేరేలా చేస్తుంది.

**పితృపూజ**

పితృపూజ చేయటానికి మౌని అమావాస్య మంచిరోజు. ఈ సందర్భంలో మీరు మీ పూర్వీకులను గుర్తు చేసుకుని , వారి జ్ఞాపకాలను గౌరవిస్తూ , వారి ఆశీస్సులు కూడా కోరవచ్చు.

**ధ్యానం**

ధ్యానం చేయండి మరియు మంత్రాల ఉఛ్చారణలు మరియు సంగీతం కూడా ఉదయం వినండి. ఇది మిమ్మల్ని శాంతపరిచి మనస్సును నియంత్రిస్తుంది.

**రుద్రాక్షలు**

చంద్రుడితో సంబంధం ఉన్నందున రుద్రాక్షమాలను ఈరోజు మీరు ధరించవచ్చు. కాకపోతే రుద్రాక్షలు ద్విముఖి లేదా పదహారు ముఖి అయివుండాలి. ఇవి వేసుకున్నవారికి ఆందోళన తగ్గి ప్రశాంతత ఏర్పడుతుంది.

**మూన్ స్టోన్**

మూన్ స్టోన్ ను మనస్సుకు సానుకూలత ఏర్పడటానికి వాడవచ్చు.

జంతువులకి ఆహారం పెట్టడం కుక్కలు, ఆవులు మరియు కాకుల వంటి జంతువులకి ఈరోజు ఆహారం పెట్టడం పవిత్రంగా భావిస్తారు.

**శనీశ్వరుడు**

మౌని అమావాస్య నాడు శనేశ్వరుడిని కూడా పూజిస్తారు. ప్రజలు నువ్వులు లేదా తిల్ నూనెతో ఈ రోజు శనేశ్వరుడికి అభిషేకం చేస్తారు.

**దానాలు**

ఈరోజు కొంత డబ్బును మీరు పేదలకు మరియు అవసరమైనవారికి దానం చేయాలి. జీవనానికి అవసరమైన వస్తువులు లేదా ఆహారం , బట్టలు ఇవ్వవచ్చు.

---

# సీఎం సహాయ నిధి నిరుపేదలకు వరం

### టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి



మెదక్ జనవరి 28(ప్రజాకలం ప్రతినిధి)కొల్చారం మండల కేంద్రమైన కొల్చారం బాబా ఫంక్షన్ హాల్లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమాని కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి హాజరయ్యారు. సుమారుగా 13 గ్రామలకు సంబంధించిన 34 మంది లబ్ధిదారులకు రూ.11. 88.500 లక్షల విలువగల చెక్కులను మంగళవారం లబ్ధిదారులకు ఆయన అందజేశారు.అనంతరం రాజిరెడ్డి మాట్లాడుతూ ఎంతో సంతోషకర విషయం. సీఎం సహాయనిధి అంటేనే పేదలకు ఎంతో ఉపయోగపడే పథకం, ఇట్టి పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వర వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తూ పేదలకు చేయూతగా సీఎం సహాయనిధి నిధులు రావడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు.కొల్చారం మండలం పై ప్రత్యేక దృశ్య సారిస్తానని, ఎప్పుడు పిలిచినా మండలానికి చేదోడుగా ఉంటూ నా వంతు సహకారం అందిస్తానీ ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేశం గౌడ్, ఉపాధ్యక్షులు ముత్యంగారి గోవర్ధన్,సీనియర్ నాయకులు దేవనగారి శేఖర్,మండల ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి,ట్రెజరంగ్ మధుసూదన్ రెడ్డి, నాయకులు ఏళ్లుగారి శ్రీనివాస్ రెడ్డి .మాజీ వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు సయ్యుఅక్రమ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బండి మల్లేశం, డాక్టర్ బాలరాజ్, సీనియర్ నాయకులు ఉరడి విజయ్ ప్రకాష్, రంగంపేట గ్రామ శాఖ అధ్యక్షులు గొండ కృష్ణ,బీసీ సెల్ నాయకులు ఆగం గౌడ్,మాజీ సర్పంచులు సునీత వెంకట్ గౌడ్,నాగరాణి నర్సింలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.



# మద్య సేవించి వాహనాలు నడపకూడదు

### దౌల్తాబాద్ ఎస్ఐ శ్రీరామ్ ప్రేమ్ దీప్.




**సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి జనవరి 28.**

రోడ్డు ప్రయాణం చేసేటప్పుడు వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని, రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ వాహనాలు నడపాలని దౌల్తాబాద్ ఎస్ఐ శ్రీరామ్ ప్రేమ్ దీప్, రాయపోల్ హెడ్ కానిస్టేబుల్ భాస్కర్ రెడ్డి అన్నారు. మంగళవారం దౌల్తాబాద్ మండలం ఎంజెపి కళాశాలలో ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ దీప్, రాయపోల్ మండలం సయ్యద్ నగర్ గ్రామంలో హెడ్ కానిస్టేబుల్ భాస్కర్ రెడ్డి జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట కమిషనర్ ఆదేశాల మేరకు జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులకు యువకులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని ప్రమాదాల నివారణ గురించి కృషి చేయాలని తెలిపారు. అధిక వేగం, మానవ తప్పిదం వల్ల ప్రమాదాలు జరిగే ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని సూచించారు. మోటార్ సైకిల్ నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనం నడిపేటప్పుడు తప్పకుండా సీటు బెల్టు ధరించాలని సూచించారు. ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్, ఇన్సూరెన్స్, మోహనాల ఫిట్నెస్ కలిగి ఉండి వాహనాలు నడపాలని పరిమితికి మించి వాహనం వేగంగా నడపొద్దని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. ప్రతి వాహనదారుడు తనకు తానుగా మరితే వాహనాలు నడిచినప్పుడే రోడ్డు ప్రమాదాలు నివారించడం సాధ్యమవుతుందని తెలిపారు. రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంజెపి గురుకుల కళాశాల స్వప్న, పోలీస్ సిబ్బంది, గ్రామ యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఫార్ములా కేసులో ముఖ్యమంత్రిని విచారించాలి

## - బిఎన్ఎస్ 316,బ్రీచ్ ఆఫ్ ట్రస్ట్ కింద కేసు నమోదు చేయాలని డిమాండ్

## - సిఎం రేవంత్ రెడ్డిపై ఫిర్యాదు చేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**హైదరాబాద్ జనవరి 28 (ప్రజాకలం ప్రతినిధి):** రేవంత రెడ్డి అనాలోచిత విధానాల వల్ల తెలంగాణ అభివృద్ధికి ఆటంకం కలిగిందని, తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన వేల కోట్ల పెట్టుబడులు పక్క రాష్ట్రాలకు తరలిపోతున్నాయని ఆవేదనతో తెలంగాణ రాష్ట్ర పౌరుడిగా,టాక్స్ కడుతున్న వ్యక్తిగా ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విచారించి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ నార్సింగి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు అధికారం ఇస్తే,రేవంత్ రెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని పేర్కొన్నారు.ఫార్ములా ఈ రేస్ విషయంలో ఐఎఎస్ అధికారి దానకిషోర్ ఇచ్చిన ఫిర్యాదులో ఒక్క రూపాయి కూడా కెటిఆర్ జేబులోకి వచ్చినట్టు చెప్పలేక పోయారని తెలిపారు. గతంలో కెసిఆర్ ప్రభుత్వం వేల కోట్ల పెట్టుబడులు తెచ్చి రాష్ట్రాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేసిందన్నారు.అందులో భాగంగానే, మొబిలిటి వ్యాలీ పేరుతో ఎలక్ట్రిక్ వాహనాల తయారీలో దేశంలోనే తెలంగాణ మొట్టమొదటి రాష్ట్రంగా తయారవుతుందనే ఆలోచనతో, ఆనాటి ఐటి మినిస్టర్ కెటిఆర్ ఒప్పందం ప్రకారం ఫార్ములా ఈ రేస్ నిర్వహించారన్నారు. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏ కారణం చేత, ఆ ఒప్పందాన్ని రద్దు చేశారో ప్రజలకు




వివరించాలని డిమాండ్ చేశారు. అనాలోచిత నిర్ణయంతో ఒప్పందం రద్దువల్ల, ఉత్తర ప్రదేశ్ లాంటి రాష్ట్రాలు ఫార్ములా ఈ రేస్ ఒప్పందం కుదుర్చుకుంటున్నాయన్నాయారు. రేవంత్ ప్రభుత్వ తప్పిదం వల్ల మన రాష్ట్రానికి రావాల్సిన పెట్టుబడులు పక్క రాష్ట్రాలకు పోతున్నాయనే ఆవేదనతో, ఒక టాక్స్ కట్టే రాష్ట్ర పౌరునిగా,తెలంగాణ అభివృద్ధికి ఆటంకం కలిగించిన రేవంత్ రెడ్డి పై కేసు నమోదు చేసినట్లు స్పష్టం చేశారు. ప్రభుత్వం మంచిని స్వీకరించాలని హితవు పలికిన ఆయన,పదేళ్లు పరిపాలించిన కెసిఆర్ ప్రభుత్వం, ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి ముఖ్యమంత్రులు తెచ్చిన ఆరోగ్య శ్రీ,జలయజ్ఞం,రైతులకు ఉచిత విద్యుత్,ఫీజు రియింబర్స్ మెంట్, జినోమ్ వ్యాలీ,ఐటి టవర్స్ వంటి పథకాలను,కార్యక్రమాలను రద్దు చేయలేదని గుర్తు చేశారు. ఎలాంటి కారణం లేకుండా కేవలం రాజకీయ కక్షతో, ఏకపక్ష నిర్ణయాలతో రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయాలవల్ల ఈ రోజు తెలంగాణ రాష్ట్రం వేలకోట్ల పెట్టుబడులు కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్వహించిన కైట్ ఫెస్టివల్,ప్రజాపాలనలో భాగంగా నిర్వహించిన ఎయిర్ షో,ఎఐ సమ్మిట్ వంటి కార్యక్రమాలు పెట్టుబడులు వస్తాయనే నిర్వహించినపుడు ,కెటిఆర్ నిర్వహించిన ఫార్మలా ఈ రేస్ ఎలా చట్టవిరుద్ధం అవుతుందని ప్రశ్నించారు. ఎసిబి విచారణ,ఈడి విచారణలో ఒక్క రూపాయి అవినీతి కూడా బయటపడలేదని గుర్తుచేశారు. రాగద్వేషాలకు అతీతంగా,రాజ్యాంగ బద్ధంగా పాలన అందిస్తామని ప్రమాణం చేసిన రేవంత్ రెడ్డి,అందుకు విరుద్ధంగా తన సోదరులకు అధికార లాంఛనాలతో స్వాగతం పలకడం ఏంటని ప్రశ్నించారు.

తన మంత్రివర్గ సహచరుడైన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కుటుంబానికి చెందిన రాఘవ కన్స్ట్రక్షన్స్ కంపెనీతో ఒప్పందాలు కుదుర్చుకోవడం రాగద్వేషం కాదా అని నిలదీశారు. ఇలాంటి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న రేవంత్ రెడ్డిపై ఎందుకు కేసి పెట్టొద్దన్నారు. కాబట్టి పోలీసు అధికారులు హోం మంత్రి,ముఖ్యమంత్రి అని రేవంత్ రెడ్డిపై పక్షపాతం చూడకుండా బిఎన్ఎస్ 316 ప్రకారం కేసు నమోదు చేసి విచారించాలని కోరారు.రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకారం చట్టం ముందు అందరూ సమానులేనని పేర్కొన్నారు. లేని పక్షంలో న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్,ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,రాజేష్ రెడ్డి,వాసుదేవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోచంపల్లి పట్టణ కేంద్రంలో జరిగే ఎస్ఎఫ్ఐ జిల్లా ఐదవ మహాసభల జయప్రదం చేయండి.

## ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు

**భూదాన్ పోచంపల్లి: జనవరి 28,(ప్రజా కలం ప్రతినిధి)**

జనవరి 31,ఫిబ్రవరి1 తేదీలో పోచంపల్లిలో జరిగే భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) యాదాద్రి భువనగిరి జిల్లా ఐదవ మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శిహో లావుడియ రాజు కోరారు. మంగళవారం రోజున పోచంపల్లి పట్టణంలోని ప్రభుత్వ




జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఐదవ జిల్లా మహాసభ కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అధ్యాయనంబి పోరాటం అనే ఆచరణాత్మక నినాదంతో స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలతో 1970 ఏర్పడి నాటినుండి నేటి వరకు విద్యారంగా సమస్యలపై రాజీలేని పోరాటం నిర్వహిస్తూ దేశంలోని అగ్రగామి విద్యార్థి సంఘంగా ఉంది, దేశంలో అధికారంలో బిజెపి ప్రభుత్వం విద్యారంగంలో మతోన్మాద భావాలు చూపిస్తూ దేశ విశ్వవిద్యాలయంలో అభ్యుదయ బావాజలంపై దాడులు పెంచుతుంది, శాస్త్రీయ విధానాన్ని వక్రీకరిస్తూ విద్యార్థులకు పూకటి పురాణాలు వల్లించి వారి మెదడులను ముద్దుపరిచే విధానాలను అవలంబిస్తుందని అదేవిధంగా గత టిఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వాలు విద్యా ప్రవేటికను ప్రోత్సహిస్తూ బడుగు బలహీన వర్గాలకు విద్యను అందని ద్రాక్షర చేస్తుందని, విద్యా రంగంలో మతోన్మాద బావాలకు వ్యతిరేకంగా శాస్త్రీయ విద్యా విధానం కొరకు నిరంతరం పరితపిస్తూ విద్యార్థులను సమీకరిస్తుంది ఎస్ఎఫ్ఐ, అదేవిధంగా ఎస్ఎఫ్ఐ జిల్లాలోహో ప్రభుత్వ విద్య పరిరక్షణకై సంక్షేమ హాస్టల్ సంరక్షణపై జిల్లా వ్యాప్తంగా 6 రోజులపాటు 600 కిలోమీటర్లు సమరభేరి సైకిల్ యాత్ర నిర్వహించడం జరిగింది. పెండ్లిలో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు విద్యార్థుల తోటి కార్యాలయం ముట్టడి చేయడం జరిగింది, ఈ తరుణంలోని ఎస్ఎఫ్ఐ ఐదవ మహాసభలు పోచంపల్లి వేదికగా నిర్వహించడం జరుగుతుంది. మహాసభలకు విద్యావేత్తలు ఉపాధ్యాయులు సహకరించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు మధు, దుబ్బాక జగన్ దుబ్బాక జగన్, జిల్లా కమిటీ సభ్యులు తీగల శ్రీనివాస్,శివాని,శుభ,పావని, తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయుల సమస్యలపై పోరాటాలే శరణ్యం

**-ప్రమాదం అంచున పత్రికా స్వేచ్ఛ**
**-సమస్యలపై పోరాడే ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్**
**-ఫెడరేషన్ బలోపేతానికి సమిష్టిగా కృషి చేద్దాం**
**-వ్యవస్థాపక సభ్యుల సమావేశం పిలుపు**

**ప్రజాకలం/ మేడ్చల్ ప్రతినిధి**

జర్నలిస్టుల హక్కుల సాధనకు ఐక్య ఉద్యమాలు చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడుతుందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక సభ్యుల సమావేశం అభిప్రాయపడింది. రాబోయే రోజుల్లో జర్నలిస్టులకు మరిన్ని గడ్డు పరిస్థితులు వస్తాయని, అందుకు జర్నలిస్టులను అప్రమత్తం చేసి పోరాటాలు చేసేందుకు ఫెడరేషన్ నాయకత్వం సిద్ధం కావాలని సమావేశం పిలుపునిచ్చింది. మంగళవారం హైదరాబాద్ లో ఏపీడబ్ల్యూజేఎఫ్- -టీడబ్ల్యూజేఎఫ్ తెలంగాణ రాష్ట్రస్థాయి వ్యవస్థాపక సభ్యుల సమావేశం జరిగింది. టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో వివిధ జిల్లాలకు చెందిన వ్యవస్థాపక సభ్యులు హాజరయ్యారు. జర్నలిస్టుల హక్కులు ప్రమాదపు అంచుల్లో ఉన్నాయని, పాలకులు ఏ ఒక్క సమస్యను పరిష్కరించకుండా దాటవేస్తున్నారని పలువురు సీనియర్ పాత్రికేయులు ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు సార్లు అధికారంలో కొనసాగిన గత ప్రభుత్వం జర్నలిస్టులను పూర్తిగా విస్మరించి తీరని అన్యాయం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తున్నదని వారు దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు ఇవ్వలేక పోయిందని వివరించారు. రివ్యూ కమిటీ పేరుతో కాలయాపన చేస్తుందనిన్నారు. రాబోయే ఒకటి, రెండు నెలలు జర్నలిస్టులకు కీలకమని, ఎందుకంటే అక్రెడిటేషన్ కార్డులను బాగా తగ్గిస్తారనే ప్రచారం జరుగుతోందని అన్నారు. అక్రెడిటేషన్లు తగ్గిస్తే ఊరుకోవద్దని,



రాష్ట్రవ్యాపితంగా ఆందోళన చేయాలని వారన్నారు.

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, పెన్షన్ స్కీం, హెల్త్ కార్డులు, దాడుల నివారణకు ప్రత్యేక కమిటీలు, జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తదితర డిమాండ్ల సాధనకై ఫెడరేషన్ ఆధ్వర్యంలో బలమైన ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఫెడరేషన్ బలోపేతానికి వ్యవస్థాపక సభ్యులంతా కలిసి రావాలని, ఉద్యమాల్లో భాగస్వాములు కావాలని సమావేశం పిలుపునిచ్చింది. ఈ సమావేశంలో ఫెడరేషన్ వ్యవస్థాపక సభ్యులు సీనియర్ జర్నలిస్టు వేణుగోపాల్, ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, పిల్లి రాంచందర్, బండి విజయ్ కుమార్, వల్లాల జగన్, కోశాధికారి ఆర్. వెంకటేశ్వర్లు, యం. యాదగిరి, బీవీ శేఖర్, కే.బాపురావు, సీహెచ్ ఐలయ్య, కె. పాండురంగారావు, దామెర జగదీష్, సీహెచ్ విజయానందరావు, కె.శివప్రసాద్, శ్రీనివాస్, రాజలింగం, పి.భాస్కర్ రెడ్డి, ఎండీ యూసుఫ్, ఉమామహేశ్వర రావు, పద్మనాభరావు, రవికుమార్, కె.సుకుమార్, ఎం.గోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈసమావేశంలో ఫెడరేషన్ భవిష్యత్ కార్యాచరణ, జర్నలిస్టుల సమస్యలపై చర్చించి పలు తీర్మానాలు చేయడం జరిగింది. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ఫెడరేషన్ వ్యవస్థాపక సభ్యులను శాలువాలతో సత్కరించారు.

# సేఫ్ డ్రైవింగ్ పై ఆర్టీసీ డ్రైవర్లకు అవగాహన


## ఓపికతో వాహనాలు నడిపిస్తే ప్రమాదాల నివారణ సాధ్యం:ఏసీపీ శంకర్ రాజు

**కంటోన్మెంట్:జనవరి 28 ప్రజాకలం ప్రతినిధి**

సేఫ్ డ్రైవింగ్,సేఫ్ జర్నీ పై ఆర్టీసీ డ్రైవర్లకుట్రాఫిక్ పోలీసులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవంలో భాగంగా రాణిగంజ్ డిపోలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు.రోజురోజుకు పెరిగిపోతున్నవాహనాలతో రోడ్ల పై రద్దీ పెరుగుతోందని వివరణ ఇచ్చారు. ఈ నేపథ్యంలో డ్రైవర్లు బస్సులు నడిపించే క్రమంలో జాగ్రత్తులు తీసుకోవాలని సూచించారు.చిరాకు,పరాకులతో ట్రాఫిక్ లో వాహనం నడిపిస్తే ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉందని ,కాస్త ఓపికతో వాహనాలు నడపాల్సిన అసరం ఉందని సూచించారు.రోడ్డు భద్రతా కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్ నియమాలు పాటించి ప్రమాదాలు నివారణకు కృషి చేసిన డ్రైవర్ లకు ప్రశంసా పత్రాలను అందజేశారు.ఆర్టీసీ లో పనిచేస్తున్న డ్రైవర్లు ఉద్యోగులు కష్టపడి పని చేస్తు సంస్థను కాపాడుకుంటున్నారని సికింద్రాబాద్ రీజినల్ మేనేజర్ రాజశేఖర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, కార్మికులు, ట్రాఫిక్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు..




# ఫిబ్రవరి 7న జరిగే వేలాది గొంతులు,లక్షలాది డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి - తిప్పారపు లక్ష్మణ్ మాదిగ



**మల్కాజిగిరి, జనవరి 28,(ప్రజా కలం ప్రతినిధి)**

ఫిబ్రవరి 7న జరిగే వేలాది గొంతులు,లక్షలాది డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎం,ఎస్,పి జాతీయ ఇంచార్జ్ తిప్పారపు లక్ష్మణ్ మాదిగ పిలుపునిచ్చారు.కార్య క్రమాన్ని విజయవంతం చేయడం కోసం మల్కాజిగిరి ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ బిజేఆర్ నగర్ లో ఎమ్మార్పీఎస్ తలపెట్టిన ఫిబ్రవరి 7 కార్యక్రమం విజయవంతం కోసం బస్తీ పెద్దలు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన లక్ష్మణ్ మాట్లాడుతూ 30 ఏండ్ల ఉద్యమంలో ఎమ్మార్పీఎస్ వర్గీకరణ సుప్రీంకోర్టు ఆర్డర్ ద్వారా సాధించుకుంటే కొంత మంది స్వార్థ మాలలు దాని అడ్డుకోవడం కోసం మాట్లాడుతున్నారని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధిని కోరుకునేది ఎమ్మార్పీఎస్ అని ఎస్సీ వర్గీకరణ ద్వారా ఎస్సీల అభివృద్ధి సాధ్యమవుతున్నాయి నమ్ముతూ ఉద్యమాన్ని నడిపిస్తున్న మందకృష్ణ మాదిగ ఉద్యమాన్ని కించపరుస్తూ మాట్లాడే వారికి ఫిబ్రవరి 7 కార్యక్రమం విజయవంతం చేసి సమాధానం చెప్పాలన్నారు. రాబోయే భవిష్యత్తులో మాదిగ మాదిగ ఉపకులాల పిల్లలకు,యువకులకు వర్గీకరణ జరిగితే లబ్ధి చేకూరుతుందని చెప్పారు. అందుకే యువత ఈ ఉద్యమంలో పాలుపంచుకోవాలన్నారు. బస్తీ బస్తీలో మాదిగలను మాదిగ ఉపకులాలను వర్గీకరణకు మద్దతు ఇచ్చే ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలను కలిసివచ్చే అన్ని వర్గాల వారిని కూడా జాగరుకులను చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జంగరాజు, డప్పు సాయి, సంతోష్, ఉపేందర్, ప్రవీణ్, రమేష్, విష్ణు, సంధిగారి నర్సింగ్ రావు,జి కృష్ణ,జర్నలిస్టు మనోహర్, జీ నరసింహారావు, విహెచ్పిహెచ్ వినయ్,ఎం నర్సింగరావు,మాదాసు ఇస్తారి,లక్ష్మీ ఆనంద్,యాదగిరి,ఆర్ గణేష్, ప్రభాకర్,రాజు స్థానిక బస్తివాసులు తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ ధర్మ పోరాటానికి కెఆర్ పిఎస్ సంపూర్ణ మద్దతు: బింగి స్వామి కురుమ

**-కురుమ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు**
**-కురుమలు అధిక సంఖ్యలో ఉన్న సమాజంలో నష్టపోయాం**
**-కురుమల పోరాటానికి కే ఆర్ పి ఎస్ మద్దతు కావాలి**
**-కురుమ ఎమ్మెల్యే కురుమ ఎమ్మెల్సీ కూడా గొల్ల కురుమనే అంటున్నారు**
**-ఇంకా గుర్తింపు రాకపోతే భవిష్యత్ తరాలు నష్టపోతాయి**

**గజ్వేల్:28 జనవరి ( ప్రజా కలం ప్రతినిధి )**

స్వయంకృతాభిరాధం జర్నలిస్టులు కళాకారులు రాజకీయ నాయకులు గొల్ల కురుమ అనడం వల్లనే నష్టాన్ని పూడ్చలేకపోతున్నామని ఫిబ్రవరి 7న జరిగే వెయ్యి గొంతులు లక్ష డబ్బులు కార్యక్రమానికి కురుమ డొల్ల గొంతుల మద్దతు ఉంటుందని కురుమ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బింగి స్వామి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసా జహంగీర్ అన్నారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి గొంగడితో సన్మానం చేసి డోల్ల చప్పుడుతో మద్దతు తెలిపారు. మాదిగలకు జరిగిన అన్యాయమే తిరుమలకు జరుగుతుందని గొల్ల కురుమల మధ్య ఇలాంటి వివాదం నడుస్తుందన్నారు

రాజకీయాలకు చెందుతున్నది కురుమల పేరు చెప్పుకొని గొల్లలు నడుపుతున్నరన్నారు. మందకృష్ణ చేస్తున్న పోరాటానికి మద్దతుడుతున్నట్టు సమాజ హితం కోసం అన్ని కార్యక్రమంలో పాలుపంచుకున్న మందకృష్ణ మాదిగ వర్గీకరణ గెలుపు సకల కులాల గెలుపుగా భావించాలన్నారు. కురుమల నష్టపోవడానికి నాలుగు కారణానీ ఒకటి కురుమలు చదువుకోకపోవడం రెండవది జర్నలిస్టులు గొల్ల కురుమలుగా వార్తలు రాయడం కళాకారులు గొల్ల కురుమ పేరుతో పాటలు పాడడం రాజకీయ నాయకులు రెండు కులాల మధ్యన తేడాను చూపకపోవడం కురుమల నష్టపోతున్న దానికి కారణాలు తెలిపారు, భవిష్యత్తులో జరిగే కురుమల కార్యక్రమాలకు ఎమ్మార్పీఎస్ పూర్తి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కురుమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వన్నాడి రమేష్ కురుమ జయరాములు కురుమ, ఒగ్గు పరశురాములు కురుమ బైరలింగం బొత్త త్త రవి బొమ్మ బాలయ్య బొమ్మ మల్లయ్య సంఘపు అనిలు తదితరులు పాల్గొన్నారు



Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com